# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 14, ఏప్రిల్ 2026 16 పేజీలు






2లో...

# వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలి

**జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్**

నల్లగొండ,ఏప్రిల్ 13, ప్రభాతవార్త :

రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన"రోడ్ సేఫ్టీ అవేర్నెస్ ట్రీ" అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ప్రారంభించారు.సోమవారం క్లాక్ టవర్ సెంటర్లో రవాణా శాఖ ఆధ్వర్యంలో



2 లో..

# జనగణనకు.. రెడీ

**1746 బ్లాక్‌ల కేటాయింపులు పూర్తి**

**జిల్లాలో 1470 ఎన్యుమరేటర్ల ,259 మంది సూపర్ వైజర్ల**

**ఏప్రిల్ 26 నుంచి మే 5 వరకు స్వీయ గణన**

**మే 11 నుంచి జూన్ 9 వరకు ఇండ్ల గణన పూర్తి**

**ఏప్రిల్ 18 నుంచి మే 5 వరకు మండల స్థాయిలో ఎన్యుమరేటర్లకు, సూపర్ వైజర్ల కు శిక్షణ**

**2027 ఫిబ్రవరి 10 నుంచి 28 వరకు జనాభా గణన**

**జిల్లాలో 2 లక్షల 59 వేల 872 కుటుంబాల నుంచి జనాభా లెక్కల సేకరణ**

**పారదర్శకంగా సర్వే చేసేందుకు ఏర్పాట్లు పూర్తి**

**2011 జనాభా లెక్కల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లా జనాభా7 లక్షల 70 వేల 833**

**జిల్లా అదనపు ప్రధాన జనన గణన అధికారి ఏ .భాస్కర్ రావు**



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :** యాదాద్రి భువనగిరి జిల్లాలో జరగనున్న జనాభా గణనకు అధికారులు మరింత విస్తృత స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేశారు. గణన ప్రక్రియను ఖచ్చితత్వంతో, పారదర్శకంగా నిర్వహించేందుకు సాంకేతికతను వినియోగిస్తూ, అన్ని విభాగాల సమన్వయంతో ముందుకు సాగుతున్నారు.జిల్లా అదనపు ప్రధాన జనన గణన అధికారి ఏ. భాస్కర్ రావు తెలిపిన వివరాల ప్రకారం, ఈసారి గణన ప్రక్రియను పూర్తిగా ఆధునిక పద్ధతుల్లో నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు. ఎన్యుమరేటర్లకు ట్యాబ్‌లుమొబైల్ పరికరాల ద్వారా డేటా నమోదు చేయించే విధానంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. దీనివల్ల సమాచారంలో పొరపాట్లు తగ్గడంతో పాటు, డేటా సేకరణ వేగవంతం కానుంది.జిల్లాలో మొత్తం 2,59,872 కుటుంబాలను గుర్తించి, వాటిని చిన్న చిన్న బ్లాక్‌లుగా విభజించారు.



2 లో..

# ఉచిత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

**కార్మికుల పిల్లలకు సదవకాశం**

**18 నుండి 30 సంవత్సరాల లోపు పిల్లలు అర్హులు**

**ఈనెల 30 లోపు దరఖాస్తులు చేసుకోవాలి**

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది కార్మికులు ఉపాధి అవకాశాలు దొరకక ఇతర ప్రాంతాలకు పనుల నిమిత్తం వలస వెళ్తున్నారు. గ్రామాల్లో కేవలం వ్యవసాయానికి సంబంధించి పనులు తప్ప ఇతర పనులు దొరకని పరిస్థితి నెలకొంది. సంవత్సరం మొత్తం పనులు గ్రామీణ ప్రాంతాల్లో దొరకాలంటే ఇబ్బంది కరం. ఈ క్రమంలో పనులకు వెళ్లకపోతే ఆదాయ వనరులు తగ్గి కుటుంబాలు గడవడం కష్టతరంగా మారుతుంది. ఈ నేపథ్యంలోనే ఎంతోమంది వ్యవసాయ కార్మికులు, కూలీలు, భవన నిర్మాణ కార్మికులు పనుల నిమిత్తం పట్టణ ప్రాంతాలకు వలస వెళుతున్న సంగతి తెలిసిందే. గుర్తించిన ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల పిల్లల సంక్షేమం నేపథ్యంలో విదేశాల్లో ఉచిత ఉద్యోగ,

# గృహ గణన ఏర్పాట్లు వేగవంతం చేయాలి



2వ పేజీలో..



**రాస్తా జనన గణన అధికారి భారతి హోళీ కేరి**

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

రాష్ట్రంలో మే 11న నిర్వహించనున్న గృహ గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లాల్లో ఏర్పాట్లను వేగవంతం చేయాలని రాష్ట్ర జనగణన అధికారి భారతి హోళికేరి ఆదేశించారు. సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె ఈ సూచనలు చేశారు.గృహ గణన విజయవంతం కావాలంటే ప్రజల్లో విస్తృత అవగాహన అవసరమని పేర్కొన్న ఆమె, ప్రతి కుటుంబం చురుకుగా పాల్గొని ఖచ్చితమైన వివరాలు అందించాలని కోరారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో భాగంగా ఇండ్ల జాబితా బ్లాక్‌లను పూర్తిగా సిద్ధం చేయాలని, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

# మద్దతు ధర రాక విలవిల

తిరుమలగిరి, ప్రభాతవార్త

తిరుమలగిరి మార్కెట్ యార్డ్ లో రైతులకు పద్ధతి ధర రావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని తీసుకువచ్చి మార్కెట్ యార్డులో ధాన్యాన్ని అమ్ముకుంటుంటే 1600 నుండి 1750 రూపాయలకు మాత్రమే ధాన్యం కొనుగోలు



2వ పేజీలో..

## జనన గణనకు రెడీ

### మొదటి పేజీ తరువాయి..

ప్రతి బ్లాక్‌లో సగటున 700 నుంచి 800 కుటుంబాలు ఉండేలా ప్రణాళిక రూపొందించారు. ఎన్యుమరేటర్లు రోజుకు నిర్ణీత సంఖ్యలో ఇళ్లను సందర్శిస్తూ వివరాలు సేకరించాల్సి ఉంటుంది. సూపర్ వైజర్లు ప్రతి రోజు ఫీల్డ్‌ను పర్యవేక్షిస్తూ, నమోదు చేసిన డేటాను పరిశీలిస్తారు. గణనలో భాగంగా కుటుంబ సభ్యుల వివరాలు, వయస్సు, విద్యా స్థాయి, వృత్తి, వలసలు, నివాస పరిస్థితులు, సామాజిక ఆర్థిక అంశాలపై సమగ్ర సమాచారం సేకరించనున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో అద్దె ఇళ్లలో నివసించే వారు, వలస కూలీలు, నిర్మాణ కార్మికులు వంటి వర్గాల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ప్రత్యేక దృష్టి సారించారు. శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా ఎన్యుమరేటర్లకు ఫీల్డ్‌లో ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించనున్నారు. డేటా సేకరణలో జాగ్రత్తలు, ప్రజలతో వ్యవహరించే విధానం, గోప్యత పరిరక్షణ వంటి అంశాలను ప్రత్యేకంగా బోధించనున్నారు. ప్రతి మండలంలో నోడల్ అధికారులు నియమించి, సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేలా హెల్ప్‌లైన్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తున్నారు. స్వీయ గణన దశలో ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకునే అవకాశం కల్పించారు. దీనికి అవసరమైన మార్గదర్శకాలు గ్రామ సచివాలయాలు, మున్సిపల్ కార్యాలయాలు, ఆన్‌లైన్ వేదికల ద్వారా అందుబాటులో ఉంచనున్నారు. ఇంటర్నెట్ సౌకర్యం లేని వారికి ఎన్యుమరేటర్లు సహాయం అందించనున్నారు. జిల్లాలోని దూరప్రాంతాలు, గిరిజన ప్రాంతాలు,. ఎలాంటి ప్రాంతం కూడా గణన నుంచి మినహాయింపుకు గురికాకుండా ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నారు. అంతేకాకుండా, గణన ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రచార కార్యక్రమాలు చేపడుతున్నారు. పోస్టర్లు, బ్యానర్లు, గ్రామ సభలు, సోషల్ మీడియా ద్వారా ప్రజలను చైతన్యవంతం చేస్తున్నారు. సరైన సమాచారం అందించడం వల్లే అభివృద్ధి కార్యక్రమాలు మెరుగుపడతాయని అధికారులు స్పష్టం చేస్తున్నారు. గణనలో నమోదయ్యే వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంటాయని, ఎలాంటి వ్యక్తిగత సమాచారాన్ని ఇతర అవసరాలకు వినియోగించబోమని అధికారులు భరోసా ఇస్తున్నారు. ప్రజలు నిర్భయంతరంగా తమ వివరాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తుండటంతో యాదాద్రి భువనగిరిలో జనాభా గణన విజయవంతంగా పూర్తవుతుందనే నమ్మకం వ్యక్తమవుతోంది. ఈ గణన ద్వారా లభించే ఖచ్చితమైన గణాంకాలు భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలకు మార్గదర్శకంగా నిలవనున్నాయి.

## ఉచిత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

### మొదటి పేజీ తరువాయి..

ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చర్యలు చేపట్టింది. ప్రభుత్వ నిర్ణయం లో భాగంగా అర్హులైన వారిని గుర్తించేందుకు సహాయ కార్మిక కమిషనర్, కార్మిక శాఖ అధికారుల బృందం క్షేత్రస్థాయిలో ఆయా కార్మికులు పనిచేసే ప్రాంతాలకు వెళ్లి వారి స్థితిగతులను తెలుసుకొని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించేందుకు చర్యలు చేపట్టారు. విదేశాల్లో ఉచిత ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు ఎవరు అర్హులు అనేది నిర్ణయించారు. మేస్త్రీలు, బార్ బెండింగ్, విద్యుత్తు, వెల్డింగ్ ఇతరత్రా కీలకమైన వృత్తుల్లో ఉండి బి ఓ సి డబ్ల్యు నమోదు కావాల్సి ఉంటుంది. వనులు చేసే సమయంలో శారీరకంగా దృఢంగా ఉండాలి. అంతేకాకుండా చురుకుగా కూడా ఉండాలి. నైపుణ్య ధ్రువీకరణతో పాటు విదేశీ ఉపాధికి సమ్మతి తెలిపినట్లు వారు నిర్ధారించాక అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఈనెల 30 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు. ఇతర దేశాల్లో పని ఎలా చేయాలి విదేశీయులతో ఎలా వ్యవహరించాలి తదితర విషయాలపై కార్మికులకు ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నారు. కార్మికుల పిల్లలకు విదేశాల్లో మంచి భవిష్యత్తు ఉండాలి అంటే ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఉచితంగా శిక్షణ ఉపాధి కల్పించే బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుంది. సూర్యాపేట జిల్లాలో 1,37,812 మంది కార్మికులు ఉన్నారు. నల్లగొండ జిల్లాలో 1,41,227 మంది కార్మికులు ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 56,196 మంది కార్మికులు ఉన్నారు. వీరిలో ఎక్కువ శాతం మంది మహిళా కార్మికులే ఉన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 3,35,235 మంది కార్మికులు ఉండగా అందులో 1,64,745 మంది పురుషులు, 1,70,490 మంది మహిళా కార్మికులు ఉన్నారు. కార్మిక శాఖలో నమోదు చేసుకున్న కూలీల పిల్లల వయసు 18 నుంచి 30 సంవత్సరాల లోపు ఉండాలి. కనీసం 8వ తరగతి చదివి ఉండాలి. పిల్లలకు సమీకృత సంక్షేమ విధానంలో ఆంగ్ల ఇతరత్రా విదేశీ భాషలు, సాఫ్ట్ కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాలపై న్యాక్ ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ ఇచ్చి విదేశాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వము చర్యలు తీసుకుంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో కార్మికుల ఆర్థిక పరిస్థితులు అంతంతమాత్రంగా ఉండడంతో పిల్లల ఎదుగుదల కూడా పూర్తిస్థాయిలో జరగని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. పేద కార్మికుల పిల్లలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తున్న సద్వినియోగం చేసుకుంటే మంచి స్థాయికి ఎదగవచ్చు. కొంతమంది కార్మికులు పిల్లలను చదివించే స్తోమత లేక పనులకు సైతం పంపుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల పిల్లల సంక్షేమ కోసం చేపట్టిన కార్యక్రమం పిల్లల భవిష్యత్తుకు ఎంతగానో దోహదపడుతుంది.

## మద్దతు ధర రాక విలవిల

### మొదటి పేజీ తరువాయి..

చేస్తున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇక్కడ ఖరీదార్లు కమిషన్ దారులు సిండికేట్ గా తయారై ఈ రేటు ఖరారు చేస్తున్నట్లు పలువురు రైతులు చెప్పున్నారు ఐకెపి పిఏసిఎస్ కొనుగోలు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్ముకోవడానికి వెళ్తే మ్యాచ్ పేరుతో నెలలు గడుస్తున్నాయని రోజుకు 100 నుండి 150 రూపాయల పట్టాలకు రోజువారి కూలీలకు 500 రూపాయలు ఖర్చవుతుందని మార్కెట్లో అయితే త్వరగా అమ్మితే డబ్బులు వస్తాయని వస్తే ఇక్కడ మద్దతు ధర రాకపోవడంతో 1600 నుండి 1750 రావడంతో దిగులుగా ఉన్నారు ఒక్కో ఎకరానికి 25 వేల నుండి 30 వేల రూపాయల వరకు ఖర్చు చేసి ఈనాడు ధాన్యాన్ని మార్కెట్ కు తీసుకొస్తే ఈ రేటు రావడంతో రైతుకు మిగిలేది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వం 2389 ఏ గ్రేడు కు 2369 బి గ్రేడ్ కు మద్దతు ధర ఇస్తున్నప్పటికీ ఇక్కడ మార్కెట్లో రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాలని పలువురు రైతులు వేడుకుంటున్నారు.

**మద్దతు ధర రాలేదు : శాఖ పురం మల్లయ్య**



రైతు గ్రామం చిన్న పడిశాల. 30 బస్తాలు తీసుకొచ్చాను ఇక్కడ మద్దతు ధర రాలేదు ఐకెపి సెంటర్లో ధాన్యం పోస్తే నెలలు కొద్ది గడవవలసి వస్తుందని ఇక్కడికి తీస్తే మద్దతు ధర రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**దిక్కు తోచని స్థితిలో ఉన్నాం : మొగిలి వెంకటయ్య గ్రామం ఏదునుతుల**



ఈ రైతు150 బస్తాలు మార్కెట్కు తీసుకొచ్చాడు మద్దతు ధర రాకపోవడంతో దిగాలితో ఆవేదనతో ఎలాబుచ్చారు ఆరుగాలం కష్టపడి మార్కెట్ కు ధాన్యాన్ని తీసుకొస్తే మద్దతు ధర లేకపోగా తప్పదనకు విక్రయిస్తున్నారు దిక్కు తోచని స్థితిలో ఉన్నామన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నియమాలు పాటించాలి

### మొదటి పేజీ తరువాయి..

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. జీవితం విలువైనది అనే సందేశంతో



రోడ్డు సేఫ్టీ వృక్షాన్ని ప్రతీకగా చూపిస్తూ, మనిషి జీవితాన్ని రక్షి ంచుకోవడం ఎంత ముఖ్యమో వివరిస్తూ అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. హెల్మెట్ ధరించినప్పుడు ప్రమాదం జరిగినా ఎలా రక్షణ లభిస్తుందో, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు ఎదురవుతాయో ప్రదర్శన ద్వారా ప్రజలకు స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ డిప్యూటీ కమిషనర్ వాణి, డి టి ఓ లావణ్య ,వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, మోటారు ఇన్స్పెక్టర్లు కొండయ్య ,మల్లికార్జున్, భాస్కర్ రెడ్డి ,ఉష శ్రీ ,సోనిప్రియ, చిరంజీవి, గోపీనాథ్, సురేందర్ రెడ్డి, రవి పాల్గొన్నారు.

## గృహ గణన ఏర్పాట్లు వేగవంతం చేయాలి

### మొదటి పేజీ తరువాయి..

మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసి, క్షేత్ర స్థాయిలో అధికారులు కచ్చితమైన పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా గణన ప్రక్రియ సాగాలని స్పష్టం చేశారు. గృహ గణన ద్వారా లభించే డేటా ఆధారంగా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరవేయడంలో ఇది కీలకంగా ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే గృహ గణనకు సంబంధించిన ప్రాథమిక ఏర్పాట్లు ప్రారంభమైనట్లు అధికారులు వెల్లడించారు. ఎన్యుమరేటర్ల నియామకం, బ్లాక్‌ల కేటాయింపు, శిక్షణ కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజలు సహకరించి వివరాలను నిజాయితీగా అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ప్రధాన అదనపు గణనాధికారి భాస్కరరావు, జిల్లా సెన్సస్ అధికారి జయమ్మ, సీపీఓ కార్యాలయ సిబ్బంది రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు

### ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి : ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

స్వీయ క్రమశిక్షణతో రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలి ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. పాల్వంచ పోలీసుల ఆధ్వర్యంలో ఎం.సి.బి.టి ఐటీఐ కళాశాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన అరైవ్అలైవ్ అవగాహనా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి, ప్రజలలో ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అరైవ్ అలైవ్ 2026 కార్యక్రమంలో భాగంగా సోమవారం పాల్వంచ పట్టణ పోలీసులు ఆధ్వర్యంలో ఎం.సి.బి.టి ఐటిఐ కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆరు రోజుల పాటు రోడ్డు ప్రమాదాలను నియంత్రించడానికి ఏర్పాటు చేసిన అరైవ్అలైవ్ కాంపెయిన్2026లో భాగంగా సోమవారం నాడు విద్యార్థిని,విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో పట్టణ పోలీసులు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. ఎస్పీతో పాటు కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ సుజాత, ఆర్డీఓ వెంకటరమణ, స్థానిక కార్పొరేటర్ నూకల సరిత, మెడికల్ ఆఫీసర్ రామ్ ప్రసాద్, మొహమ్మద్ అలీ, ఎస్సై ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, పాల్వంచ సీఐ సతీష్, ఎస్సైలు నాగరాజు, జీవన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నాగులవంచ గ్రామంలో వినూత్నంగా డికాల్బ్

### మొక్కజొన్న కంకులతో దేవాలయ గోపురం అలంకరణ - రైతుల్లో ఉత్సాహం

**చింతకాని, ఏప్రిల్ 13. ప్రభాతవార్త**

నాగులవంచ గ్రామంలో సోమ వారం బాయర్ కంపెనీ నిర్వహిం చిన మొక్కజొన్న ప్రదర్శన క్షేత్ర సందర్శన కార్యక్రమం విశేషంగా ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో భాగంగా కంపెనీ ప్రతినిధులు మొక్కజొన్న కంకులతో దేవాలయ గోపురం ఆకారంలో అద్భుతంగా పొలాన్ని అలంకరించారు. ఈ వినూత్న అలంకరణను చూసిన సందర్శకులు, రైతులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ, ఇటువంటి సృజనాత్మక కార్యక్రమాలు వ్యవసాయంపై ఆసక్తిని పెంచుతాయని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా మొక్కజొన్న కంకులతో గోపురం నిర్మాణం అందరినీ ఆకర్షించింది. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు అశోక్ రెడ్డి, నారాయణ, భార్గవి డీకాల్బ్ 9217 రకం మొక్కజొన్న పంట యొక్క ముఖ్య లక్షణాలు మంచి వేరు వ్యవస్థ, బలమైన కాండం, సమానమైన మరియు నిండుగా ఉండే కంకులు ఉండటం వల్ల అధిక దిగుబడి సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఫెర్టిలైజర్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర రావు, డిస్ట్రిబ్యూటర్ రామ బ్రహ్మం ,మాట్లాడుతూ బలమైన వేరు వ్యవస్థ ఉండడం వల్ల వడగాలులకు, అకాలవర్షాలకు తట్టుకొని అధిక దిగుబడి వస్తుందని వివరించారు అలాగే కంపెనీ చేపట్టిన ఈ వినూత్న ప్రచార కార్యక్రమాన్ని గత నాలుగు రోజుల నుండి వివిధ చుట్టు పక్కల గ్రామాల రైతులు వీక్షిస్తూ హర్షం వ్యక్తం చేస్తూ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో అనేక మంది డీలర్లు పాల్గొన్నారు. మొత్తం కార్యక్రమం ఉత్సాహభరితంగా, విజయవంతంగా జరిగింది.

# వేసవి కాలంలో త్రాగునీరు సమస్య లేకుండా తాగు జాగ్రత్తలు తీసుకోవాలి

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**డిండి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త.** గ్రామాలలో తాగునీరు సరఫరా పై తాజా పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ ఆదాయం మరియు బడ్జెట్ కు అనుగుణంగా గ్రామాలలో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా, ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు మన ప్రభుత్వం కట్టుబడి ఉదన్నారు. ఉపాధి హామీ పనులు ప్రారంభం కానీ గ్రామాలలో పనులు ప్రారంభించాలని సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే లబ్ధిదారులకు సాండ్ పాలసీ తీసుకొచ్చామన్నారు. ఎదుల నుండి డిండి ప్రాజెక్ట్ కు నీటిని తీసుకోవచ్చి, రైతుల కష్టాలు తీర్చడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ ప్రమాద బీమా పథకం ద్వారా రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు 5 లక్షల రూపాయల బీమా రక్షణ కల్పిస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ ప్రమాణాలతో ఖితెలంగాణ పబ్లిక్ స్కూల్స్ఖిను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. పేద బిడ్డలు ఆకలితో చదువుకు దూరం కాకూడదని జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో అల్పాహార పథకం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్నాం. విద్యా రంగంలో మేము పెట్టే ప్రతి రూపాయి రేపటి తరాల ఉజ్వల భవిష్యత్తు కోసం చేసే గొప్ప పెట్టుబడి అన్నారు. ఇల్లు లేని ప్రతి కుటుంబానికి పేరు పేరునా ఇళ్లు శాంక్షన్ చేస్తున్నాము. మహిళలందరికీ లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందిస్తూ, పెద్ద ఎత్తున ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్టుగా, ఈ దేశంలోనే కోటి మందిని కోటీశ్వరులను చేసే లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం పెద్ద ఎత్తున కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. డిండి మండలంలోని చెర్కు పల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారి 136వ జయంతి సందర్భంగా నిర్వహించిన వాలీబాల్ కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. డిండి మండలానికి సంబంధించిన 7మంది కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎస్సై వెంకన్న, తహసీల్దార్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్, డిఈ నాగేష్, ఏఓ రహేన,మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహణలో అధికారుల నిర్లక్ష్యం అమానుషం

## ఎంపీడీఓపై చర్యలు తీసుకోవాలని అఖిలపక్షం డిమాండ్



**శాలిగౌరారం, ప్రభాతవార్త ఏప్రిల్ 13,** శాలిగౌరారం మండల కేంద్రంలోని ఓ వేడుకల మందిరంలో సోమవారం దళిత, రాజకీయ పార్టీల అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మామిడి సర్వయ్య, ఎంఆర్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ మాదిగ, సీపీఎం సీనియర్ నాయకుడు సిరిపంగి రాములు, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు జమ్ము రమేష్ మాట్లాడుతూ ఏప్రిల్ 5న నిర్వహించాల్సిన మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించకపోవడం అమానుషమని తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం దళిత మహనీయుల జయంతులను అధికారికంగా నిర్వహిస్తున్నామని ప్రకటిస్తున్నప్పటికీ, ఆచరణలో మాత్రం అమలు కావడం లేదని విమర్శించారు. గతంలో మహనీయుల జయంతి ఉత్సవాలకు మండలంలోని దళిత ప్రజాప్రతినిధులు, దళిత సంఘాల నాయకులను ఆహ్వానించే ఆనవాయితీ ఉండేదని, ప్రస్తుతం ఆ సంప్రదాయం పాటించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఎంపీడీఓ వ్యవహారం మహనీయులను అవమానించే విధంగా ఉందని ఆరోపిస్తూ, తక్షణ చర్యలు తీసుకోవాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ కార్మిక విభాగం మండల అధ్యక్షుడు మామిడి రమేష్, ఎంఆర్పీఎస్ మండల ఇంచార్జీ కారుపాటి అంబేద్కర్ మాదిగ, గౌడ సంఘం మాజీ అధ్యక్షుడు కుంభం నర్సింహ గౌడ్, బీజేపీ మైనార్టీ నాయకుడు షేక్ సయ్యద్, మాదిగ నాయకులు మాచర్ల ప్రతాప్, బాకీ వెంకటయ్య, బట్ట శ్రీనివాస్, మామిడి శివప్రసాద్, వేముల ఆంజనేయులు, దేవరకొండ శ్రీను, గడ్డం శ్రీను, తాటిపాముల నర్సింహా, బట్ట రఘు, బట్ట లింగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను నిండా ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**కట్టంగూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త,** ఐకేపీ కేంద్రాల్లో తాలు పేరుతో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచుతుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం కట్టంగూర్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంగ్రెస్ నాయకుల హవా నడుస్తుందని, రైతులను పట్టించుకునేవారు కరువయ్యారని ఆరోపించారు. రైతులు మరల కేసీఆర్ ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం తీసుకొచ్చి మార్కెట్లో పోసి రాత్రికి రాత్రే కాంటా వేసి పంపిస్తున్నారని ఆరోపించారు. రైతులు రోజుల తరబడి ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకోవటం లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే మహిళా సంఘాలకు ఇవ్వకుండా రైతుల సంఘాల పేరిట పలు సంఘాలకు ఇవ్వటంతో రైతులకు ఇబ్బంది జరుగుతుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. బస్తాకు 2 నుంచి 3 కిలోలు తాలు పేరుతో అధికంగా కాంటా వేస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవటం లేదన్నారు. పెట్టుబడులు పెరగటంతో కాలు రైతులు తీవ్రంగా నష్టపోయే నష్టపోయే పరిస్థితి నెలకొందన్నారు. రైతులను కొనుగోలు కేంద్రాల్లో భయభ్రాంతులకు గురిచేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ అధికారుల నిఘా కొనుగోలు కేంద్రాలపై ఉండాలన్నారు. దళారీ వ్యవస్థను తొలగించేందుకు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీటీసీ తరాల బలరామ్, అయిటిపాముల సర్పంచ్ బెల్లి సుధాకర్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ్మా, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాలనర్సింహా గౌడ్, మల్లారం సర్పంచ్ పెద్ది నాగమణి మల్లేష్ గౌడ్ ఉన్నారు.

# స్థానిక యువతకు 70 ఉద్యోగాలు ఇవ్వాలి

## - బీజేపీ యువ మోర్చా డిమాండ్

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 13** నార్కెట్‌పల్లి మండలంలోని స్థానిక యువతకు ఉద్యోగాల్లో ప్రాధాన్యత కల్పించాలనే డిమాండ్‌తో బీజేపీ యువ మోర్చా మండల ఉపాధ్యక్షుడు యాట చంద్రశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం మండలం ఎంఆర్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎంఆర్వో స్పందిస్తూ, ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకునేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీజెపి యువమోర్చా నాయకులు మాట్లాడుతూ మండల పరిధిలోని కంపెనీలలో కనీసం 70 శాతం ఉద్యోగాలను స్థానిక యువతకు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. అర్హత కలిగిన యువతకు ఉన్నత స్థాయి ఉద్యోగాల్లో కూడా అవకాశాలు కల్పించాలని కోరారు.స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు ఇది కీలకమైన అడుగుగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లి నరేష్, భరత్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# డాంబర్ మిల్లు దొంగల అరెస్ట్

## కోర్టుకు రిమాండ్



**నేరేడుచర్ల ఏప్రిల్ 13 ప్రభాతవార్త** మండల పరిధిలోని చిల్లేపల్లి డాంబర్ మిల్లులో దొంగతనానికి పాల్పడిన ముగ్గురు దొంగలను పట్టుకొని అరెస్టు చేసి హుజూర్నగర్ కోర్టుకు రిమాండ్ చేసినట్లు నేరేడు చర్ల ఎస్ఐ రవీందర్ సోమవారం తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం ఈనెల 11 న రాత్రి సమయంలో చిల్లేపల్లి గ్రామ శివారులో గల డాంబర్ మిక్సర్ మిల్లు జనరేటర్ రూములోని బ్యాటరీ తో పాటు అక్కడ పార్కు చేసి ఉన్న మిల్లు యొక్క టిప్పర్ కు గల మూడు బ్యాటరీలను గుర్తుతెలియని దొంగలు దొంగిలించారని మిల్లు వాచ్ మెన్ మాతంగి సైదులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సోమవారం ఉదయం నేరేడుచర్ల పట్టణ పరిధిలో గల రామగిరి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా మిర్యాలగూడ మండలం రాయిని పాలెం గ్రామానికి చెందిన చెరుకూరి శివయ్య( 26)కంచుగంటి కార్తీక్, (25) పంట మూల జానయ్య, (24) ముగ్గురు వ్యక్తులు బ్యాటరీలను ఆటోలో వేసుకొని నేరేడుచర్లలో అమ్మటానికి వెళ్తుండగా అనుమానం వచ్చి ప్రశ్నించగా దొంగతనం విషయం వెల్లడైనట్లు తెలిపారు. సుమారు 45 వేల రూపాయల విలువైన మూడు బ్యాటరీలను స్వాధీనం చేసుకొని దొంగతనానికి ఉపయోగించిన ఆటోని సీజ్ చేసినట్లు తెలిపారు. ముగ్గురు నేరస్తులను హుజూర్నగర్ కోర్టుకు రిమాండ్ చేసినట్లు ఎస్సై వివరించారు.

# ధాన్యం రాసులపై అదుపు తప్పిన బైక్

## ఒకరి మృతి.



**త్రిపురారం,ఏప్రిల్ 13. ప్రభాతవార్త:.** రహదారులపై దాన్ని కుప్పలు ఆర బోయడంతో ప్రమాదవశాత్తు వాటిపైకెక్కి వాహనము అదుపు తప్పడంతో వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిర్యాలగూడ మండలం రామన్నపేట గ్రామానికి చెందిన బొడ్డుపల్లి భద్రయ్య అడవిదేవులపల్లి నుండి మిర్యాలగూడ వైపుకు తమ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఆదివారం సాయంత్రం మాటూరు గ్రామ శివారులో వాహనము ధాన్యం రాసు లపై ఎక్కి అదుపుతప్పి కింద వ డి పో యా రా న్నా రు . ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయం కావడంతో అధికంగా రక్తస్రావం జరగడంతో 108 వాహనంలో మిర్యాలగూడ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించే క్రమంలో పరిస్థితి విషమించి మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. భార్య ఉమా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కైగా రి నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తమ ద్విచక్ర వాహనాల ప్రయాణ సమయంలో విధిగా హెల్మెట్ ధరించాలని, రైతులు తమ పంటలను రోడ్లపై ఆరబెట్టడం వల్ల వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ఎవరు కూడా తమ పంటలను రహదారులపై ఆరబెట్టకుండా ఇంటి వద్ద లేదా కల్లా ల వద్ద ఆరబెట్టుకోవాలని కోరారు. ప్రయాణ సమయంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి ప్రమాదాలను నివారించాలన్నారు.


**IN THE COURT OF THE HON'BLE PRL. DIST. & SECESSIONS JUDGE RANGAREDDY DIST. AT: L.B.NAGAR**
**O.S. NO. 88 OF 2026**

BETWEEN:
**Nune Ratnamala &another ...Petitioners/Plaintiffs**
AND
**Nune @ Kotike @ Upasana &others ...Respondents/Defendants**

To,
**All concerned ...Defendant No.4**

Please take notice that, the plaintiffs filed the above suit for Declaration to declare the plaintiffs as the legal heirs of the deceased Late Nune Srimannarayana S/o Laxmi Narayana the Hon'ble court ordered notice to you by way of paper publication in the above suit as such the above suit is posted to **08-06-2026** for your appearance and you may appear before the Hon'ble Court on **08-06-2026 At. 10.30 A.M** either in person or through an advocate, duly instructed by you with all relevant documents failing which the matter will be decided on merits in your absence. Hence this Notice.

**SCHEDULE OF PROPERTY**

All that piece and parcel of the Open House Plot, admeasuring 262.82 Sq.Yards (equivalent to 219.75 Sq. Mtrs.), situated within Survey No. 1262 at Ward No. 6, Block No. 8, Ravindra Nagar, Near Chinna Venkat Reddy Function Hall, Arjalabavi Area, Nalgonda Town and District, within the local limits of Nalgonda Municipality and within the Registration District and Sub-District of Nalgonda, and which is bounded as follows: **North:** Plot of N. Mohana Murali, **South:** Plot of N. Hari Narayana, **East:** House Plot of Chandra shakar, **West:** 20'.0" Wide Road.

"By Order of the Hon'ble Court"
**Sd/- Puli Anvesh Goud**
**Advocate**

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**నడిగూడెం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

:రైతు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులు ఎవరు ఆందోళన పడొద్దని రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరపతమ్మ సుదీర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గల నడిగూడెం "ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరపతి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని", కాగిత రామచంద్రపురం పిఎసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించినట్లయితే ధాన్యం ఏరకం 2389 రూపాయలు, కామన్ గ్రేడ్ రకం 2369



రూపాయలుగా నిర్ధారించినట్లు తెలిపారు. వీటితోపాటు బోనస్ 500 రూపాయలు లభిస్తాయి అని తెలిపారు. ధాన్యం విక్రయించిన 48 గంటలలో రైతుల ఎకౌంట్లో డబ్బులు జమ చేయనున్నట్లు తెలిపారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు అని సూచించారు. ధాన్యం విక్రయించే రైతులు తప్పక పట్టాదార్ పాస్ పుస్తకం, బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డ్ తప్పక తీసుకురావాలని సూచించారు. ధాన్యంలో తేమ, తాలు, మట్టి పెల్లెలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్, కాగిత రామచంద్రపురం సర్పంచ్ చక్రాల ఉమా పిచ్చయ్య, కేశవాపురం సర్పంచ్ గోసుల రాజేష్, తహాశీల్దార్ సోమపొంగు సూరయ్య, ఎస్సై అజయ్ కుమార్, ఏవో గోలి మల్సూర్, ఏపిఎం దుర్గాప్రసాద్,, ఏ ఈ ఓ. నిమ్మ పిచ్చయ్య, ఏఈఓ రేణుక, పి ఏ సి ఎస్ పర్సనల్ ఇంచార్జ్ చంద్రకళ, సీఈఓ లు కిరణ్ కుమార్ రెడ్డి, శ్రీనివాస్ రావు పిఎసిఎస్ సెంటర్ ఇన్చార్జ్ బీరవెల్లి సుధాకర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ గుండు శీను, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, దోసపాటి రవి , కాంగ్రెస్ పార్టీ నాయకులు వేపూరి సుధీర్, లింగారెడ్డి , ఉపేందర్, కాసాని గోపీనాథ్ ,కాసాని శివ కృష్ణ, గుండు పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణ సామాజిక బాధ్యత

**నడిగూడెం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

:ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించే ఉద్దేశ్యంతో ఎక్లాస్‌ఖాన్ పేట తండా గ్రామ పంచాయతీలో సోమవారరప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా" "ప్రత్యేక గ్రామ సభ్యను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ శ్రీమతి ధరావత్ వరలక్ష్మి, వెంకట రమణ అధ్యక్షత వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న "ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా" రహదారి భద్రత వారోత్సవాలు - 2026లో భాగంగా ఈ గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, రహదారి ప్రమాదాల నివారణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. వాహనదారులు తప్పనిసరిగా



హెల్మెట్ సీటు బెల్ట్ ధరించాలని, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి అలవాట్లు ప్రమాదాలకు దారి తీస్తాయని హెచ్చరించారు. అనంతరం, గ్రామ సభలో పాల్గొన్న విద్యార్థులు గ్రామస్తులతో కలిసి రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు గ్రామ పంచాయతీ కార్యదర్శి శోభన్ వర్మ, ఉప సర్పంచ్ బానోతు ప్రమీల, స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ , అంగన్‌వాడీ టీచర్ వంకడోతు బుజ్జి , గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు. వీరితో పాటు గ్రామ ప్రజలు, విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ యువతకు ట్రాఫిక్ నియమాలపై నిరంతర అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించడం రోడ్డు ప్రమాదాల బాధితులకు "గోల్డెన్ అవర్‌లో తక్షణ వైద్య సహాయం అందించే విధానంపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# వాహనదారులు హెల్మెట్ ధరించాలి

**నడిగూడెం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

:వాహనదారులు ప్రయాణ సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించాలని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అరైవ్ ఎలైవ్ నినాదంతో రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని నడిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దున్నా శ్రీనివాస అధ్యక్షతన సోమవారం నిర్వహించిన గ్రామ సభలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నేటి నుండి ఏప్రిల్ 18 వరకు భద్రత వారోత్సవాల పై ప్రజలను భాగస్వామ్యం



చేసేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రహదారి భద్రతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం, అత్యవసరమని తెలిపారు. ప్రతి సంవత్సరం జరిగే రోడ్డు ప్రమాదాలకు మానవ తప్పిదాలే ప్రధాన కారణమవుతున్నాయని అన్నారు. అతివేగంగా వెళ్లి ప్రాణాలు తీసుకోవద్దని, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. సెల్ఫ్ డ్రైవింగ్ ముఖ్యమని అన్నారు. అతివేగంతో వెళ్లి ప్రమాద బారిన పడి కుటుంబంలో విషాదం మిగల్చవద్దని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని వాహనదారులను కోరారు. ప్రజలందరూ ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సోమపంగు సూరయ్య, ఎంపీడీవో మాల్సుర్ నాయక్, ఎస్సై జి అజయ్ కుమార్, ఏపిఎం దుర్గాప్రసాద్, ఏవో మల్సుర్, పల్లె దవాఖాన డాక్టర్ హరినాథ్, ఉప సర్పంచ్ ఎలుగురి నాగరాజు, ఆర్ఐ గోపాలరావు, పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, జిపిఓ కోటయ్య, వార్డు సభ్యులు దున్నా లింగయ్య, దున్న మనీషా, కాసాని శైలజ, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు ఫీల్డ్ అసిస్టెంట్, మహిళా సంఘాల నాయకులు గ్రామస్తులు, యువజన సంఘాలు, వాహనదారులు పాల్గొన్నారు.

# పద్మశాలి భావన నిర్మాణానికి నిధులు ఇస్తా

**రాజాపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

రాజాపేటలో పద్మశాలి కమ్యూనిటీ భవన నిర్మాణానికి తప్పకుండా నిధులు మంజూరి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు. సోమవారం బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేసిన సందర్భంగా ఆయన స్పందించారు. మండల కేంద్రమైన రాజపేటలో పద్మశాలి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకు రాజపేట పద్మశాలి సంఘం అధ్యక్షులు చిన్నం వెంకటరమణ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ విషయానికి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందిస్తూ అతి త్వరలోనే పద్మశాలి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని, హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ రాజపేట పద్మశాలి సంఘం అధ్యక్షులు చిన్నం వెంకటరమణ, ఉపాధ్యక్షులు ఆడెపు రాజు, బిర్రు బాలకిషన్, సంఘ కోశాధికారి చుంచు నారాయణ, సహాయ



కార్యదర్శులు, బల్ల కృష్ణ, వార్డు సభ్యులు ఆడేపు గణేష్, సంఘ డైరెక్టర్ స్వర్గం బాలకిషన్, ఫిసి కే వెంకటేశం, సంగేమ్ గోపి, ఆడేపు ఉపేందర్, బొడ్డు స్వామి, తదితర పద్మశాలి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరి చేస్తానని హామీ ఇవ్వడంతో కృతజ్ఞతలు చెబుతూ బీర్ల ఐలయ్యను సత్కరించారు.




## ముగిసిన పదవ తరగతి పరీక్షలు

**నడిగూడెం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :**

పదవ తరగతి వార్షిక పరీక్షలు సోమవారం ముగిశాయి. మార్చి 14న ప్రారంభమైన పరీక్షలు ఏప్రిల్ 13న ముగిశాయి. మండల కేంద్రమైన నడిగూడెం బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు పకడ్బందీగా నిర్వహించారు. ఒక్కొక్క పరీక్షకు మధ్యలో నాలుగు నుంచి ఐదు రోజులు విరామం ఇవ్వడంతో ఈ సంవత్సరం నెలరోజుల పాటు పదవ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. విద్యార్థులపై ఒత్తిడి పడకుండా ఉండేందుకు గాను ప్రభుత్వము ఈ నిర్ణయం తీసుకుంది. బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 140 మంది విద్యార్థులు బాలుర ఉన్నత పాఠశాల కేంద్రంలో 119 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. చివరి రోజు సాంఘిక శాస్త్రం పరీక్ష పూర్తికాగానే విద్యార్థులంతా బై బై అంటూ ఇళ్లకు చేరుకున్నారు. ఐదు ఆరు సంవత్సరాలు కలిసి చదువుకున్న విద్యార్థులు తమ స్నేహితులకు వీడ్కోలు చెబుతూ తమ తమ స్వగ్రామాలకు వెళ్లారు. పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి.

## వాహనదారులు భద్రతా నియమాలు పాటించాలి



**మునగాల ,ఏప్రిల్ 13, ప్రభాతవార్త :**

వాహనదారులు భద్రతా నియమాలు పాటించాలని ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. సోమవారం మునగాల గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రత పై అరైవ్ ఎలైవ్ నినాదంతో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. జాతీయ రహదారిపై జరిగే ప్రమాదాలు నిర్లక్ష్యం అవగాహన లోపంతోనే జరుగుతున్నాయన్నారు. వాటినరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. రహదారులపై వాహనాలను నడిపించే వాహనదారులు సంబంధిత పత్రాలతో పాటు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలన్నారు. జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్లో దగ్గర తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రమాద కారణంగా కుటుంబ పెద్దదిక్కుతోపాటు ఆర్థికంగా వెనుకబడి పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి శిరీష ,తాసిల్దార్ సరిత, ఏపీఓ శైలజ, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న మార్కెట్ను సద్వినియోగం చేసుకోవాలి

**మునగాల ,ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

:మొక్కజొన్న మార్కెట్ సద్వినియోగం చేసుకోవాలని ఏవో బి రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15న సూర్యాపేట వ్యవసాయ మార్కెట్లో మొక్కజొన్న కొనుగోలు మార్కెట్ నూతనంగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ మార్కెట్లో సూర్యాపేట జిల్లా మొక్కజొన్న రైతుల యొక్క కొనుగోలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . ఈ అవకాశాన్ని మొక్కజొన్న పండించిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ఘనంగా అంగన్వాడి పాఠశాల వార్షికోత్సవం వేడుకలు

**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 13:**

మండల కేంద్రంలోని సోమవారం అంగన్వాడీ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పగడాల పున్నమ్మ సైదులు ఉప సర్పంచ్ తిరుపతమ్మ శ్రీను ఐసీడీఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి ృ విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలో భాగంగా పిల్లలు నేర్చుకున్న కృత్యాలు ప్రదర్శించడం జరిగింది. గ్రామ ప్రజలు ,తల్లిదండ్రులు మరియు కార్యక్రమాన్ని పిల్లల కృత్యాలను వీక్షి ంచి హర్షం వ్యక్తం చేశారు. భాషా కార్నర్, సృజనాత్మకత, నాటకీకరణ, బ్లాక్ అండ్ పజిల్స్ ద్వారా ప్రీస్కూల్ చెప్పడం పిల్లలు అభివృద్ధి అంచనా వేయడానికి ఈ స్కూల్ అసిస్టెంట్ కార్డ్స్ ద్వారా పేరెంట్స్ మీటింగ్ ద్వారా తల్లిదండ్రులకి తెలియజేయడం జరిగింది. అంగన్వాడి పిల్లల విద్య ప్రాముఖ్యతను వివరించి అంగన్వాడి కేంద్రాలలో పిల్లల యొక్క నమోదును ఎన్రోల్మెంట్ పెంచడానికి అందరూ కృషి చేయాలని కోరినారు.ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ శాగం నాగిరెడ్డి గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం మాధవి నాట్కో సూపర్వైజర్ స్వాతి వార్డు మెంబర్ వెంకటయ్య గ్రామ పెద్దలు గర్భిణీలు బాలింతలు పిల్లలు తల్లిదండ్రులు గ్రామ ప్రజలు అంగన్వాడీ టీచర్స్, నాట్కో పిఎస్ స్వాతి అంగన్వాడి హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు



## రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలను చైతన్యం చేయాలి

**త్రిపురారం,ఏప్రిల్ 13.ప్రభాత వార్త:.**

రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అప్రమత్తత, అవగాహనతో కూడిన చైతన్యం కల్పించాలని మిర్యాలగూడ డి.ఎస్.పి కె.రాజశేఖర్ రాజు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అ లైవ్ అరైవ్ అవగాహన కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులకు సోమవారం స్థానిక రైతు వేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకొని ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. వాహనదారులు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి పరిమిత వేగంతో ప్రయాణించాలన్నారు. రహదారులపైఏర్పాటు చేసిన వేగ ని యం త్రికలు, ట్రాఫిక్ సిగ్నల్స్, బ్లాక్ స్పాట్లను గుర్తించడంతో పాటు, అతివేగం నిర్లక్ష ్యంతో కూడిన డ్రైవింగ్ చేయకుండా మద్యం సేవించకుండావాహనాలు నడపాలన్నారు. మండలంలోని పలు గ్రామాలలో రోడ్ల వెంట కంప చెట్ల తొలగింపు, రహదారుల వెంట పాడుబడిన బావులు, మూల మలుపులు, గుంతలను గుర్తించేందుకు ప్రమాద సూచికలను ఏర్పాటు చేసి వాటిని పూడ్చేలా స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని , సెల్ ఫోన్లు మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని దానికి తల్లిదండ్రులు,వాహన యజమానులు బాధ్యులన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గాజుల ప్రమీల, హాలియా వలయా ధికారి సతీష్ రెడ్డి, ఎస్సై కైగూరి నరేష్, ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, మండల వైద్యాధికారి చింతమళ్ళ వనిత, సర్పంచులు భైరం లక్ష్మి ృ కృష్ణ, వెంకట్రాం నాయక్, వట్టి కోటి మధు, రమేష్ నాయక్, బిచ్చు నాయక్, నాయకులు మర్ల చంద్రారెడ్డి, అ నుముల శ్రీనివాసరెడ్డి, సుధాకర్ రెడ్డి, రాజు తదితరులున్నారు




## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**గుర్రంపోడు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

:అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా సోమవారం పాల్వాయి గ్రామంలో రోడ్ సేఫ్టీ గ్రామ సభ ను పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించే ఉద్దేశంతో అరైవ్ అలైవ్ కార్యక్రమం లో భాగంగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు చాలా వరకు నిర్లక్ష ్యం, అతివేగం, ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన లోపం వల్ల జరుగుతున్నందున ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యంగా హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు.యువత అధిక వేగంతో వాహనాలు నడపడం వలన ప్రాణ నష్టం జరుగుతోందని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా శిక్షార్హమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా వాహనదారులు తమ వాహన పత్రాలు సక్రమంగా కలిగి ఉండాలని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయకూడదని సూచించారు.పాఠశాలలు, కళాశాలల్లో, యువతకు మరియు గ్రామాలలో గ్రామస్థాయి రోడ్డు సేఫ్టీ కమిటీల సహకారంతో రోడ్డు భద్రతపై మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్. కరుణశ్రీ, మండల వ్యవసాయాధికారి కంచర్ల మాధవరెడ్డి, ప్రధానోపాధ్యారాలు విజయలక్ష్మి ృ, స్థానిక సర్పంచ్ బైరెడ్డి సత్యనారాయణ,ఉప సర్పంచ్ మంచికంటి ప్రసాద్, పంచాయితీ కార్యదర్శి సైదులు, స్థానిక ప్రజలు, యువత, ఆటో మరియు ఇతర వాహనదారులు పాల్గొన్నారు.గుర్రంపోడు మండలంలో ఉన్న 38 గ్రామపంచాయతీలలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ లు ఈ రోడ్ సేఫ్టీ గ్రామసభలను నిర్వహించి రోడ్ సేఫ్టీ కమిటీలను వేశారు




## రోడ్డు భద్రత నియమాలను పాటించాలి

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 13:**

ప్రజలు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని హాలియా ఎస్సై సాయి ప్రశాంత్ అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా అనుమల మండలం కొత్తపల్లి గ్రామంలో సోమవారం రోడ్డు భద్రత గ్రామసభను నిర్వహించారు. ఈ సభలో గ్రామంలోని హైస్కూల్ సమీపంలో స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయడం, రోడ్డు పక్కన పశువులు నిలిపే ప్రదేశాలను గుర్తించడం, రోడ్లపై వాహనాలు తప్పు పార్కింగ్ నివారించడం, రోడ్లపై వడ్లను ఎండబెట్టడం సంబంధిత ప్రదేశాలను పరిశీలించి తక్షణ తాత్కాలిక చర్యలను చేపట్టారు. అదేవిధంగా మద్యం సేవించి వాహనాలను నడపకూడదని గ్రామస్తులు అందరం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ ప్రమాద రహిత గ్రామంగా కొత్తపల్లిను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఏకగ్రీవంగా తీర్మానించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అలుగుల బ్రహ్మానందరెడ్డి, తాసిల్దార్ చంద్రరావు ఉప సర్పంచ్ గోవర్ధన్ కృష్ణమాచారి నేషనల్ హైవే సుమ్మ, పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## పేరూరు అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 13:**

అనుమల మండలం పేరూరు అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాంను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ విజయలక్ష్మి ృ మాట్లాడుతూ ప్రీస్కూల్ విద్య గురించి అనగా 30 నెలల నుండి దగ్గర నుండి అంగన్వాడికి పంపించడం వలన పిల్లలకు ప్రీస్కూల్ విద్యా తోపాటు పౌష్టికాహారం కూడా అందించడం జరుగుతుందనీ, పిల్లల మెదడు అభివృద్ధి ఆరు సంవత్సరాల లోపు 90!! డెవలప్మెంట్ అవుతుంది అలా డెవలప్ కావాలంటే పిల్లలకు ఆట, పాట ,కథ , సంభాషణ, సృజనాత్మకత ,శాస్త్రీయ పరిజ్ఞానం, ఆటలు వలన శారీరక అభివృద్ధి జరుగుతుందన్నారు. అలాగే పోషణ పక్షంలో భాగంగా న్యూట్రిషన్ ఫుడ్ గురించి పిల్లలకు జంక్ ఫుడ్ దూరంగా ఉండాలని ఇంట్లోనే తయారు చేసి పిల్లలకు సమతుల ఆహారం అందేలా చూడాలని తెలిపారు. అనంతరం సాంబయ్య పిల్లల కోసం స్టీల్ వాటర్ బాటిల్స్ , షేక్ షమీం అక్బర్ గారు పిల్లల కోసం గుడ్లు తినడానికి గిన్నెలను అందజేశారు.. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి, సరిత, సైదా బేగం, ఫరీదా, నాట్కో ట్రస్ట్ సూపర్వైజర్ స్ భరత్, లక్ష్మణ్, అంగన్వాడీ టీచర్ వనజ, రాజ్యలక్ష్మి ృ, బాజీద, ఫర్జానా , శోభ, సపోర్టు టీచర్ మస్తాన్ బి, సోనీ బేగం, ఆశ గ్రామ సెక్రెటరీ జాన్ బాబు, గ్రామ పెద్దలు పిల్లలు మహిళలు పాల్గొన్నారు.



# నాగార్జున సాగర్ వార్త

## ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే

**తుంగతుర్తి. ఏప్రిల్ 13.ప్రభాతవార్త**



ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో అత్యధిక మార్కులు (991/1000) సాధించి ప్రతిభ కనబరిచిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పచ్చిపాల వెంకన్న సుమతి దంపతుల కూతురు వైష్ణవి ని స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్, తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు అభినందనలు తెలియజేస్తూ రూ .10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేద కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవడం ఎంతో గర్వకారణం అన్నారు. ఏం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం విద్యార్థుల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. ఇలాంటి ప్రతిభావంతులను ప్రోత్సహించడం మన బాధ్యత అని తెలిపారు.విద్యార్థిని కృషిని ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాయకుని తండా లో వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం

**తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త ఏప్రిల్ 13:**



మండలంలోని నాయకుని తండా లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక భాగంలో హెచ్ పి వి వ్యాక్సిన్, గర్భాశయ క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల నాయకులు మేరావత్ మునినాయక్ మాట్లాడుతూ 13సం"నుంచి 15సం"రాల లోపు బాలికలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా గర్భిణులు, బాలింతలు,280 రోజులకు 360క్యాల్షియం టాబ్లెట్స్ తీసుకోవాలని,మరియు గర్భిణులు డబ్బులు వృధా చేసుకోకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు చేయించుకోవాలని సూచించారు. ప్రతిఒక్కరికి వడదెబ్బకు ఓఆర్ ఎస్ ప్యాకెట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్నేహ, ఏ ఎన్ ఎం ప్రమీల. ఆశా వర్కర్ విజయ, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు

## ఫోన్ నెంబర్ సరిగా ఉంటేనే సేవలు ...ఎంఎవో శ్రావణకుమారి

**చింతపల్లి,ఏప్రిల్13,ప్రభాతవార్త:**



రైతులు ఒకే మొబైల్ నెంబర్‌ను అన్ని పథకాలకు అనుసంధానం చేసుకోవాలని,ఫోన్ నెంబర్ సరిగా ఉంటేనే సేవలు సులభతరం అవుతాయాని మండల వ్యవసాయ అధికారులు శ్రావణ కుమారి అన్నారు.సోమ వారం ఒక ప్రకటనలో ఆమె మాట్లాడు తూ..రైతులు ప్రభుత్వం అందజేస్తున్న రైతు భరోసా,ఫార్మర్స్ రిజిస్ట్రీ,ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌లలో ఒకే మొబైల్ నెంబర్‌ను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు,ఎరువుల కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు ఈ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ మూడు విభాగాల్లో వేర్వేరు నెంబర్లు ఉన్నట్లయితే, భవిష్యత్తులో ఎరువుల బుకింగ్ సమయంలో సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు.ఒకవేళ నెంబర్లు వేర్వేరుగా ఉన్నా లేదా పాత నంబర్ అందుబాటులో లేకపోయినా,వెంటనే సంబంధిత అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లను (ఏఈఓ) సంప్రదించి ఒకే నంబర్ ఉండేలా అప్‌డేట్ చేయించుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.దీనివల్ల ప్రభుత్వ లబ్ధి నేరుగా,వేగంగా అందుతుందని ఆమె వివరించారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కలెక్టర్‌ను కలిసిన అధికారులు

**కొండమల్లేపల్లి,ఏప్రిల్13,ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లి మండలం చిన్న అడిషర్లపల్లి సమీపంలో గల సుమారు 120ఎకరాలలో ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ మెట్ట ఉద్యాన పరిశోధనా కేంద్రంలో నీటి కొరత ఉన్న ఇబ్బందులను ఉద్యాన కేంద్రం అధికారులు జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు.ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా నిధులు 50 లక్షలు మంజూరు చేశారు.దీంతో పెళ్లిపాకుల జలాశయం నుంచి ఉద్యానవన కేంద్రం వరకు పైపులైను నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.ఈ క్రమంలో సోమవారం జిల్లా కలెక్టర్‌ను ఉద్యానక ఉద్యానవన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రాజాగౌడ్,ఏవో యుగేందర్ కలిసి అభినందనలు తెలిపారు.

## తాళం వేసిన ఇండ్లలో చోరి

**కొండమల్లేపల్లి,ఏప్రిల్13,ప్రభాతవార్త:**



కొండమల్లేపల్లిలో తాళం వేసిన ఇండ్లలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు.ఎస్ఐ అజ్మీర రమేష్ తెలిపిన వివరాల ప్రకారం సాయి నగర్ కాలనీలో నివాసం ఉంటున్న కోట్ల కృష్ణయ్య లైన్మెన్‌గా వృత్తి నిర్వహిస్తున్నాడు.కాగా రెండు రోజుల క్రితం తన ఇంటికి తాళం వేసి హైదరాబాదులో పని నిమిత్తం వెళ్లి తిరిగి సోమవారం ఉదయం ఇంటికి వచ్చి చూడగా ఇంటి తలుపులతాళం పగలగొట్టిఉందని,బీరువాలో దాచిన 6.5 తులాల బంగారు ఆభరణాలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్టుగా తెలిపారు. ఇట్టి విషయంపై బాధితుల ఫిర్యాదు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ అజ్మీరా రమేష్ తెలిపారు.అదేవిధంగా కొండమల్లేపల్లి గ్రామంలోని తిరుమల నగర్‌కు చెందిన కర్రే ఆనంద్ ప్రైవేటుస్కూల్ టీచర్‌గాపని చేస్తూ ఉన్నాడు.అతను ఇంటికి తాళం వేసి ఈనెల 9వ తేదీన కుటుంబంతో కలిసి చెన్నై వెళ్లారు.తిరిగి సోమవారం ఇంటికి వచ్చి చూడగా ఇంటి మెయిన్ డోర్ తాళం పగల కొట్టి బీరువాలో దాచిన 75 వేల రూపాయలు గుర్తు తెలియని వ్యక్తులు అపహరించినట్టు తెలిపారు.బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## రోడ్డు భద్రతపై అవగాహన

**మర్రిగూడ,ఏప్రిల్13,ప్రభాతవార్త:**

మర్రిగూడ సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్ అధ్యక్షతన సోమవారం రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. సబ్ ఇన్స్పెక్టర్ మునగాల క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు జరిగిందని,ఈ కమిటీలో కార్యదర్శి,అంగడివాడి టీచర్,వార్డ్ సభ్యులు,యూత్ సభ్యులు,రిటైర్డ్ ఉద్యోగి ఉంటారని తెలిపారు.కమిటీ సభ్యులు గ్రామంలోని ప్రమాద హాట్‌స్పాట్‌ల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారిస్తారని, ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు ప్రతిఒక్కరు సీటు బెల్టు తప్పకుండా ధరించాలన్నారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన



**చండూరు రూరల్,ఏప్రిల్13,ప్రభాతవార్త :**

చండూరు మండలంలో గల ధోని పాముల,నెర్మట గ్రామాలలో సోమవారం ఎంపీడీవో యాదగిరి ఉపాధి హామీ పని ప్రదేశాలకు వెళ్లి



పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడుతూ ఎండలు తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఎండరాక ముందే ఉదయం ఏడు గంటలకి పనికివచ్చి,తొందరగా ముగించుకుని వెళ్లవలసిందిగా తెలిపారు. అదేవిధంగా పని ప్రదేశంలో వారికి కావలసిన కనీస సదుపాయాలు షేడ్‌నెట్,మంచినీరు, ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచమని సంబంధిత పంచాయితీ కార్యదర్శిలకు ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగా నర్సరీలను పరిశీలించి మొలకలు బ్యాగులలో నారు గాని అంటూ మొక్కలుగాని పెట్టి 100 మొలకలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్‌పంచాయతీ కార్యదర్శికి సూచనలు జారీ చేశారు. అదేవిధంగా రెండు గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించారు.ఽకార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు,ఉపాధి హామీ ఈసీ,టిఏలు,ఎఫ్ఏలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమామాలపై అవగాహన



**చండూరు,ఏప్రిల్13,ప్రభాతవార్త :**

రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం చండూరు సీఐ.ఆదిరెడ్డి చండూరు మున్సిపాలిటీ,గ్రామాలలో రోడ్డు భద్రత,నియమాలపై అవగాహన కార్యక్రమం సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు.ఆయన మాట్లాడుతూ చండూరు మండలం పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాదంకు గల కారణాలను తెలుసుకొని భవిష్యత్తులో రోడ్డు ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.పలువురు అధికారులు పాల్గొని రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ప్రమాదాలు జరగకుండా పలు సూచనలు చేశారు.గ్రామంలో రోడ్ల సమస్యలు పరిష్కరించడం,గుంతలు పూడ్చడం,తెరిచి ఉన్న బావులు మూయించడం రోడ్ల పక్కనున్న పొదలు తొలగించడం,రోడ్డు భద్రతపై అవగాహన కోసం వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేయడం చేయాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రమాకాంత్,ఎస్సై శివకుమార్,మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,వైస్ చైర్మన్ భూతరాజు దశరథ, మున్సిపల్ కౌన్సిలర్లు,ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి శుద్ధి

**రాజాపేట ఏప్రిల్ 13 ప్రభాతవార్త**



రాజపేట కేంద్రంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి సోమవారం రాత్రి శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రచ్చ శ్రీనివాస్ బిజెపి కార్యకర్తలు అంబేద్కర్ నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు




## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నాంపల్లి,ఏప్రిల్13,ప్రభాతవార్త:**

హాక పెద్దాపురం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెద్దాపురం సర్పంచ్ పల్లె వెంకటేష్ గౌడ్,నాంపల్లి మండల తాసిల్దార్ దేవ సింగ్,హాక పెద్దపురం సెంటర్ ఇన్చార్జ్ డాక్టర్ జి. విజయకుమార్ సోమవారం కొబ్బరికాయలు కొట్టి,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ దేవా సింగ్ మాట్లాడుతూ దొడ్డురకం,సన్నాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించినట్టు తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు సద్విని చేసుకోవాలన్నారు.ఏఈఓ జగన్ మాట్లాడుతూ ప్రతి ఒక రైతు వరి ధాన్యాన్ని ఆరబెట్టుకొని తాలు పెల్లలులేకుండా ధాన్యాన్ని తీసుకొని వచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దాపురం గ్రామ ఉపసర్పంచ్ బక్క రాంబాబు,వార్డు మెంబర్లు పోలేని ప్రశాంత్,నాంపల్లి పార్వతమ్మ శంకర్,కమిటీ మెంబర్లు భవాని, వెంకటమ్మ,బుచ్చమ్మ,రైతులు,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ఒకే మొబైల్ నెంబర్‌ను అనుసంధానం చేసుకోవాలి

**చండూరు,ఏప్రిల్13,ప్రభాతవార్త :**

రైతులు ప్రభుత్వం అందజేస్తున్న రైతు భరోసా,ఫార్మర్స్ రిజిస్ట్రీ,ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్‌లలో ఒకే మొబైల్ నెంబర్‌ను నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి చంద్రిక తెలిపారు.సోమవారం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ఎరువుల కొనుగోలు ప్రక్రియను మరింత సులభతరం చేసేందుకు ఈ నియమం పాటించాలని కోరారు.ఈ మూడు విభాగాల్లో వేర్వేరు నెంబర్లు ఉన్నట్లయితే,భవిష్యత్తులో ఎరువుల బుకింగ్ సమయంలో సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరిం చారు.ఒకవేళ నెంబర్లు వేర్వేరుగా ఉన్నా లేదా పాత నంబర్ అందుబాటులో లేకపోయి నా,వెంటనే సంబంధిత అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్లను సంప్రదించి ఒకే నంబర్ ఉండేలాఅప్‌డేట్ చేయించుకోవాలని రైతులకు సూచించారు.దీనివల్ల ప్రభుత్వ లబ్ధి నేరుగా,వేగంగా అందుతుందని ఆమె వివరించారు.

## యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



**చింతపల్లి,ఏప్రిల్13,ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చింతపల్లి మండలశాఖ ఆధ్వర్యంలో సోమవారం వింజమూర్ క్రాస్‌రోడ్డులో ఘనంగా నిర్వహించారు.టిఎస్ యుటిఎఫ్ ఉద్యమపతాకాన్ని సీనియర్ ఉపాధ్యాయులు షేక్ సులేమాన్ ఆవిష్కరించారు.టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు సిలువేరు నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శులు కాశిరెడ్డి కృష్ణా రెడ్డి,కోట్ల యాదగిరి మాట్లాడుతూ టిఎస్ యుటిఎఫ్ తెలంగాణ రాష్ట్రశాఖగా 2014 ఏప్రిల్13వ తేదీనఆవిర్భవించి నేడు 13వ సంవత్సరంలోకి అడుగిడిందని తెలిపారు. టిఎస్ యుటిఎఫ్ బాధ్యతలు,హక్కులు రెండు నేత్రాలుగా,అధ్యయనం, అధ్యాపన్న,సామాజిక స్పృహ లక్ష్యంగా,అవినీతికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేస్తున్నదని అన్నారు.ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధికి, ఉపాధ్యాయుల సంక్షేమానికి నిరంతరం పాటు పడుతుంది పేర్కొన్నారు.ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కుటుంబ సంక్షేమనిధి కమిటి సభ్యులు గనిమళ్ళ శ్రీరాములు,మండల ప్రధాన కార్యదర్శి మునుగు ఆనంద్ బాబు,ఉపాధ్యక్షులు బుడిగపాక వెంకటేశం,ఎఫ్‌డబ్ల్యూఎఫ్ మండల కన్వీనర్ కొండ్రపల్లి మోహన్,ప్రకాష్,అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.




# అవగాహనతోనే రోడ్డు ప్రమాదాల నివారణ

## అరైవ్ అలైవ్ తో రహదారి భద్రతపై చైతన్యం

### అడిషనల్ ఎస్పీ రమేష్, రవాణా శాఖ ఉపకమిషనర్ డాక్టర్ వాణి



**చిట్యాల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని, అవగాహనతో ప్రమాదాలకు అడ్డుకట్ట వేయొచ్చని అడిషనల్ ఎస్పీ రమేష్, రవాణా శాఖ ఉపకమిషనర్ డాక్టర్ వాణి అన్నారు. చిట్యాల మున్సిపాలిటీ కార్యా లయం ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యాచరణలో భాగంగా ఈనెల 13 నుండి 18 వరకు రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా అలైవ్ అరైవ్ కార్యక్రమాన్ని పోలీసు, రవాణా శాఖల ఆధ్వర్యంలో సోమవారం నిర్వ హించారు. ఈసందర్భంగా రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు నిర్వహించిన గ్రామ సభకు వారు ముఖ్య అతిథులుగా హాజరై రహదారి భద్రత ప్రాముఖ్యతను వివరించారు. రాష్ట్రంలో రోడ్డు ప్రమా దాలను గణనీయంగా తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడాలనే దృఢ సంకల్పంతో పోలీస్, రవాణా, ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో అవగాహన కల్పించడం కోసం ఏర్పాటు చేసిన వినూత్న కార్యక్రమమే అరైవ్ అలైవ్ అని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్నేళ్లలో చోటుచేసుకున్న ప్రమాదాల వివరాలు, వాటి కారణాలు ప్రజలకు వివ రించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం, నిర్లక్ష్యం, అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం అంశాలతో పాటు ట్రాఫిక్ నియమాలు పాటించక పోవడం వల్లే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తేనే ప్రమా దాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు. హెల్మెట్ వినియోగం, సీటు బెల్ట్ ప్రాధాన్యత, డిఫెన్సివ్ డ్రైవింగ్ నియమాల గురించి వివరించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడంలో స్వీయ క్రమశిక్షణ కలిగి ఉంటే చాలావరకు రోడ్డు ప్రమాదా లను అరికట్ట వచ్చని అన్నారు. రోడ్డుపై విధుల్లో పోలీసులు ఉన్నా, లేకపోయినా వాహనాలను నడిపేటప్పుడు నియమ, నిబంధనలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను గౌరవించి తమ ప్రాణ భద్రతతో పాటు, ఇతరుల భద్రతకు కూడా సహకరించాలని ఉద్యోగులు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పాదచారులు, పాఠశాల పిల్లల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. వాహన ఫిట్‌నెస్ సర్టిఫికెట్, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ అనుమతి పత్రం కలిగి ఉండటం అత్యంత అవసరమని అధికారాలు స్పష్టం చేశారు. అధికారులు ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని, రహదారి భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. గ్రామ స్థాయిలో యువత, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి రహదారి భద్రత కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపల్ చైర్మన్ పందిరి గీత, పాలకవర్గం రహదారి భద్రత కార్యక్రమాలకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం రక్షణ సూత్రాలను పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రహదారి రవాణా భద్రత విభాగం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అంజయ్య, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మహాలక్ష్మయ్య, నార్కెట్‌పల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కైగూరి నాగరాజు, చిట్యాల తహసీల్దార్ విజయ్ కుమార్, ఎస్ఐ మామిడి రవికుమార్, మున్సిపల్ చైర్మన్ పందిరి గీతరమేష్, వైస్ చైర్మన్ గుండెబోయిన శ్రీలక్ష్మిసైదులు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## తహసీల్దార్ విజయ్ కుమార్‌కు సన్మానం

చిట్యాల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:



చిట్యాల మండల నూతన తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎం. విజయ్ కుమార్‌ను సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కాటం వెంకటేశం సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన తహసీల్దార్‌ను శాలువాతో ఘనంగా సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మండల అభివృద్ధికి అధికారుల సహకారం ఎంతో అవసరమని, ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడంలో తహసీల్దార్ కీలక పాత్ర పోషించాలని కోరారు. అలాగే ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దకాపర్తి ఉప సర్పంచ్ ఓర్సు సైదులు, కురు యాదయ్య, ఏర్పుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 13** మండలంలోని కొండపాక గూడెం గ్రామానికి చెందిన మేక వీరా రెడ్డికి ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం సహకారంతో మంజూరైన రూ. 38,000 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును మండల కాంగ్రెస్ నాయకులు తిరుగుడు నాగేష్ యాదవ్ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు జీడిమడ్ల చలపతి రెడ్డి లు లబ్ధిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మామిడి సుధాకర్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ తిరుగుడు రవి యాదవ్, సామ అంజిరెడ్డి, మారం కొండల్ రెడ్డి, మాడుగుల యాదగిరిరావు, మేక రమేష్ రెడ్డి, మహమ్మద్ రహీం ఖాన్, దాసరి శివరాజు, వెంగళరావు, మేక నర్సిరెడ్డి, కొమ్మనబోయిన సతీష్, దాసరి శివ, ఆగు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణమే అరైవ్, అలైవ్ లక్ష్యం

## జిల్లాలో ఉద్యమంలో అవగాహన కార్యక్రమాలు

### కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్





**కట్టంగూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త ,** వాహనదారులంతా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేస్తూ ప్రమాదరహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా చేపట్టిన అరైవ్ ఆలైవ్ కార్యక్రమ ఉద్దేశ్యమని కట్టంగూర్ ఎస్సై మునుగోటి రవీందర్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఆరు రోజుల అవగాహన కార్యక్రమాన్ని సోమవారం మండల పరిధిలోని ముత్యాలమ్మ గూడెం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యా లయంలో యువత, గ్రామస్తులతో అవగాహన సదస్సు నిర్వ హించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత నియమాలను ప్రజలకు అర్థమయ్యేలా క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై రవీందర్ మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించే వాహనదారులతోపాటు పాదచారులు కూడా సురక్షితంగా ఇల్లు చేర్చడమే లక్ష్యంగా అరైవ్ ఆలైవ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ తో పాటు ఎస్పీ శరత్చంద్ర పవార్లు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. అన్ని ప్రభుత్వ శాఖలను ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయడం ద్వారా మరింత విస్తృతంగా ప్రజల్లోకి కార్యక్రమాన్ని తీసుకుపోతున్నట్లు చెప్పారు. హెల్మెట్ లేకుండా ఎవరు ద్విచక్ర వాహనాలను నడపవద్దని, కార్లు ఇతర పెద్ద వాహనాలను నడిపేవారు విధిగా సీట్ బెల్ట్ ను ధరించాలని సూచించారు. భద్రత నియమాలను పాటిస్తే జీవితం సురక్షితంగా ఉంటుందని స్పష్టం చేశారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల పై కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో నేరాల నివారణకు గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యమై అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. వాహనాలు నడిపేవారు విధిగా డ్రైవింగ్ లైసెన్స్, వాహన బీమా, వాహన సామర్థ్య ధ్రువపత్రాలు కలిగి ఉండాలని అన్నారు. ఆరు రోజులపాటు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉద్యమరితిన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పుష్పలత, మండల విద్యాధికారి అంజయ్య, గ్రామ సర్పంచ్ సుంకరబోయిన సంధ్యా వెంకన్న , గ్రామ కార్యదర్శి శ్రీధర్ రెడ్డి, ఏఎస్ఐ నాయిని శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులను తక్షణమే మూసివేయాలి

### గ్రామ పాలకవర్గానికి వినతిపత్రం

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 13** మండలంలోని గోపాలాయిపల్లి గ్రామంలో నడుస్తున్న బెల్ట్ షాప్ కారణంగా గ్రామ శాంతి భద్రతలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని గ్రామ యువకులు ఆందోళన వ్యక్తం చేశారు. బెల్ట్ షాప్ వల్ల కుటుంబ కలహాలు పెరగడం, ఆర్థిక నష్టాలు సంభవించడం, మద్యపానం కారణంగా ఆరోగ్య సమస్యలు అధికమవుతున్నాయని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామ యువకుల తరఫున సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు వినతి పత్రం సమర్పించినట్లు వెల్లడించారు. ఈ అంశాన్ని గ్రామపంచాయతీ సమావేశంలో చర్చించి, తక్షణమే బెల్ట్ షాప్‌ను మూసివేయాలని తీర్మానం చేయాలని వారు గట్టిగా డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలోయాట చంద్రశేఖర్ ముధిరాజ్, మచ్చ వేణు యాదవ్, రవి, భరత్ రాజు, గోసుల వెంకట్, మల్లేష్, రాకేష్ తదితరులు ఇదొకటి ఉన్నారు.




# పదేండ్ల సొంతింటి కల నెరవేర్చిన ఇందిరమ్మ గృహ పథకం

### గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాల నాయక్.



**దేవరకొండ,ఏప్రిల్ 13,ప్రభాత వార్త :** దేవరకొండ మండలం లోని కమలాపురం గ్రామ మాజీ ఉప సర్పంచ్ రేపని పద్మ యాదయ్య నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించి, ఇంటి యజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. పేద,మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందిరమ్మ గృహ పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు గృహసౌకర్యం కల్పించడం వల్ల వారి జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరికీ సురక్షితమైన నివాసం ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. రేపని పద్మ -యాదయ్య కుటుంబం కొత్త ఇంటిలో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒకప్పుడు రేకుల ఇల్లు ఉండేది గత పదేళ్లుగా ఎండా వానకు చాలా ఇబ్బందులు పడ్డామని, ఇప్పటికీ మా నిరీక్షణ ఫలించిందని, ప్రభుత్వం ఇచ్చిన డబ్బులతో ఇల్లు కట్టుకున్నామని,ఇప్పుడు చాలా సంతోషంగా ఉన్నామని లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ పెద్దలు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనంపల్లిలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు

### ముఖ్య అతిదిగా దేవరకొండ "డిఎస్పి".



**దేవరకొండ, ఏప్రిల్ 13,ప్రభాత వార్త :** సోమవారం మైనంపల్లి గ్రామంలో సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ అధ్యక్షతన రోడ్డుప్రమాధాలను అరికట్టేందుకు గ్రామసభను ఏర్పాటుచేసారు. ఈసమావేశానికి ముఖ్య అతిధిగా దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు హాజరై ప్రజలకు రోడ్డుప్రమాదలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు అందరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, చిన్న పిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని,వాహనాలకు రిజిస్ట్రేషన్ పేపర్స్, ఇన్సూరెన్స్, లైసెన్సు కచ్చితంగా కలిగి ఉండాలని, ముఖ్యంగా యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా తల్లిదండ్రులు పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం రోడ్డు సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ వెంకట్ రెడ్డి, ఉప సర్పంచ్ లాలూ నాయక్,పాలకవర్గ సభ్యులు లక్ష్మీ ప్రశాంత్, పులిజాల సంతోష,వెంకట్,కొర్ర కిషన్ నాయక్, పులిజాల నాగరాజు,మూడవత్ సోల్ద్ నాయక్,ప్రభుత్వ అధికారులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

# ఎన్ జి కళాశాలలో ఘనంగా సామాజిక విప్లవకారుల జయంతి ఉత్సవాలు

నల్గొండ టౌన్ ఏప్రిల్ 13, ప్రభాతవార్త:



సామాజిక విప్లవకారులు మహాత్మా జ్యోతిబా ఫులే, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు బాబు జగజ్జీవన్ రామ్ ల జయంతి వేడుకలను సోమవారం నాగార్జున ప్రభుత్వ కళాశాలలో స్టాఫ్ క్లబ్ మరియు ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. పరంగి రవి కుమార్ మాట్లాడుతూ.. ఈ ముగ్గురు మహనీయులు కేవలం ఒక వర్గానికో, కులానికో పరిమితం కాదని, వారు యావత్ భారతదేశానికి గర్వకారణమని కొనియాడారు. దేశంలో అణగారిన వర్గాలకు, మహిళలకు విద్యను చేరువ చేయడంలో ఫులే చేసిన కృషిని గుర్తుచేసుకున్నారు. రాజ్యాంగం ద్వారా లభించిన హక్కులను కాపాడుకుంటూ, అంబేద్కర్ ఆశించిన ఖిశిక్షణ, సంఘటన, పోరాటంఖి అనే మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. దేశ రక్షణలో మరియు అణగారిన వర్గాల రాజకీయ సాధికారతలో బాబు జగజ్జీవన్ రామ్ గారు పోషించిన కీలక పాత్రను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పరీక్షల నియంత్రణాధికారి డా. మునిస్వామి మాట్లాడుతూ "చదువుతోనే సాధికారత సాధ్యమని నమ్మిన ఈ ముగ్గురి ఆలోచనలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి" అని అన్నారు. అనంతరం మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ కార్యదర్శి సిహెచ్. సుధాకర్, విద్యాత్మిక సమన్వయకర్త బత్తిని నాగరాజు, తెలుగుశాఖ అధ్యక్షులు డా. వెల్దండి శ్రీధర్, మహిళా సాధికారికత విభాగం అధ్యక్షులు డా. జి. భాగ్యలక్ష్మి, రాజానీతి శాస్త్ర విభాగం అధ్యక్షులు డా. ఎ. మల్లేశం, అధ్యాపకులు డా. భట్టు కిరీటం, డా. అనిల్ బొజ్జ, డా. అనిల్ అబ్రహం, కోటయ్య, శంకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మంచినీటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళిక చేపట్టాలి

### ఎమ్మెల్యే బాలు నాయక్.



**దేవరకొండ, ఏప్రిల్ 13,ప్రభాత వార్త :** దేవరకొండ ఎంపీడీఓ కార్యాలయంలో గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనపై మండల అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతలు చేపట్టిన సర్పంచులు తమ తమ గ్రామాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి మౌలిక వసతులు,ప్రజల అవసరాలను సమగ్రంగా గుర్తించాలని,పంచాయతీ ఆదాయం,బడ్జెట్‌కు అనుగుణంగా గ్రామాలలో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రస్తుతం వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో గ్రామాల్లో మంచినీటి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని అధికారులకు సూచించారు.ప్రతి గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ పార్వతి,తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, సర్పంచులు,అన్ని విభాగల అధికారులు ,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# దోమలపల్లి గ్రామంలో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ

నల్గొండ రూరల్ ఏప్రిల్ 13, ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నల్గొండ మండలం దోమలపల్లి గ్రామంలో రోడ్డు రోడ్డు భద్రత ప్రతిజ్ఞ కార్యక్రమం రూరల్ ఎస్సై దొంగరి సైదాబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రమాదాల్లో కోల్పోతున్న మన ప్రాణాలను కాపాడుకోవటానికి ప్రతి గ్రామంలో రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రజలకు జాగ్రత్తలు తెలియజేయడానికి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. మద్యం లేదా మత్తు పదార్థాల ప్రభావంతో వాహనం నడపబోమని, నిర్దేశించిన వేగం పరిమితులు ఎన్నడు అతిక్రమించమని, డ్రైవింగ్ లేదా డ్రైవింగ్ చేసేటప్పుడు ఎల్లప్పుడూ సీట్ బెల్ట్, హెల్మెట్ ధరిస్తామని, మా డ్రైవింగ్ ప్రవర్తనను నిరంతరం మెరుగుపరుచుకుంటామని మరియు అన్ని ట్రాఫిక్ నియమ నిబంధన కచ్చితంగా పాటిస్తామని, రోడ్డు ప్రమాదాల సమయంలో బాధ్యతగా వ్యవహరిస్తామని, తక్షణ సహాయం అందిస్తామని ప్రమాద రహిత రహదారుల కోసం సమిష్టి కృషి చేస్తామని ప్రజలచేత ప్రతిజ్ఞ చేయించడం జరిగిందన్నారు. అందరూ సురక్షితంగా ప్రయాణించేందుకు గ్రామసభలు "తిళిళి।ని తిలి।జుని" కార్యక్రమం నిర్వహించి, ట్రాఫిక్ నియమాలను పాటించాలని, మీ యొక్క గ్రామాలలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి, ప్రమాదాలను తగ్గించడానికి పోలీస్ వారితో అనగా మీ గ్రామ పోలీస్ అధికారితో కలిసి ప్రజలు, నాయకులు, గ్రామాలలో ఉన్న ఇతర ప్రభుత్వ ఉద్యోగులు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలి

ప్రతి గ్రామపంచాయతీలో రోడ్డు భద్రత పై అవగాహన సదస్సు

గుడిపల్లి ఎస్సై డి నరసింహులు



**పెద్ద అడిశర్లపల్లి,13 ఏప్రిల్ ప్రభాతవార్త:** ఉమ్మడి పీఏ పల్లి మండలం లోని అన్ని గ్రామ పంచాయతీలో అరైవ్ అలైవ్ ,జాతీయ రోడ్డు వారోత్సవాలు భాగంగా డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో నూతన సర్పంచుల అధ్యక్షులుగా గ్రామసభలు ఏర్పాటు చేసి పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు, అంగడిపేట పీఏ పల్లి గ్రామపంచాయతీలకు గుడిపల్లి నరసింహులు హాజరై ప్రజలకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన నిర్వహించారు, వాహనదారులు ఒక్క క్షణం ఆలోచించి రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వొద్దని, వాహనాలకు ఖచ్చితమైన పేపర్లు ఇన్సూరెన్స్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండే విధంగా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ చంద్రమౌళి,సర్పంచ్ రామావత్ చిరంజీవి, ఉప సర్పంచ్ కట్టబోయిన వెంకటయ్య, పంచాయత్ కార్యదర్శి అక్షిత వార్డు మెంబర్లు, ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

# మాజీ జడ్పీటీసీ తేరా గోవర్ధన్ రెడ్డి సేవలు చిరస్మరణీయం



**పెద్ద అడిశర్లపల్లి,13 ఏప్రిల్ ప్రభాతవార్త:** పిఏపల్లి హైకోర్టు న్యాయమూర్తి, మాజీ జడ్పీటీసీ తేరా గోవర్ధన్ రెడ్డి పార్టీకి చేసిన సేవలు చిరస్మరణీయం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,మాజీ దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం పిఏపల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ తేరా గోవర్ధన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......గోవర్ధన్ రెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి అని ఆయన పిలపునిచ్చారు.గోవర్ధన్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు. ఆయన వెంట ఉమ్మడి పీఏ పల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్గూరి వల్లపు రెడ్డి,మాజీ ఎంపీపీ అర్వపల్లి సరిత నరసింహ, బీసీ సెల్ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి మహేందర్,సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, రామావత్ హనుమ, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఎర్ర యాదగిరి, సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి యాదగిరి,టిఆర్ఎస్ సర్పంచులు, మాజీ సర్పంచ్ లు పలువురు బిఆర్ఎస్ నాయకులు నారాయణదాసు వెంకటయ్య, పేర్ల నాగేంద్రబాబు,ధర్మపురం కోటేష్, పేర్ల రవి, గొర్ల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

**అడ్డగూడూరు, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):**
రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. సోమవారం అడ్డగూడూరు మండలం చిర్రగూడూరు గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన ప్రతి గింజకు న్యాయమైన ధర అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కేంద్రాల్లో తూకం వేసిన ధాన్యం, లారీల ద్వారా మిల్లులకు చేరే వరకు అదే తూకం ఉండేలా కచ్చితంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తూకం విషయంలో ఎలాంటి తేడాలు వచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిత్తలూరి సోమనారాయణ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మాజీ పీఏసీఏస్ ఛైర్మన్ కొప్పుల



నిరంజన్, మాజీ పీఏసీఏస్ వైస్ ఛైర్మన్ చేడే చంద్రయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, చిత్తలూరి సోమయ్య, ఉప్పసర్పంచ్ శిల లింగమల్లు, నాయకులు పూజారి నరసింహ, మందుల సోమయ్య, పీఏసీఏస్ మానిటరింగ్ ఆఫీసర్ శ్యాంకుమార్, సీఈవో వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది శౌర్యమ్మ, రవి, శివ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

**బీబీనగర్, ఏప్రిల్13 ప్రభాతవార్త:**
రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలని సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద 99 రోజుల ప్రజాపాలన ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా సోమవారం గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదల పట్ల యువత, వాహనదారులు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. సీఐ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో టీనేజీ యువకులే అధికంగా ప్రాణాలు కోల్పోయి క్షతగాత్రులుగా అవుతున్నారని తల్లిదండ్రులు మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని అన్నారు. మత్తు పదార్థాలు తీసుకోవడం రోడ్డు భద్రతా నియమాలను పాటించకుండా మితిమీరిన వేగంతో వాహనాలను నడపడంతోనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. అనంతరం అధికారులు



వాహనదారులు ప్రజలు యువకులతో రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎండి జాకీర్, ఉప సర్పంచ్ గోలి నర్సింహారెడ్డి, వార్డు సభ్యులు నెల్లుట్ల శ్రీశైలం, బుర్రి సుదర్శన్, కట్ట వినోద్, సోమశివకుమార్, దేవరుప్పుల పృధ్వి, నాయకులు ఎండి మోయిన్, పంజాల సదానంద గౌడ్, అజారుద్దీన్, పొట్ట శరత్, పాశం మైపాల్, ఒగ్గు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కలెక్టరేట్ ముందు ధర్నా

**భువనగిరి రూరల్ ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**
అర్హులైన ప్రజా కళాకారులకు గుర్తింపు కార్డులు, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలంగాణ ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు కురిమిద్ద శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజానాట్య మండలి కళాకారులు అనేక సంవత్సరాలుగా గుర్తింపు, సరైన పారితోషికం లేకుండా, సామాజిక భద్రత లేకుండా దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్నారని, కళాకారుల కష్టాలను పట్టించుకోకుండా ప్రభుత్వం నిరక్ష ్య వైఖరి అవలంబించడం తగదని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో కళాకారులను ఉపయోగించుకుంటూ, తరువాత వారికి కనీస గౌరవ వేతనం కూడా ఇవ్వకపోవడం అన్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కళాకారులకు గుర్తింపు కార్డు జారీ చేసి, కనీస పారితోషికాన్ని చట్టబద్ధత



చేయాలని, ప్రమాద బీమా, ఆరోగ్య బీమా, పెన్షన్ వంటి భద్రతా పథకాలు తక్షణమే అమలు చేయాలని, జిల్లా కేంద్రంలో ప్రత్యేక సాంస్కృతిక భవనం నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ భాస్కరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి భూషిపాక నర్సింహా, చెక్క వెంకటేష్, చిరుర్ల లింగం, మూల పోచయ్య, పిట్టల శంకర్, కట్ల యాదగిరి, సోమ నరసయ్య, ఇంజ హేమలత, శ్రీనివాస్, రాజప్ప, మల్లేశం, సరిత, దుప్పెల్లి చౌదరి, రేణుక, సుగుణమ్మ, కృష్ణమ్మ, కవిత, ఎలేంద్ర, రేణుక, సామి, శంకరయ్య, పద్మ, చంద్రారెడ్డి, తేజ, లక్ష్మయ్య, మల్లేశం, అన్నేమైన వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## అంకితభావంతో విధులు నిర్వహిస్తే ప్రతి ఉద్యోగికి సమాజంలో గుర్తింపు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**
అంకితభావంతో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తే ప్రతి ఉద్యోగికి సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు అన్నారు.. జిల్లా పంచాయతీ అధికారి మరియు జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓగా సేవలందించిన విష్ణువర్ధన్ రెడ్డికి సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆయనకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి గా పదోన్నతి లభించడంతో సూర్యాపేట జిల్లాకు బదిలీ అయిన సందర్భంగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ, విష్ణువర్ధన్ రెడ్డి తన పదవీకాలంలో జిల్లా పంచాయతీ అధికారిగా, జిల్లా పరిషత్ సీఈఓగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించారని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు చేరువైన పరిపాలనలో ఆయన చూపిన కృషి ప్రశంసనీయమని అన్నారు. జిల్లాలో జరిగిన పంచాయతీ ఎన్నికలను సమన్వయంతో, ఎలాంటి లోపాలు లేకుండా నిర్వహించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. పోలింగ్ శాతం విషయంలో యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్రంలో ముందంజలో నిలవడంలో ఆయన కృషి విశేషమని పేర్కొన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి మాట్లాడుతూ, విష్ణువర్ధన్ రెడ్డి క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహించారని, ప్రతి ఫైలును సులభంగా పరిష్కరించేలా పనిచేశారని అన్నారు. పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడంలో ఆయన ప్రతిభ ప్రతిఫలించిందని కొనియాడారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ శోభారాణి, డిఆర్ఓ జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, ఆర్డీవో కృష్ణారెడ్డి, జేఏసీ ఛైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు






## వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

**రామన్నపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**





ఈనెల 11 తారీఖున. కామ్రేడ్ చర్క జగన్నాథం, కాచం కృష్ణమూర్తి సి.పి.ఎం మండల కార్యాలయంలో సిపిఐఎం రాష్ట్ర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఎండి జహంగీర్ ఆదేశాల మేరకు మండల వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మునిపంపుల గ్రామానికి చెందిన మేడిముకుందం వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా రామన్నపేట పట్టణానికి చెందిన కందుల హనుమంతు లను ఎన్నుకోగా ఉపాధ్యక్షులుగా నాగటి లక్ష్మణ్, శానకొండ .వెంకటేశం. వేముల సైదులు, సహాయ కార్యదర్శులుగా కొమ్ము అంజయ్య, అవన గంటి నాగేశ్, ఉండ్రాతి నరసింహ, బొడిగె రజిత, కమిటీ సభ్యులుగా పిట్టల పద్మ, వలమల్ల నరసింహ, ఎడ్ల ధనమ్మ, బుర్ర సత్తమ్మ, దండిగా నరసింహ, బలుగూరి అంజయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండమడుగు నరసింహ, బొల్లు యాదగిరి ,వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జల్లల పెంటయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు రాములమ్మ, సిరిపాంగి స్వామి తదితరులు పాల్గొన్నారు

## మహిళా అభివృద్ధి మహిళా సాధికారత అంశంపై అవగాహన కార్యక్రమం.



**ఆత్మకూరు ఎం ఏప్రిల్ 13 ప్రభాతవార్త.**
మండలంలో రాయి పల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో బోస్కో సేవ కేంద్రం సహకారంతో నీరు మంచి పరిసరాల విద్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళాభివృద్ధి మహిళా సాధికారత అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నీడ్స్ అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ మహిళా సాధికారతకు ఎదురవుతున్న ప్రధాన సవాళ్లు లింగ వివక్ష భద్రతారహిత్వ ఆర్థిక అసమానతలు నాణ్యమైన విద్య ఆరోగ్యం దూరంగా ఉండటం మంచిదని ఆయన కోరారు. సామాజిక నిబంధనలు శారీరక హింస నిర్ణయాధికారం లేకపోవడం వివక్ష మహిళ ల ప్రగతిని అడ్డుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కోఆర్డినేటర్ ఏ శిరీష ,ఈ జ్యోతి ,ఈ బుచ్చన్న, కే ఎల్లమ్మ ,ఈ సంధ్యారాణి మహేశ్వరి శ్రీలత సైదామ్మ కే మంజుల తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణానికి నిబంధనలు తప్పనిసరి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

సురక్షిత ప్రయాణానికి వాహన దారులు రహదారి నిబంధనలు కచ్చితంగా పాటించాలని మిర్యాలగూడ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ నాగభూషణ రావు అన్నారు. ప్రజా పాలన ప్రగతి పథం కార్యక్రమంలో భాగంగా సోమవారం 6వ వార్డ్ ఇందిరమ్మ కాలనీలో కౌన్సిలర్ ఆడావాత్ అశోక్ నాయక్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని, వాహనాలు నడిపే టప్పుడు సెల్ ఫోన్ మాట్లాడకూడదన్నారు. సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. ఎక్కువ ప్రమాదాలు మద్యం సేవించి వాహనాలు నడపటం వలనే జరుగుతున్నాయని నివేదికలు తెలుపుతున్నాందున మద్యం సేవించి



వాహనం నడపవద్దన్నారు. పరిమితవేగంతో ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సైలు సైదిరెడ్డి, బిక్షమయ్య,అంబటి వెంకటకృష్ణ, మండల యూత్ కన్వీనర్ నాగునాయక్, నాయకులు పసుపులేటి రాము, ఇబ్రహీం, కొట్టాల ఆంజనేయులు, భాస్కర్, ఆకారపు శ్రీదేవి, రమేష్, కోటి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందాం

**మిర్యాలగూడ, ఏప్రిల్ 13. ప్రభాతవార్త:.**

సంఘసంస్కర్త, భారత రాజ్యాంగ నిర్మాత, అందరివాడైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలను ఈనెల 14న అందరి సహకారంతో ఘనంగా నిర్వహించుకుందామని ఎమ్మెల్యే బత్తు ల లక్ష్మారెడ్డి( బి ఎల్ ఆర్) అన్నారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ ప్రజా,కుల సంఘాల నాయకులతో జయంతి ఉత్సవాల విజయవంత సన్నాహ క సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతి,అభివృద్ధికి ఆయన వేసిన పునాదులే నేటి సమాజానికి మనకు మార్గదర్శకాలని కొనియాడారు. ఈ సందర్భంగా అందరి అభిప్రాయాలను వ్యక్తిగతంగా తెలుసుకొని వారి సూచనలు అభిప్రాయాలు, పరిగణలోకి తీసుకొని సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా కృషి చేద్దామన్నారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొ రవతో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా నల్లగొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, ప్రభుత్వ విప్ లు ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ లు పాల్గొంటున్నందున వివిధ సంఘాల ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనల న్నారు. ఈ సమావేశంలో నాయకులు డాక్టర్ రాజు, మాడుగుల శ్రీనివాస్, తాళ్లపల్లి రవి, కొమ్ము శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, ముళ్లగిరి కాంతయ్య, బొప్పన నగేష్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

# జలియన్ వాలా బాగ్ అమరులకు ఘన నివాళులు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 13. ప్రభాతవార్త:.**

రౌలత్ చట్టాల్ని వ్యతిరేకిస్తూ దేశ స్వతంత్ర ఉద్యమ స్విచ్లు కార్యకర్తలు సై పు ద్దీన్ స్విచ్లు, సత్యపాల్ అరెస్టులను నిరసిస్తూ పంజాబ్ లోని అమృత సర్ లోని జలియన్ వా లాబాగ్ పార్క్ లో అమరులైన వారిని స్పందించుకుంటూ సోమవారం ఎం సి పి ఐ యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కు ల మట్టయ్య, ఎం సి పి ఐ యు జిల్లాకార్యదర్శి వ స్కుల సైదమ్మ, ఏఐఎఫ్ డి వై రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతుగంటి కాశీ లు మాట్లాడుతూ జలియన్ వాలాబాగ్ లో సమావేశమైన ప్రజలపై నాటి బ్రిటిష్ పాలకులు మూడు వైపుల భవనాలను చుట్టుముట్టి ఒకవైపు మాత్రమే గేటు తెరిచి ఉంచి



డయ్యర్ తమ సైనికులతో సమావేశంలో పాల్గొన్న ప్రజలపై కాల్పులు జరపడం అమానవీ నీయమన్నారు. నాటి నియంతృ త్వ పద్ధతులకు మద్దతుగా నేటి కేంద్ర పాలకులు అమెరికా సామ్రాజ్యవాద దేశాల దోపిడికి వత్తాసు పలుకుతూ దేశ సా ర్వభౌమ త్వం ను, స్వయం పోషక ఆర్థిక విధానాన్ని సామ్రాజ్యవాద కార్పొరేట్ శక్తుల ముందు మోకరిల్లడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్, మోహన్ నాయక్, వీరన్న, రవీందర్, మల్లమ్మ,మాధవి తదితరులున్నారు.

# రోడ్డు భద్రతపై అవగహన కార్యక్రమాలు, కమిటీల ఏర్పాటు

**మాడుగులపల్లి, ఏప్రిల్ 13ప్రభాతవార్త**

సురక్షిత ప్రయాణానికి వాహన దారులు రహదారి నిబంధనలు కచ్చితంగా పాటించాలని,మాడుగులపల్లి సబ్ ఇన్స్పెక్టర్ క్రిష్ణయ్య అన్నారు. ప్రజా పాలన ప్రగతి పథం కార్యక్రమంలో భాగంగా సోమవారం మాడుగులపల్లి మండల కేంద్రం లో, సర్పంచ్ ఆరూరి నరేష్, మాజీ జెడ్ పి టీ సీ పుల్లెం ల సైదులు, ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా, మాడుగులపల్లి ఎస్ ఐ క్రిష్ణయ్య మాట్లాడుతూ, రోడ్డు భద్రత మనందరి బాధ్యత అని, వాహనాలు నడిపే టప్పుడు సెల్ ఫోన్ మాట్లాడకూడదన్నారు. సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. ఎక్కువ ప్రమాదాలు మద్యం సేవించి వాహనాలు నడపటం వలనే జరుగుతున్నాయని నివేదికలు తెలుపుతు న్నందున,మద్యం సేవించి



వాహనం నడపవద్దన్నారు. పరిమితవేగంతో ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ వాహనాలు నడపాలని, గ్రామాలలో మూల మలుపుల వద్ద, కంప చెట్లను తొలగించాలని,వీధి లైట్లు వెలిగేలా చూడాలని, పరిశుభ్రత పాటించాలని, గ్రామ ప్రజలకు ప్రమాదాలపై పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి అవగహన కల్పిస్తూ ఉండాలని మాట్లాడారు. కార్యక్రమంలో, ఎమ్మార్వో సరోజ పావని, ఉప సర్పంచ్ ఆర్ ఐ లు సత్య నారాయణ, శ్యామ్,పంచాయతీ సెక్రటరీ ఖాసీం, గ్రామ యువత, అంగన్వాడీ, ఆశా సిబ్బంది తదితరులున్నారు

# మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

**మాడుగులపల్లి, ఏప్రిల్ 13ప్రభాత వార్త**

సురక్షి ప్రయాణానికి నిబంధన లు తప్పనిసరి పాటించాలని పోలీసు శాఖ ఆధ్వర్యంలో, సోమవారం పాముల పాడు గ్రామ పంచాయతీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన గ్రామ సభ లో, రోడ్డు భద్రత పై సర్పంచ్ కునుకుంట్ల అంజయ్య, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో, రోడ్డు ప్రమాదాల నివారణకు, ఎప్పటికప్పుడు గ్రామస్థులకు అవగహన కార్యమాలు ఏర్పాటు చేయాలనీ, అందులో యువతను,రిటైర్డ్ ఉద్యోగులను, మహిళలను భాగస్వామ్యం చేయాలనీ, గ్రామాలలో ఉపయోగం లో పాత బావులను పుడ్చాలని,మూలమలుపుల వద్ద కంప చెట్లను తొలగించాలని, ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, హెల్మెట్ ధరించాలని, రోడ్ సేఫ్టీ కార్యక్రమం లో భాగంగా గ్రామ కమిటీలు ఏర్పాటు చేసి అవగహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమం లో, పంచాయతీ సెక్రటరీ అన్నపూర్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సబ్బు హరికృష్ణ రెడ్డి,వార్డు సభ్యులు, గ్రామ యువత తదితరులున్నారు






# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

ఇంటర్ బోర్డు ప్రకటించిన ఫలితాల్లో మిర్యాలగూడ మండలం పరిధిలోని తుంగపాడు ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఉత్తమ పలితాలు సాధించి సత్తా చాటారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీ లో పోలే వెన్నెల 446/470బీపీసీ లో ఎం.మనోహర్ 415/440, సీఈసీలో జి.మాధురి 378/500 సెకండ్ ఇయర్ ఎంపీసీలో పి.ప్రియ 971/1000, ఎన్.మహేష్ 970/1000బీపీసీలో డి.అఖిల 906/1000సీఈ సీ లో ఎస్.హర్షవర్ధన్ 704/1000, వి.ప్రసన్న 702/1000ఎం ఈ సీ లో ఎల్.ప్రీతి 739/1000, ఆర్.అంజలి 739/1000 లు అధిక మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఎల్.రంజిత సోమవారం పేర్కొన్నారు. ప్రతిభ చాటిన వారిని అధ్యాపక బృందం తల్లి దండ్రులు ప్రత్యేకంగా అభినందించారు.

## ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు

**మాడుగులపల్లి, ఏప్రిల్ 13ప్రభాతవార్త**



మాడుగులపల్లి మండల కేంద్రంలో శుభ ఫర్టిలిటి, సంతాన సాఫల్య కేంద్రం వ్యవస్థాపకురాలు డాక్టర్ స్రవంతి రెడ్డి ఆధ్వర్యంలో, మంగళవారం సంస్కృతి హాస్పిటల్ వద్ద, ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నందున, ఈ వైద్య శిభిరం లో, శుభ ఫర్టిలిటి, గైనకాలజస్ట్, స్రవంతి రెడ్డి, ప్రసూతి, స్త్రీల వైద్య నిపుణులు డాక్టర్ డి సంస్కృతి రెడ్డి పాల్గొన నున్నట్లు ఈ ఉచిత వైద్య శిభిరాన్ని,మహిళలు సద్వినియోగం చేసుకోవాలని,సంస్కృతి ఆసుపత్రి పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సంతోష్ రెడ్డి తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

**మాడుగులపల్లి, ఏప్రిల్ 13ప్రభాతవార్త**

మాడుగులపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో,మండలంలోని ఇందుగుల,కన్నెకల్, తోపు చర్ల,చెరువుపల్లి, మాడుగులపల్లి,ఆగమోత్కూర్, పాఠశాలల విద్యార్థులు సోమవారం తో ముగిశాయని, మొత్తం 152 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాసినట్లు పరీక్షల అబ్జర్వర్, ఎంఈఓ వెంకటమ్మ తెలిపారు.

## రోడ్ సేఫ్టీ పై గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమం

**మాడుగులపల్లి, ఏప్రిల్ 13ప్రభాత వార్త**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" కార్యక్రమం ను మండలంలోని చెరువుపల్లి, కొత్తగూడెం గ్రామాలలో , ఆయా గ్రామాల సర్పంచ్ లు, నాయకుల సమక్షంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు, రోడ్డు భద్రత గ్రామసభ ను, గ్రామాలలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు, ట్రాఫిక్ నియమాలను పాటించడం యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కల్పించడం జరిగింది. గ్రామసభల సందర్భంగా,రోడ్డుకు ఇరు పక్కనగల కంపచెట్ల తొలగింపు, గుంతల పూడ్చివేత, వీధి దీపాల ఏర్పాటు, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, హెల్మెట్స్ తప్పనిసరి గా ధరించాలని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తీర్మానాలను చేయడం జరిగిందని,గ్రామ సభల సందర్భంగా విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ లను కూడా ఏర్పాటు అవగాహన కల్పించాలని మాడుగులపల్లి ఏస్ ఐ క్రిష్ణయ్య తెలిపారు. కార్యక్రమం లో సర్పంచ్ జాన్ రెడ్డి, కొత్తగూడ బి ఆర్ ఏస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి పంచాయతీ సెక్రటరీలు,వార్డు సభ్యులు, గ్రామస్థులు తదితరులున్నారు

# ముగిసిన పదవ తరగతి పరీక్షలు

## ఉత్సాహంగా గృహాలకు తరలి వెళ్లిన విద్యార్థులు

**నేరేడుచర్ల ఏప్రిల్ 13 ప్రభాతవార్త** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన పదవ



తరగతి పరీక్షల లో భాగంగా నేరేడు చర్ల పట్టణంలో సోమవారం పరీక్షలు ముగియడంతో విద్యార్థిని విద్యార్థులు తమ సొంత గృహాలకు ఉత్సాహంగా తరలి వెళ్లారు, గత నెల 14 తేదీన ప్రారంభమైన ఈ పరీక్షలు గతంలో ఎన్నడూ లేని విధంగా సుమారు నెలరోజుల పాటు నిర్వహించారు, పరీక్షలు ముగియడంతో ప్రభుత్వవసతి గృహాలలో, ప్రైవేటు పాఠశాలలో ని వసతి గృహాలలో విద్యనుభ్యసిస్తున్న విద్యార్థులు ఉత్సాహంగా ఉల్లాసంగా తమ



గ్రామాలలోనిసొంత గృహాలకు తరలి వెళ్లారు, పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగియడంతో పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు పదవ తరగతి పరీక్షల నిర్వహణకు జిల్లా పరిషత్ పాఠశాలలో 190 మంది విద్యార్థులు, ప్రగతి ఇంగ్లీష్ మీడియంలో 180, శ్రీవాణి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 160, శ్రీచైతన్య పాఠశాలలో 146 మంది మొత్తం 676 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు, ఆయా పరీక్ష కేంద్రాల్లో చీఫ్ సూపర్డెంట్లు డిపార్ట్మెంటల్ అధికారులు ఇన్విలేజేటర్లు విద్యార్థులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ పరీక్షలు విజయవంతంగా పూర్తి చేశారు, పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ ఆధ్వర్యంలో శాంతిభద్రతలను పరిరక్షించారు

# సన్న బియ్యంతో పేదల ఆకలిని తీరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్



**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త** మన దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్టం లో కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్ని ప్రభుత్వ పాఠశా లలో కాలేజీల్లో హాస్టల్ తో పాటు పేద లందరికీ సన్న బియ్యం అందిస్తూ ఆకలి తీరుస్తూ చక్కటి భోజనం అందించడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మున్సిపాలిటీలోని 14,15వ వా ర్డుల పరిధిలో ఉన్న తిలక్ నగర్ ప్రభుత్వ పాఠశాలను, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు, మున్సి పల్ కమిషనర్ బి శ్రీనివాస్ లతో కలిసి ఆయన సోమవారం పరిశీ లించారు. అనంతరం విద్యార్థుల తో కలిసి సన్న బియ్యం ద్వారా తయారు చేసిన మధ్యాహ్న భోజ నంను విద్యార్థులతో కలిసి భుజిం చారు ఈ సందర్భంగా చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దేశ చరిత్రలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో పేదలకు, అన్ని వర్గాల పేద విద్యా ర్థులకు సన్నబియ్యం అందిస్తు ఎన్నో సంక్షేమ పథకాలతో నియోజ కవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. ప్రాథమిక పాఠశాల లో తరగతి గదుల నిర్మా ణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వార్డులలో నెలకొన్న సమ స్యలను దశల వారీగా పరిష్కరించి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాలలో చైర్మన్, వైస్ చైర్మన్ లతో పాటు కమిషనర్ ను పూలమాలలు శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ కార్యక్రమం లో వార్డుల కౌన్సిలర్లు నల్లగొండ సుజాత చంటి, దగ్గుపాటి కవిత బాబురావు, పులిచింతల వెంకట రెడ్డి,సులువ నాగల క్ష్మి చంద్రశేఖర్ చిట్టిపోతుల భద్రమ్మ, కోలా ఉదయభాను, చనగాని సైదు లు, చిన్నపొంగు సావిత్రమ్మ, ఉపా ధ్యాయులు రామతారక, షర్మిల, రా ము, మహేష్ గౌడ్, చిన్నం శ్రీనివాస రావు, రవి నాయక్ సైదులు నాయ క్, అశోక్, విజయ్, విద్యార్థులు, త ల్లిదండ్రులు పాల్గొన్నారు

# బదిలీ అయిన ప్రధానోపాధ్యాయుడికి ఘన సన్మానం



**నేరేడుచర్ల ఏప్రిల్ 13 ప్రభాతవార్త** నేరేడుచర్ల మున్సిపాలిటీలోని రామాపురం లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానో పాధ్యాయులుగా పనిచేసి బదిలీఅయిన ప్రధానోపాధ్యాయులు అనంత రెడ్డి ని సోమవారం పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులుగా ఆయన చేసిన సేవలను కొనియాడారుఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు మాధురి పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా ఏకాదశి అర్చనలు, అభిషేకములు

**మేళ్ళచెర్వు ఏప్రిల్, 13 ప్రభాతవార్త:** స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభూ శంభులింగేశ్వర స్వామివారి ఆలయములో వరూధినీ ఏకాదశి సోమవారం సంధర్భముగా మాహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు, బిల్వ అర్చనలు, హారతులు, అన్నప్రసాద వితరణ, విశేషఅర్చనలు, ఆరాధనలు వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీ గోదాభూనీళ సమేత శ్రీవేంకటేశ్వరస్వామి శ్రీనగరా కాలనీలో వేంచేసియున్న శ్రీదేవీభూదేవీ సమేత శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయాలలో శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, తులసీ అర్చనలు, సహస్రనామ కుంకు మార్చనలు, మంగళహారతులు, దైవనామస్మరణభజనలు, గుడిసేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నాగేళ్ళ శంభిరెడ్డి, పెళ్ళి లచ్చయ్య, కొంకపాక రాధాకృష్ణ మూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, భానుకిరణ్ శర్మ, సాయి మహేశ్ శర్మ, రంగబట్టరా చార్యులు, ప్రసాదాచార్యులు, మోహన కృష్ణ మాచార్యులు, నళ్ళాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చిట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత పై గ్రామ సభలు

**హుజూర్ నగర్ రూరల్, ఏప్రియల్ 13,ప్రభాతవార్త :**

తెలంగాణా ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలనప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్నీ గ్రామాల్లో పోలీసు శాఖ ఆద్వర్యంలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత, ప్రమాదాల నిర్మూలనా కార్య క్రమాలపై అవగాహన కల్పించారు. సోమవారం మండలంలోని బూరుగడ్డలో నిర్వహించిన గ్రామసభలో ఆర్డీవో వి.శ్రీనివాసులు, తహాసీల్దార్ బి.కవిత, ఎస్ ఐ బి.మోహన్ బాబు , సర్పంచ్ యరగాని రాధ నాగరాజు లు గ్రామస్తులకు రోడ్డు భద్రత పై అవగాహన కల్పించారు.ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించేటప్పుడు డ్రైవర్ తో పాటు వాహనంలో కూర్చున్న వారు కూడా సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, రోడ్డును దాటేటప్పుడు రెండు వైపులా చూసుకోవాలని , రోడ్డుకు ఎడమవైపున మాత్రమే నడవాలని, డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్ఫోన్ వాడరాదని, వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు.అదేవిధంగా శ్రీనివాసపురం గ్రామ సర్పంచ్ కట్టా శ్రీనివాసరావు ఆద్వర్యంలో గ్రామంలోని యుపియస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కుప్పాల రామమూర్తి విద్యార్థుల చేత రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ ప్రతిజ్ఞలో భాగంగా పెద్దలు రోడ్డు నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని, చిన్నపిల్లలు వాహనాలు నడపవద్దని గ్రామస్తులకు వివరించారు.విద్యార్థులు వారి అమ్మానాన్నలకు రోడ్డు భద్రతా నియమాలు తెలియజేయాలని ఈ సందర్భంగా హెచ్ ఏం కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గడ్డం నాగయ్య ,కార్యదర్శులు కుక్కడపు శ్రీకాంత్ ,పి.పద్మ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు, అంగన్వాడీ టీచర్లు ,మహిళా సంఘాల సభ్యులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# అంగన్వాడి సేవలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

## కౌన్సిలర్ తాళ్ల లావణ్య



**నేరేడుచర్ల ఏప్రిల్ 13 ప్రభాతవార్త** ప్రభుత్వంఅంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని 8వ వార్డు కౌన్సిలర్ తాళ్ల లావణ్య కోరారు సోమవారంపాత నేరేడుచర్లలోని ఎనిమిదవ వార్డు అంగన్వాడి కేంద్రంలో నిర్వహించినపోషణ పక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలని, ఆరోగ్యాన్ని పరి రక్షించుకోవాలని, ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు బాలింతలకు, మహిళలకు, విద్యార్థులకు అందజేస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకో వాలని కోరారు గర్భిణీ స్త్రీలు రక్తహీ నత రాకుండా ఆకుకూరలు, కూరగాయలు తో పాటు పప్పులు అధికంగా తీసుకున్నట్లయితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు .ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ యడవెల్లి పద్మ, అంగన్వాడి ఆయా వార్డు కమిటీ సభ్యులు మహిళలు అంగన్వాడి విద్యార్థులు, గర్భిణీస్త్రీలు, బాలింతలు,పాల్గొన్నారు.

# కోఆప్షన్ ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత నివ్వాలి

**నేరేడుచర్ల ఏప్రిల్ 13 ప్రభాతవార్త**



మున్సిపల్ కో ఆప్షన్ ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యత నివ్వాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయనాయుడు కోరారు. సోమవారం స్థానిక శ్రీకాంతాచారి భవన్ లో బీసీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం సీట్లు కేటాయిచాల్సి ఉండగా కేటాయించలేదన్నారు. కనీసం ముని్సల్ కో ఆప్షన్ ఎన్నికల్లోనైనా బీసీలకు గౌరవ ప్రదంగా సీట్లు కేటాయించాలని కోరారు. గత ఎన్నికల్లో బీసీలు గంపగుత్తుగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం ద్వారానే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విషయాన్ని గుర్తుంచుకోవాలని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్లో బీసీల అభివృద్ధి కొరకు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈసమావేశంలో బీసీ నాయకులు కొమ్రరాజు వెంకట్, జడ వెంకన్న, పరికె భరత్, దూళిపాళ రామకృష్ణ, నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# ఆలయం లో ఏకాదశి పూజలు

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 13, (ప్రభాత వార్త**

)యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం లో సోమవారం ఏకాదశి సందర్భంగా స్వామి అమ్మ వార్ల కు లక్ష పుష్పార్చనను ఆలయ అర్చకులు నిర్వహిం చారు. ఈ సందర్భం గా స్వామి అమ్మవార్లకు పంచా మృతాల తో అభిషేకించి పట్టు వస్త్రాలను ధరింపజేసి వివిధ రకాల పుష్పమాలికల తో శోభాయమానంగా అలంక రించిస్వామి అమ్మవార్లను ప్రత్యేక పీఠంపై అధిష్టింప జేశారు. అనంతరం స్వామి అమ్మవార్లకు నారసింహ, లక్ష్మి అష్టోత్తరాలను నిర్వహించా రు అనంతరం స్వామి అమ్మవార్ల ను ప్రత్యేకమైన సేవలో అధిష్టింప చేసి పంచ సూక్త పారాయణం చేశారు. మల్లె, మందారం, చంపక మల్లికా, గులాబీ, గన్నేరు, వంటి అనేక పుష్పాలతో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. సాయంత్రం వేళ



స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి మంగళ వాయిద్యాలతో భాజభజంత్రీలతో ఊరేగించారు. సేవ కు మంగళహారతుల తో స్వాగతం పలికారు.స్వామి అమ్మవార్ల ను ప్రధాన ఆలయం నందు అధిష్టింప జేసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కాండూరి వెంకట చార్యులు, సురేంద్రఆ చార్యులు, శ్రీధరచార్యులు, మాధవాచార్యులు, అధికారులు సురేందర్ రెడ్డి, చంద్ర మోళి, తదితరులు పాల్గొన్నారు.

### శివాలయంలో ఏకాదశ రుద్రాభిషేకం



యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థా నంలో ఆధీనంలోని శివాల యంలో సోమవారం సంద ర్భంగా స్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకాన్ని ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహిం చారు. సోమవారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని స్వామి వారికి ఉదయం రుద్రం, నమ కం, చమకం మహాన్యాస పూర్వకంగా స్వామి వారికి అభిషేకాన్ని పంచామృ తాలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి వివిధ రకాల పుష్ప మాలికల తో శోభాయమా నంగా అలం కారం చేసి భక్తులకు దర్శన భాగ్యాన్ని ప్రసాదించారు. అనంత రం భక్తులకు తీర్థప్రసా దాలను వినియోగించారు. ఈ ఆలయ పురో హితులు సత్యనారా యణ శర్మ నాగరాజు శర్మ, నరసిం హ మూర్తి శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# కోతుల సంతాన నియంత్రణ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి.

**రాజాపేట, ఏప్రిల్ 13 ప్రభాతవా**

అనేక కష్టాలు నష్టాలకు కారణమవుతున్న కోతుల సమస్య శాశ్వత పరిష్కారం కోసం ప్రత్యేక సంతాన నియంత్రణ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని ఆలేరు నియోజకవర్గ ప్రజల తరఫున రాజాపేట కు చెందిన సామాజికవేత్త మార్త జగదీశ్వర్ గుప్త సోమవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు వినతి పత్రం అందజేశారు. ప్రశంసతో కూడిన వినతి పత్రాన్ని ప్రత్యేకంగా లామినేషన్ చేసి ప్రజలు ప్రజాప్రతినిధులు రైతులతో కలిసి బీర్ల ఐలయ్యకు మార్త జగదీశ్వర్ వినతిపత్రం అందించి విన్నవించుకున్నారు. ప్రజల మనిషిగా, సహృదయునిగా ప్రజాసేవకునిగా బీర్ల ఐలయ్య



పేరు తెచ్చుకున్నాడని వినతి పత్రంలో ప్రశంసిస్తూ రోజురోజుకు పెరుగుతున్న కోతుల సంఖ్య బెడద ఇబ్బందుల శాశ్వత పరిష్కారం కోసం సంతాన నియంత్రణ ఆస్పత్రి ఏకైక మార్గమని ఆయన పత్రంలో పేర్కొన్నారు. అన్ని గ్రామాలలో ఎన్నికల ముందు సర్పంచులు ఇచ్చిన ఏకైక హామీ అయిన కోతుల బెడద నివారణ చేపడతామని పరిష్కారం దొరకక నూతన పాలకవర్గం అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. ఈ విషయంపై సానుకళంగా స్పందించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు జగదీశ్వర్ కృతజ్ఞతలు తెలిపి త్వరలోనే కోతుల శాశ్వత నివారణకు చర్యలు చేపట్టాలని విన్నవించుకున్నారు. సామాజిక సమస్య పట్ల జగదీశ్వర్ స్పందిస్తున్న తీరును బీర్ల ఐలయ్య ప్రత్యేకంగా ప్రశంసించి అభినందించారు. ఈ సందర్భంగా బీర్లను శాలువతో జగదీశ్వర్ సత్కరించారు.

# చల్లూరు అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలి

**రాజాపేట ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

చల్లూరు గుట్టల్లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా కొనసాగుతున్న మైనింగ్ దందాపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని చల్లూరు గుట్టల్లో 322 సర్వే నెంబర్లలో కొనసాగుతున్న అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. తాసి ల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఎలాంటి పర్యావరణ అనుమతులు లేకుండానే పకృతి సంపదని కొల్లగొడుతూ కోట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. రేయింబవళ్లు అక్రమ బ్లాస్టింగ్ పెద్ద ఎత్తున ఎగిసిపడుతున్న చప్పుళ్ళకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని గుప్పు గుప్పుమని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమ మైనింగ్ దందా వెనక ఇంత పెద్దోళ్ళు ఉన్న విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గతంలో కూడా చల్లూరు మల్బవాని చెరువులో అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలించి కోట్ల రూపాయల సొమ్ము చేసుకున్నారని, ఈ విషయంపై పలుమార్లు విన్నవించుకున్న పట్టించుకునే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ పై చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్టు హెచ్చరించారు. ఈ సమావేశంలో టిఆర్ఎస్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు



పల్లె సంతోష్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ సంధిల భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, జలసాధన సమితి కన్వీనర్ జస్వంత్, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకర్ల ఉపేందర్, మాజీ ప్రజాప్రతినిధుల ఫోరం జిల్లా అధ్యక్షులు బొంగోని ఉప్పలయ్య, మాజీ సర్పంచి నాగిర్తి గోపాల్ రెడ్డి, ఎమ్మా భాస్కర్, గోపగాని యాదగిరి గౌడ్,జూకంటి జానకి రాములు, తుంగ అక్షయ్ కుమార్, వేణు, సతీష్, రాజిరెడ్డి, అశోక్ రెడ్డి, భరత్, ప్రశాంత్, నర్సి రెడ్డి, పంబ కర్ణాకర్ పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**మోటకొండూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**

రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఆయన సోమవారం మండల కేంద్రంలో వంగపల్లి పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమర్థవం తంగా పనిచే యాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో పారదర్శకంగా ధాన్యం కొనుగోలు నిర్వహించడం తోపాటు,రైతులకు అవస రమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు,విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను కూడా వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు.దళారులు రైతులను మోసం చేయకుండా కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో డబ్బులు త్వరితగ తిన జమ అయ్యేలా చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎల్లప్పు డూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్ర మంలో సబ్ రిజిస్టర్ తహసిల్దార్ రాజేంద్రప్ర సాద్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కొంతం



మోహన్ రెడ్డి, సర్పంచులు పచ్చిమట్ల జయమ్మ మదార్ గౌడ్,ప్రదీప్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గంగాపురం మల్లేష్,మహి ళా మండల అధ్యక్షురాలు బోయినిరుఘూన్నీ,ఉపసర్పచ్ వంగాల నికిత మహేందర్ గౌడ్ ,వార్డు సభ్యులు,రైతులు, పి ఎ సి ఎస్ సిబ్బంది నల్ల భద్రారెడ్డి, శ్రీనివాస్, హమాలీలు,తదితరులు పాల్గొన్నారు.




## భర్త ఇంటి ముందు భార్య బైఠాయింపు .



**బచ్చన్నపేట: ( ప్రభాతవార్త ):**

తనకు న్యాయం చేయాలని కోరుతూ ఓ భార్య భర్త ఇంటి ముందు బైఠాయించిన ఘటన మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం. రాజపేట మండలం జాల గ్రామానికి చెందిన కాకల్ల కనకయ్య, వెంకటమ్మల కుమార్తె సౌమ్యకు, నాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కన్నె యాదయ్య, మల్లమ్మల రెండో కుమారుడు శివతో 2021లో ఘనంగా వివాహం జరిపారు. పెళ్లి సమయంలో పెద్దల సమక్షంలో సంప్రదాయబద్ధంగా రూ. 2.50 లక్షల నగదు, ఆరు తులాల బంగారం కట్న కానుకలుగా అందజేశారు.

**నాలుగేళ్లుగా వేధింపులు**

వివాహం జరిగిన మొదటి ఏడాది వీరి సంసారం సాఫీగానే సాగింది. అయితే, గత నాలుగు సంవత్సరాలుగా భర్త శివ తనను ఇంటికి తీసుకువెళ్లకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడని సౌమ్య ఆవేదన వ్యక్తం చేశారు. భర్త మరియు బావ వైఖరితో విసిగిపోయిన బాధితురాలు, చివరకు న్యాయం కోసం భర్త ఇంటి ముందే మోన పోరాటానికి దిగారు.

నాకు న్యాయం జరిగే వరకు ఈ ఇంటి ముందు నుండి కదిలేది లేదు అని సౌమ్య స్పష్టం చేశారు. ఈ విషయమై ఇప్పటికే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. అధికారులు స్పందించి తనకు తన భర్తతో కలిపి జీవించేలా న్యాయం చేయాలని ఆమె కోరుతున్నారు. ఈ క్రమంలో ఆమెకు మద్దతుగా జాల గ్రామస్తులు మరియు నాగిరెడ్డిపల్లి ప్రజలు భారీ సంఖ్యలో మద్దతు తెలిపారు...

రాజాపేట లో నగర సంకీర్తన....

రాజాపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని సోమవారం రాజపేట మండలంలో నగర సంకీర్తన ప్రత్యేక పూజలు జరిగాయి. రాజాపేట మండలంలోని రాజాపేట, రఘునాథపురం, చల్లూరు, కల్వపల్లి, రేణికుంట గ్రామాల్లో ఏకాదశి పూజలు జరిగాయి. ఉదయం సాంప్రదాయ దుస్తులతో హరే రామ నామ జపంతో నగర సంకీర్తన చేశారు. మర్కుకుక్ శ్రీ భవానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసుపల్లి శ్రీధర శర్మ ఆధ్వర్యంలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరం నుండి ప్రధాన వీధుల గుండా పలు ఆలయాలను దర్శించుకుంటూ సంకీర్తన నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు చేయగా, భావానంద అష్టకం సామూహికంగా చేశారు. తీర్థ ప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో జై శ్రీమన్నారాయణ భక్త బృందం అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పెంట రజిత, పుష్పలత, బోగ లత, చామకూర రజిత, నాల్ల పద్మ , నాళ్ల శేఖర్, గౌటే బాలరాజు, కూనూరు బిక్షపతి, ఉప్పల రమేష్ తదితరులు ఉన్నారు. త్రి శత సార్ధ హరే రామ నామ జప యజ్ఞం లో భాగస్వాములయ్యారు.

## రాక్స్ యూత్ సాయం

**రాజాపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

రాజపేటకు చెందిన దూస దేవేంద్ర మరణించగా కుటుంబానికి సోమవారం రాక్స్ యూత్ సభ్యులు 11 వేల రూపాయల ఆర్థిక సాయం అందించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## రేషన్ షాప్ ప్రారంభించిన తహసిల్దార్

**రాజాపేట ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

రాజాపేట మండలం కొత్తజాల గ్రామంలో నూతన రేషన్ షాప్ సబ్ సెంటర్ ను తహసిల్దార్ వల్లపు ప్రదీప్ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఠాకూర్ లావణ్య ధర్మేందర్ సింగ్ , ఆర్ ఐ నర్సిములు , రేషన్ డీలర్ విజయ బాయ్, ఉప సర్పంచ్ ఠాకూర్ ధన్ రాజ్ సింగ్, వార్డు సభ్యులు మొగిలి యాకయ్య, కాకాల్ల భాగ్య ఐలయ్య, మొగిలి చంద్రయ్య, కాయతి వందన వెంకటరెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం

తిరుమలగిరి ఏప్రిల్ 13 ప్రభాతవార్త.

99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు వెలిశాల గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ సర్పంచ్ కుంభం మంజుల అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి సూర్యాపేట ఆర్డీవో ఆర్.వేణుమాధవ రావు హాజరై ఆయన మాట్లాడుతూ మూడు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు కారులో ప్రయాణించేటప్పుడు ప్రతి వ్యక్తి సీటు బెల్టు పెట్టుకోవాలని ఆయన సూచించారు రోడ్డు భద్రత నియమా నియమాలు పాటిస్తే యాక్సిడెంట్లు తగ్గించవచ్చని ఆయన చెప్పారు ఎవరైనా అజాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తే ప్రాణ నష్టం తప్పదని వారు చెప్పారు డ్రైవింగ్ చేసే



నియమాలు పాటించి వాహనాలు నడపాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో నాగారం సిఐ డి. నాగేశ్వరరావు తిరుమలగిరి తాసిల్దార్ బాశెట్టి హరిప్రసాద్ ఆ గ్రామ కార్యదర్శి భీంజా, గ్రామ జీపిఓ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామ అధికారులు , పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## బాటసారుల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు

.సూర్యాపేట, ఏప్రిల్ 13 (ప్రభాత వార్త)

:వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని బాటసారుల దాహార్తిని తీర్చేందుకు సుధాకర్ గ్రూప్ అఫ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయం అనిమున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 48వ వార్డు కూరగాయల మార్కెట్ వద్ద సుధాకర్ గ్రూప్ అఫ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,సూర్యాపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాలను మున్సిపల్ చైర్పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, మున్సిపల్ కమిషనర్ సిహెచ్. హనుమంత రెడ్డి,సుధాకర్ ప్రోడక్ట్స్ అఫ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ మీలా మహదేవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎండలు రోజురోజుకు తీవ్రతరమవుతున్న నేపథ్యంలో జిల్లా కేంద్రానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతి సంవత్సరం చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వడదెబ్బ, డిహైడ్రేషన్ వంటి సమస్యలు రాకుండా



ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వేసవి కాలంలో స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, కౌన్సిలర్లు కొనతం రాజేష్, వెలుగు వెంకన్న, మున్సిపల్ ఈఈ కిరణ్, డీఈ సత్యారావు, జూనియర్ అసిస్టెంట్ ఎస్ఎస్ఆర్ ప్రసాద్, పివిసి శర్మ, కోడి శివ తదితరులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు చేరని ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు

.సూర్యాపేట, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):

పేదల సొంతింటి కలను నిజం చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో లోపాలు బయటపడుతున్నాయి. ముఖ్యంగా ఎల్3 లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన బిల్లులు అందకపోవడంతో వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సూర్యాపేట జిల్లా సభ్యుడు గోపగాని రవికుమార్ తెలిపారు. ప్రభుత్వం ఆర్సీసీ ఇళ్లలో అద్దెకు ఉంటున్న ఎల్ 3 లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేస్తామని ప్రకటించి దాదాపు నాలుగు నెలలు గడిచినా, క్షేత్రస్థాయిలో మాత్రం ఒక్క రూపాయి కూడా జమ కాలేదని ఆయన ఆరోపించారు.ఈ నేపథ్యంలో జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పూర్తి వివరాలు ఇవ్వాలని సమాచార హక్కు చట్టం కింద సోమవారం దరఖాస్తు సమర్పించినట్లు తెలిపారు.ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం బిల్లులు ఇస్తుందని నమ్మి పేదలు తమ పాత ఇళ్లను కూల్చి కొత్త ఇళ్ల నిర్మాణం ప్రారంభించారని, కానీ బిల్లులు రాకపోవడంతో నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. దీంతో ఒకవైపు పాత ఇల్లు లేకుండా, మరోవైపు కొత్త ఇల్లు పూర్తికాక లబ్ధిదారులు రెండు విధాలుగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.ఆత్మకూరు (ఎస్) మండలం బొప్పారం



గ్రామానికి చెందిన ఎల్3 లబ్ధిదారులు ఎర్ర జ్యోతి, గోపగాని శ్రీవిద్యలు గత నాలుగు నెలలుగా బిల్లులు అందకపోవడంతో వారి ఇళ్ల నిర్మాణం బేస్మెంట్, రూఫ్ స్థాయిల్లోనే నిలిచిపోయినట్లు వివరించారు.ఈ విషయంపై పలుమార్లు హౌసింగ్ శాఖ అధికారులను ప్రశ్నించినప్పటికీ, వారు తమ పరిధిలోని పనులు పూర్తి చేసి, లబ్ధిదారుల వివరాలను కలెక్టర్ ఆమోదంతో స్టేట్ హౌసింగ్ బోర్డుకు పంపించామని, తుది నిర్ణయం హైదరాబాద్‌లోని ఎండీ స్థాయిలోనే తీసుకుంటారని చెప్పినట్లు రవికుమార్ తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బిల్లుల విడుదలపై స్పష్టత ఇచ్చి, లబ్ధిదారులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు

# మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

తుంగతుర్తి. ఏప్రిల్ 13. (ప్రభాతవార్త):



సమాన హక్కులు, ఆర్థిక స్వావలంబన, సామాజిక గౌరవం కల్పించాలనే లక్ష ్యంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 5 మండలాలకు సంబంధించి 265 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.2,65,30,740 కోట్ల విలువగల కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ తో కలిసి ఎమ్మెల్యే సామెల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి తమ ఆడపడుచు పెళ్లి చేసి ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం కల్యాణ లక్ష్మి ్మ షాదీ ముబారక్ పథకం పేరుతో వారికి అండగా ఉంటుందని పేర్కొన్నారు. తెలంగాణలో మహిళల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 కే గ్యాస్ సిలిండర్ వంటి సౌకర్యాలు మహిళల జీవన ప్రమాణాల్ని మార్చేస్తున్నాయని తెలిపారు.2026 బడ్జెట్లో మహిళా సంక్షేమానికి ప్రాధాన్యమించిన ప్రజా ప్రభుత్వం ఈ పథకాలను మరింత విస్తృతం చేస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక సాయంతో పాటు స్కిల్ డెవలప్మెంట్ ఉపాధి అవకాశాలను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ లక్ష ్యం అని తెలిపారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో,తుంగతుర్తి గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, సింగల్ విండో మాజీ చైర్మన్ గుడిపాటి సైదులు, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఐదు మండలాల తహసిల్దార్ లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, అన్ని గ్రామాల సర్పంచులు,రెవెన్యూ సిబ్బంది, , పచ్చిపాల సుమతి,దాయం ఝాన్సీ రాజి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, వివిధ మండలాల నుండి వచ్చిన నాయకులు, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త



## రోడ్డు భద్రతపై మున్సిపాలిటీలో అవగాహన కార్యక్రమం

తిరుమలగిరి ఏప్రిల్ 13 ప్రభాతవార్త.



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపాలిటీ సిబ్బంది మరియు మున్సిపల్ కౌన్సిలర్లతో రోడ్డు భద్రతపై అరైవ్అలైవ్ రోడ్డు భద్రత ఉద్యమం రవాణా దారుల భద్రత రోడ్డు ప్రమాదాల నిర్మూలన పై అవగాహన కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సంకేపల్లి రఘునందన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమానికి సూర్యాపేట ఆర్డీవో ఆర్.వేణుమాధవ రావు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ మూడు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరు వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారుభద్రత వారోత్సవాలపై డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో నాగారం సిఐ డి. నాగేశ్వరరావు తిరుమలగిరి తాసిల్దార్ బాశెట్టి హరిప్రసాద్ మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు ఎస్సై వెంకట్ రెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల శ్రీనివాస్ తిరుమణి యాదగిరి కన్నెపిల్ల మల్లయ్య కేసిడి వెంకటరెడ్డి పత్తేపురం త్రిశూల్ జక్కుల రమేష్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### వార్త కథనానికి స్పందన.

## నోటీసులు జారీ చేసిన అధికారులు

.నూతనకల్..ఏప్రిల్ 13 ప్రభాతవార్త.



.మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మురుగునీరు నిల్వ ఉండడం పై ఈనెల10 తేదీన పాఠశాల ప్రాంగణంలోకి మురుగు నీరు అనే కథనంపై వార్తాపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించిన అధికారులు సోమవారం అక్రమ డ్రైనేజీతో పాఠశాల ప్రాంగణంలోకి డ్రైనేజీ నీరు వదిలిన వారిపై నోటీసులు ఇవ్వడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి శర్మ తెలిపారు. ఒక్కరోజు గడువులోపు డ్రైనేజీ పైపులైను మూసివేయకపోతే వారి పైన శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ భూములలో అనుమతులు లేకుండా ఎలాంటి పైపులైన్లు వేసిన వారి పైన కూడా శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఘనంగా జల మహోత్సవ ర్యాలీ

నూతనకల్ ఏప్రిల్ 13. (ప్రభాతవార్త):

.మండల పరిధిలోని అలుగునూరు గ్రామంలో జలజీవన్ మిషన్ వారి ఆధ్వర్యంలో సోమవారం జల మహోత్సవం,రోడ్డు భద్రతల పై గ్రామసభ నిర్వహించి పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాస నరేందర్ యాదవ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని,రోడ్డు నియమాలను పాటిస్తూ సురక్షి త ప్రయాణం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ డిఈ రమేష్, ఏఈలు అశోక్,ఉదయ్ కుమార్ ఉప సర్పంచ్ గోరంట్ల వెంకన్న, వార్డు మెంబర్లు వెంకటరత్నం, కొండలు ఉప్పలమ్మ,రేస్ విజయ్, వనం నాగరాజ్,సోమలింగం, పంచాయతీ కార్యదర్శి రమేష్, సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నాగారం సీఐ నాగేశ్వరావు ఆధ్వర్యంలో గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీలు

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 13 (ప్రభాత వార్త)**

:ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అర్వపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. నాగారం సీఐ నాగేశ్వరావు ఆధ్వర్యంలో జాజిరెడ్డిగూడెం, కుంచమర్తి, కాసర్లపాడు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేశారు. వాహనదారులు పాటించాల్సిన నియమాలు, జాగ్రత్తలపై ప్రజలను చైతన్యవంతం చేశారు. ప్రమాదకర రోడ్డు ప్రాంతాలను గుర్తించి సరిదిద్దేందుకు కమిటీలు ప్రణాళికలు రూపొందించాయి. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు



అవగాహన అత్యవసరమని తెలిపారు. హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు ప్రమాద రహిత గ్రామాల నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సైదులు, పోలీస్ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు

## ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేవారు హెల్మెట్ ధరించాలి

**నూతనకల్ ...ఏప్రిల్ 13 ప్రభాత వార్త.**




.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల పోలీస్ స్టేషన్ పరిధి నూతనకల్, ఎర్ర పహాడ్ గ్రామాలలో రోడ్డు భద్రత పై గ్రామ సభ ఏర్పాటు చేసి ఖీఅర్రైవ్ అలైవ్ ,డ్రగ్స్ నివారణ పై అవగాహన సదస్సు ఘనంగా ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు హాజరై రోడ్డు భద్రత గురించి జిల్లా ఎస్పీ ఆదేశమేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో రోడ్డు భద్రత, గ్రామసభలు నిర్వహించామని గ్రామాలలో గ్రామ పరిపాలన అధికారులు గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు మహిళలు ప్రభుత్వ ఉద్యోగులతో కలిపి రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేశామని తెలిపారు.ప్రతి ప్రయానికుడు సురక్షి తంగా గమ్యం చేరడమే లక్ష్యంగా పోలీస్ శాఖ రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కల్పిస్తుందని రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారణ కోసమే మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గ్రామ రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేశామని,ఈ రోడ్డు భద్రత కమిటీల ద్వారా ప్రజలను పౌరులను రోడ్డు భద్రతా నియమాల పట్ల చైతన్యవంతం చేస్తామని సూచించారు. జిల్లా ఎస్పీ నర్సింహ ఆదేశాల మేరకు రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ పై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు.నేటి యువత బైకులపై నియంత్రణ లేకుండా అతివేగంగా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని ఎదుటివారిని కూడా ప్రమాదాల బారిన పడేస్తున్నారని ఈ రోడ్డు ప్రమాదాల వల్ల ప్రజలు అర్ధాంతరంగా ప్రాణాలు కోల్పోతున్నారని కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని సూచించారు..ఇదే క్రమంలో చుట్టుపక్కల ఉన్న ప్రధాన రహదారుల మీద చెట్ల కొమ్మలు భారీగా పెరిగి ఉండడంతో వాటిని దగ్గర ఉండి క్లియర్ చేయటం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాసరావు ఎంపీడీవో సునీత ఎస్సై నాగరాజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ బొడ్డుపల్లి అంజయ్య ఆర్ ఐ ఆశా కార్యకర్తలు అంగన్వాడి టీచర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## అన్నదాతలు దళారులను నమ్మి మోసపోవద్దు

**ి మోతె, ఏప్రిల్ 13 ప్రభాత వార్త..**



అన్నదాతలు దళారులను నమ్మి మోసపోవద్దని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీసర సంతోష్ రెడ్డి సూచించారు. సోమవారం మండలంలోని రావికుంట తండా, నేరేడువాయి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల మేలు కోసమే రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం విక్రయించి ప్రభుత్వ నిర్ణయించిన కనీస మద్దతు ధరను పొందాలని సూచించారుఈ కార్యక్రమంలో సీఈఓ ఉపేందర్, ఆయా గ్రామాల సర్పంచులు , మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య గౌడ్, ముప్పాని శ్రీధర్ రెడ్డి, లచ్చు, రైతులు పాల్గొన్నారు

## క్షేమంగా ఇంటికి చేరడమే 'అరైవ్ అలైవ్' లక్ష్యం

**మోతె, ఏప్రిల్ 13 ప్రభాతవార్త.**



.క్షేమంగా ఇంటికి చేరడమే 'అరైవ్ అలైవ్' కార్యక్రమ ప్రధాన లక్ష్యమని అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో"ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా ఏర్పాటు చేసిన 'అరైవ్ అలైవ్' మరియు డ్రగ్స్ నివారణ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.ప్రతి ప్రయాణికుడు సురక్షి తంగా తన గమ్యానికి చేరుకోవడమే పోలీస్ శాఖ లక్ష్యమని పేర్కొన్నారు. రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, వాటిని కచ్చితంగా పాటించాలని సూచించారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.రోడ్డు భద్రత కమిటీల ద్వారా పౌరుల్లో చైతన్యం తీసుకువస్తున్నామని, ట్రాఫిక్ నియమాల పాటింపు ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్యామ్ సుందర్, తహసిల్దార్ వెంకన్న, ఎస్సై అజయ్ కుమార్, సర్పంచ్ అనురాధ, ఉప సర్పంచ్ బొక్క ఉపేందర్ రెడ్డి , పంచాయతీ కార్యదర్శి రవీందర్ , గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

**నిడమనూరు ప్రభాతవార్త ఏప్రిల్ 13**

మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలోని లింగమంతుల దేవాలయ ప్రాంగణంలో ఐకెపి ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తేవాలని గిట్టుబాటు ధర వచ్చే విధంగా ధాన్యము కొనుగోలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఐ త గోని మధు, బంటు వారి గూడెం సర్పంచ్ గుండెబోయిన పూజా రాజు, కాంగ్రెస్ పార్టీ డెలికేట్ మెంబర్ ముంగి శివ మారయ్య, నాయకులు మెరుగు శ్రీనివాస్ మొలక, శ్రీనివాస్ రెడ్డి, జువాజీ వెంకటేశ్వర్లు చంద్రశేఖర్ రెడ్డి , ఏపిఎం నరహరి, సైదులు సిసి, పవన్, సంఘం అధ్యక్షురాలు పెద్ద మాము స్వప్న,దాసరి జానమ్మ బరపటి ముత్తమ్మ, లేదాని సుకన్య,మాతంగి , పవన్ కళ్యాణ్, పేర్ల ముత్తమ్మ, వెంకటమ్మ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు






## ఇంటర్ ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



**నాగారం ఏప్రిల్ 13ప్రభాత వార్త.**

మండల పరిధిలోని పసునూరు గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్ విద్యార్థులు ఆదివారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో గుగులోత్ నవీన్ 938 బైపీసీ సెకండియర్ మల్లెపాక శృతి 965 సీఈసీ గ్రూపులో మాతంగి సుచిత్ర 730 ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ గ్రూపులో డి సాత్విక్ 462 బైపీసీ గ్రూపులో మద్దికుంట లక్షి త 440 సీఈసీ గ్రూపులో సాహిత్య 483 అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని వారందరికీ అభినందనలు తెలిపారు విద్యార్థులందరూ భవిష్యత్తులో ఉన్నత విద్యలు చదివి తల్లిదండ్రులకు గురువులకు మంచి పేరు తేవాలని సూచించారు.

## కోదూరు, తిమ్మాపురం, జాజిరెడ్డిగూడెం ఐకేపీ కేంద్రాలను ప్రారంభించిన అధికారులు

**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):**



మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం సెర్ప్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. తిమ్మాపురం గ్రామంలో తహసీల్దార్ శ్రీకాంత్, జాజిరెడ్డిగూడెం, కోదూరు గ్రామాల్లో ఏపీఎం రాంబాబు ఆయా గ్రామాల సర్పంచ్లతో కలిసి కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, ఎండలను దృష్టిలో పెట్టుకొని తాగునీరు వంటి సౌకర్యాలు కల్పించాలని తహసీల్దార్ సూచించారు. కొనుగోలు తూకలు పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.సర్పంచులు సమైక్య సంఘ సభ్యులకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదూరు సర్పంచ్ వల్లపు అవిలమ్మ, తిమ్మాపురం సర్పంచ్ బొడ్డు ఇందిరరామరాజు, జాజిరెడ్డిగూడెం సర్పంచ్ బింగి కృష్ణమూర్తి, సెర్ప్ సీసీలు యాదగిరి, నాగార్జున, సమైక్య సంఘ చైర్మన్ బొడ్డు స్వప్న, సభ్యులు గంట చంద్రకళ, సరళ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ శ్రీనివాస్, శిగ నసీర్, వల్లపు సంపత్, ఖాజా, రాజు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా నరసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి. ఏప్రిల్ 13 ప్రభాతవార్త:



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మీ సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు.స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్,ఆలయ కార్యనిర్వహణ అధికారి జ్యోతి, అర్చకులు పద్మనాభ చార్యులు,రామాచార్యులు,లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు,ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాహనదారులు హెల్మెట్ ధరించాలి

హెల్మెట్ లేకుంటే కార్యాలయంలోకి ప్రవేశం లేదు

తాసిల్దార్ ప్రవంతి



**గరిడేపల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని గరిడేపల్లి మండల తహసిల్దార్ ప్రవంతి కోరారు. రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమంలో సోమవారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల మండలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వాడటం ద్వారా కలిగే ప్రయోజనాలను ఆమె వివరించారు. ఇటీవల జరిగిన ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులు ఎక్కువ ప్రమాదాలకు గురయ్యారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రమాదాల ను నివారించడంలో సంబంధిత అధికారులతో పాటు ప్రజలు కూడా భాగస్వామ్యులు కావాలని సూచించారు. ఇకనుంచి రెవెన్యూ కార్యాలయానికి ద్విచక్ర వాహనంపై వచ్చే వారందరూ హెల్మెట్ తప్పనిసరి ధరించాలని, హెల్మెట్ లేకుంటే కార్యాలయానికి వచ్చేవారికి లోపలికి అనుమతి ఉండదని ఆమె తెలిపారు. హెల్మెట్ వాడే నిబంధన పాటించని వారికి ప్రభుత్వ సేవలు కూడా అందించబడమని ఆమె హెచ్చరించారు. ప్రజల్లో రోడ్డు భద్రత, ప్రమాదాలను నివారించడం పై అవగాహన పెంపొందించడమే లక్ష్యమని ఆమె తెలిపారు. చిన్న నిర్లక్ష్యం ప్రాణాల మీదికి తెస్తుందని, ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తన వెనుక తన కుటుంబం ఉందన్న విషయాన్ని గుర్తుంచుకొని బాధ్యతగా హెల్మెట్ ధరించి క్షేమంగా తన ఇంటికి చేరాలని ఆమె ఆకాంక్షించారు. కార్యక్రమంలో గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్, గ్రామ సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు తో పాటు అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధి హామీ సిబ్బంది, ఏఎన్ఎంలు, వివో ఏలు, ఆశా కార్యకర్తలు, పోలీస్ సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఘనత

– ఇంటర్ పరీక్షల్లో విద్యార్థుల అద్భుత ప్రతిభ

**నార్కట్ పల్లి ప్రభాతవార్త ఏప్రిల్ 13** నార్కెట్‌పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విశేష ఫలితాలు సాధించారు. కళాశాల విద్యార్థుల ప్రతిభకు ఇది నిదర్శనమని ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో బి. రాకేష్ 968 మార్కులు సాధించి ప్రతిభ చాటగా, పి. శ్రీమాన్ 967, పి. సాయి నిఖిల్ 963 మార్కులతో మంచి ఫలితాలు సాధించారు. బైపీసీ విభాగంలో సిగా బన్నీ 883, జి. భావని 863 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో పి. నరేష్ 470కి 464 మార్కులు, యు. నితీష్ 462, కె. అక్షయ్ కుమార్ 461 మార్కులు సాధించారు. బైపీసీ విభాగంలో జి. నిషిక రెడ్డి 440కి 392, కె. భాను ప్రకాశ్ 348 మార్కులు సాధించారు. ఈ విజయాలపై కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. కృషి, పట్టుదలతో చదివితే ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు కూడా అగ్రస్థానంలో నిలవగలరని ఈ ఫలితాలు నిరూపించాయని పేర్కొన్నారు.

# మహిళా బిల్లు మహిళల గౌరవానికి ఆత్మగౌరవానికి ప్రతీక

### బిజెపి జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీలతా రెడ్డి



**నేరేడుచర్ల ఏప్రియల్ 13 ప్రభాతవార్త** దశాబ్దాలుగా అపరిష్కృతంగా పెండింగ్‌లో ఉన్న మహిళల ప్రాతినిధ్యం అంశాన్ని సాకారం చేస్తూ, పార్లమెంట్ శాసనసభల లో మహిళలకు తగిన ప్రాతినిధ్యం కల్పించేందుకు పార్లమెంట్ లో ప్రవేశపెట్టనున్న మహిళా బిల్లు మహిళల గౌరవానికి ఆత్మగౌరవానికి ప్రతీక అని సూర్యాపేట జిల్లా బిజెపి అధ్యక్షురాలు చల్లా శ్రీలత రెడ్డి సోమవారం అన్నారు, బిజెపి పార్టీ నిజమైన సామాజిక న్యాయాన్ని అమలు చేస్తోందన్నారు.దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దూర దృష్టి కలిగిన నాయకుడని కొనియాడారు.నారీ శక్తి వందన్ అధినియం దశాబ్దాల సుదీర్ఘ నిరీక్షణ ఫలమే మహిళా బిల్లు సాకారమని, మహిళా బిల్లు దేశ రాజకీయ చరిత్రలో ఒక విప్లవాత్మకమైన చారిత్రాత్మక నిర్ణయం అని పేర్కొన్నారు,చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచుతూ నవభారత నిర్మాణంలో నారీ శక్తిగా నిలబెడుతున్న అద్భుతమైన ఘట్టమని ప్రశంసించారు. చట్టసభల్లో మహిళల వాటా ప్రస్తుతమున్న సుమారు 14 శాతం నుంచి ఏకంగా 33 శాతానికి ప్రాతినిధ్యం పెరుగుతుందన్నారు. ఇతర పార్టీలకు మహిళల అభివృద్ధి మాటల్లో మాత్రమే ఉన్నప్పటికీ, మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్యాచరణతో చూపించిందన్నారు. మహిళల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశవ్యాప్తంగా విపరీతమైన మార్పును తీసుకొచ్చాయని అన్నారు.బేటీ బచావో, బేటీ పడావో తో బాలికల భద్రత, విద్యకు ప్రాధాన్యత, ఉజ్వల యోజన తో పేద మహిళల గృహాల్లో ఆరోగ్యకరమైన జీవనానికి గ్యాస్ కనెక్షన్లు, ముద్రా యోజనతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు, సుకన్య సమృద్ధి యోజనతో బాలికల భవిష్యత్తు కోసం బలమైన ఆర్థిక భద్రత, జన్ ధన్ యోజనతో మహిళల ఆర్థిక స్వావలంబనకు బాటలు వేయడం జరిగిందన్నారు. మహిళల అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు

## తప్పుడు ధ్రువపత్రాలతో గెలిచిన కౌన్సిలర్ల పై చర్యలు తీసుకోవాలి





**హుజూర్ నగర్ టౌన్, ఏప్రిల్ 13, ప్రభాత వార్త :**
తప్పుడు ధ్రువ పత్రాలు సమర్పించి ఎన్నికల్లో గెలిచిన 3 వ వార్డ్ కౌన్సిలర్ సులువ నాగలక్ష్మి, 25 వ వార్డు కౌన్సిలర్ కోతి సంపత్ రెడ్డి లపై చర్యలు తీసుకోవాలని 3 వ వార్డుకు చెందిన దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి, 25 వార్డులో పోటీ చేసిన దుగ్యాల నరేష్ లు వేరువేరు గా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా 3 వార్డుకు చెందిన ఫిర్యాదు దారు దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మూడవ వార్డు నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన సులువ నాగలక్ష్మి తన పేరు మీద లేని ఇంటిని తన ఆస్తిగా చూపారని,ఈ ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన సులువ నాగల క్ష్మికి ప్రతిపాదకుడిగా సంతకం చేసిన కోతి లింగారెడ్డి తనకు లేని ఇంటిని తన ఇంటిగా త ప్పుడు నో డ్యూస్ పత్రాలతో తో పేర్కొన్నారని ఆరోపించా రు. ఇదే ఇంటిని 25 వ వార్డ్ కౌన్సిలర్ గా పోటీ చేసి గెలిచి న కోతి సంపత్ రెడ్డి ఈ ఇంటి కి యజమాని తానేనని తన అఫిడవిట్లో పేర్కొన్నారని ఆరోపించారు. ఇలా తప్పుడు సమాచారంతో మున్సిపల్ చట్టాలను, నిబంధనలను ఉల్లంఘించి ఏకగ్రీవంగా గెలిచిన సులువ నాగలక్ష్మి ను కౌన్సిలర్ పదవి నుంచి తొల గించాలని జిల్లా కోర్టు లో ఆధారాలతో ఈ ఓ పి /2026 కేసు వేయడం జరిగిందని తెలి పారు. అలాగే 25 వార్డు నుంచి పోటీ చేసి ఓడిన మరో ఫిర్యాదుదారు దుగ్యాల నరేష్ మాట్లాడుతూ 25 వ వార్డులో గెలిచిన కోతిసంపత్ రెడ్డి తప్పుడు ధృవపత్రాలతో మున్సిపాలిటీ చట్టాలను ఉల్లంఘించి గెలిచారని ఆరోపించాడు. నామినేషన్ పత్రం పూర్తిగా నింపకుండా వాస్తవాలను దాచి పెట్టాడని, గుండా సైదిరెడ్డి అనే వ్యక్తి పేరు తో ఉన్న 18319/30 నెంబర్ గల ఇంటిని తన ఇల్లుగా పేర్కొని 31 మార్చి 2026 వరకు ఇంటి పన్ను చెల్లించకుండానే పూర్తిగా చెల్లించాలని తప్పుడు ధృవపత్రాలు తో నో డ్యూ సర్టిఫికెట్ సమర్పించడం జరిగిందని ఆరోపించాడు. ఒకే ఇంటిని కోతి సంపత్ రెడ్డి ఆయన తండ్రి కోతిలింగారె డ్డిలు తమ పేరు మీదుగా ఉన్నట్లుగా ఈ మున్సిపల్ ఎన్నికల్లో పేర్కొనడం మున్సి పల్ ఎన్నికల చట్ట ప్రకారం నేరమని ఈ విషయంలో మోసాలపై జిల్లా కోర్టులో తాను కేసు నమోదు చేసి విచారణలో ఉన్నదని తెలి పారు. అక్రమంగా గెలిచిన 25 వ వార్డు కౌన్సిలర్ కోతి సంప త్ రెడ్డి ని పదవి నుంచి తొల గించి తిరిగి ఎన్నిక నిర్వహిం చాలని కోరారు.

# వ్యాధి బారిన వీధి కుక్కలు.. ఆందోళనలో ప్రజలు

### పలు గ్రామాల్లో కుక్కల్లో చర్మ వ్యాధి వ్యాప్తి

### వెంట్రుకలు ఊడి, పుండ్లతో తిరుగుతున్న శునకాలు

### ఆహారం తినలేక బక్కచిక్కి మృత్యువాత

### మనుషులకు కూడా వ్యాపించే ప్రమాదం





**చిట్యాల రూరల్, ఏప్రిల్ , ప్రభాతవార్త:** వీధి కుక్కలు వింత చర్మ వ్యాధిబారిన పడుతున్న ఘటనలు చిట్యాల మండలంలోని పలు గ్రామాల్లో ఆందోళన కలిగిస్తున్నాయి. వెంట్రుకలు ఊడిపోయి, చర్మం కమిలిపోయి పుండ్లు పడ్డ శునకాలు గ్రామాల్లో సంచరిస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఈ వ్యాధి ఇతర కుక్కలకు, అలాగే మనుషులకు వ్యాపించే అవకాశమున్నందున ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.గ్రామాల్లో ఎక్కడ చూసినా తీవ్రంగా బాధ పడుతున్న కుక్కలు ఆహారం కూడా తినలేక బక్కచిక్కి కొద్ది రోజుల్లోనే మృత్యువాత పడుతున్నాయి. వీటి దుస్థితిని చూసి జంతు ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశువైద్య నిపుణుల ప్రకారం, మాంజ్, సార్కోప్టిక్, డెమోడెక్ట్ వంటి చర్మవ్యాధులు వీధి కుక్కల్లో సాధారణంగా కనిపిస్తాయి.ముఖ్యంగా సార్కోప్టిక్ మాంజ్ సూక్ష్మ క్రిముల వల్ల ఒక కుక్క నుంచి మరో కుక్కకు వేగంగా వ్యాపిస్తుందని తెలిపారు. సరైన ఆహారం లభించకపోవడం వల్ల డెమోడిక్ట్ మాంజ్ అధికంగా సోకుతుందని చెప్పారు. గోమారులు, చిలకలు వంటి పరాన్నజీవులు రక్తాన్ని పీల్చడం వల్ల టిక్ ఫీవర్ వంటి ప్రాణాంతక జ్వరాలు కూడా వస్తున్నాయని వివరించారు. ఫంగల్ ఇన్‌ఫెక్షన్లు కూడా ఈ వ్యాధులకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు.

### మనుషులకు సోకే ప్రమాదం

చర్మ వ్యాధులబారిన పడిన కుక్కలు సంచరించే ప్రదేశాల్లో మనుషులకు కూడా కొంతమేర ఈ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని పశువైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. కాబట్టి వీధి కుక్కలకు వ్యాక్సినేషన్ చేయడం తో పాటు సంతాన నిరోధక శస్త్రచికిత్సలు చేపట్టడం ద్వారా వ్యాధి వ్యాప్తిని నియంత్రించవచ్చని తెలిపారు.

### ఆదేశాలకే పరిమితమైన చర్యలు

వీధి కుక్కల నియంత్రణ కోసం సుప్రీంకోర్టు మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ, స్థానిక స్థాయిలో అమలు సరిగా జరగడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రత్యేక సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి కుక్కలను తరలించడం, శస్త్రచికిత్సలు చేయడం వంటి చర్యలు చేపట్టాల్సి ఉన్నప్పటికీ అవి అమలులో కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# జనన గణనకు రెడీ

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త



జిల్లాలో
2 లక్షల 59 వేల
872 కుటుంబాల నుంచి
జనాభా లెక్కల సేకరణ
పారదర్శకంగా సర్వే చేసేందుకు
ఏర్పాట్లు పూర్తి
ఏప్రిల్ 18 నుంచి మే 5 వరకు
మండల స్థాయిలో
ఎన్యుమరేటర్ల కు, సూపర్
వైజర్ల కు శిక్షణ

:యాదాద్రి భువనగిరి జిల్లాలో జరగనున్న జనాభా గణనకు అధికారులు మరింత విస్తృత స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేశారు. గణన ప్రక్రియను ఖచ్చితత్వంతో, పారదర్శకంగా నిర్వహించేందుకు సాంకేతికతను వినియోగిస్తూ, అన్ని విభాగాల సమన్వయంతో ముందుకు సాగుతున్నారు.జిల్లా అదనపు ప్రధాన జనన గణన అధికారి ఏ. భాస్కర్ రావు తెలిపిన వివరాల ప్రకారం, ఈసారి గణన ప్రక్రియను పూర్తిగా ఆధునిక పద్ధతుల్లో నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు. ఎన్యుమరేటర్లకు ట్యాబ్‌లు/మొబైల్ పరికరాల ద్వారా డేటా నమోదు చేయించే విధానంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. దీనివల్ల సమాచారంలో పొరపాట్లు తగ్గడంతో పాటు, డేటా సేకరణ వేగవంతం కానుంది.జిల్లాలో మొత్తం 2,59,872 కుటుంబాలను గుర్తించి, వాటిని చిన్న చిన్న బ్లాక్‌లుగా విభజించారు. ప్రతి బ్లాక్‌లో సగటున 700 నుంచి 800 కుటుంబాలు ఉండేలా ప్రణాళిక రూపొందించారు. ఎన్యుమరేటర్లు రోజుకు నిర్ణీత సంఖ్యలో ఇళ్లను సందర్శిస్తూ వివరాలు సేకరించాల్సి ఉంటుంది. సూపర్ వైజర్లు ప్రతి రోజు ఫీల్డ్‌ను పర్యవేక్షి స్తూ, నమోదు చేసిన డేటాను పరిశీలిస్తారు.గణనలో భాగంగా కుటుంబ సభ్యుల వివరాలు, వయస్సు, విద్యా స్థాయి, వృత్తి, వలసలు, నివాస పరిస్థితులు, సామాజిక ఆర్థిక అంశాలపై సమగ్ర సమాచారం సేకరించనున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో అద్దె ఇళ్లలో నివసించే వారు, వలస కూలీలు, నిర్మాణ కార్మికులు వంటి వర్గాల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని ప్రత్యేక దృష్టి సారించారు.శిక్షణ కార్యక్రమాల్లో భాగంగా ఎన్యుమరేటర్లకు ఫీల్డ్‌లో ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించనున్నారు. డేటా సేకరణలో జాగ్రత్తలు, ప్రజలతో వ్యవహరించే విధానం, గోప్యత పరిరక్షణ వంటి అంశాలను ప్రత్యేకంగా బోధించనున్నారు. . ప్రజలు నిరభ్యంతరంగా తమ వివరాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తుండటంతో యాదాద్రి భువనగిరిలో జనాభా గణన విజయవంతంగా పూర్తవుతుందనే నమ్మకం వ్యక్తమవుతోంది. ఈ గణన ద్వారా లభించే ఖచ్చితమైన గణాంకాలు భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలకు మార్గదర్శకంగా నిలవనున్నాయి.

యాదాద్రి భువనగిరి జిల్లా జనాభా7 లక్షల 70 వేల 833జిల్లా అదనపు ప్రధాన జనన గణన అధికారి ఏ .భాస్కర్ రావుయాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :యాదాద్రి భువనగిరి జిల్లాలో జరగనున్న జనాభా గణనకు అధికారులు మరింత విస్తృత స్థాయిలో ఏర్పాట్లు పూర్తి చేశారు. గణన ప్రక్రియను ఖచ్చితత్వంతో, పారదర్శకంగా నిర్వహించేందుకు సాంకేతికతను వినియోగిస్తూ, అన్ని విభాగాల సమన్వయంతో ముందుకు సాగుతున్నారు.జిల్లా అదనపు ప్రధాన జనన గణన అధికారి ఏ. భాస్కర్ రావు తెలిపిన వివరాల ప్రకారం, ఈసారి గణన ప్రక్రియను పూర్తిగా ఆధునిక పద్ధతుల్లో నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నారు. ఎన్యుమరేటర్లకు ట్యాబ్‌లు/మొబైల్ పరికరాల ద్వారా డేటా నమోదు చేయించే విధానంపై ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. దీనివల్ల సమాచారంలో పొరపాట్లు తగ్గడంతో పాటు, డేటా సేకరణ వేగవంతం కానుంది.జిల్లాలో మొత్తం 2,59,872 కుటుంబాలను గుర్తించి, వాటిని చిన్న చిన్న బ్లాక్‌లుగా విభజించారు. ప్రతి బ్లాక్‌లో సగటున 700 నుంచి 800 కుటుంబాలు ఉండేలా ప్రణాళిక రూపొందించారు. ఎన్యుమరేటర్లు రోజుకు నిర్ణీత సంఖ్యలో ఇళ్లను సందర్శిస్తూ వివరాలు సేకరించాల్సి ఉంటుంది. సూపర్ వైజర్లు ప్రతి రోజు ఫీల్డ్‌ను పర్యవేక్షి స్తూ, నమోదు చేసిన డేటాను పరిశీలిస్తారు.గణనలో భాగంగా కుటుంబ సభ్యుల వివరాలు, వయస్సు, విద్యా స్థాయి, వృత్తి, వలసలు, నివాస పరిస్థితులు, సామాజికఆర్థిక అంశాలపై సమగ్ర సమాచారం సేకరించనున్నారు.ప్రజలు నిరభ్యంతరంగా తమ వివరాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తుండటంతో యాదాద్రి భువనగిరిలో జనాభా గణన విజయవంతంగా పూర్తవుతుందనే నమ్మకం వ్యక్తమవుతోంది. ఈ గణన ద్వారా లభించే ఖచ్చితమైన గణాంకాలు భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలకు మార్గదర్శకంగా నిలవనున్నాయి

## గృహ గణన ఏర్పాట్లు వేగవంతం చేయాలి

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త

:రాష్ట్రంలో మే 11న నిర్వహించనున్న గృహ గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లాల్లో ఏర్పాట్లను వేగవంతం చేయాలని రాష్ట్ర జనగణన అధికారి భారతి హోళికేరి ఆదేశించారు. సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె ఈ సూచనలు చేశారు.గృహ గణన విజయవంతం కావాలంటే ప్రజల్లో విస్తృత అవగాహన అవసరమని పేర్కొన్న ఆమె, ప్రతి కుటుంబం చురుకుగా పాల్గొని ఖచ్చితమైన వివరాలు అందించాలని కోరారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో భాగంగా ఇండ్ల జాబితా బ్లాక్‌లను పూర్తిగా సిద్ధం చేయాలని, ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్ల నియామకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేసి, క్షేత్ర స్థాయిలో అధికారులు కచ్చితమైన పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా గణన ప్రక్రియ సాగాలని స్పష్టం చేశారు. గృహ గణన ద్వారా లభించే డేటా ఆధారంగా అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరవేయడంలో ఇది కీలకంగా



ఉపయోగపడుతుందని తెలిపారు.జిల్లాలో ఇప్పటికే గృహ గణనకు సంబంధించిన ప్రాథమిక ఏర్పాట్లు ప్రారంభమైనట్లు అధికారులు వెల్లడించారు. ఎన్యుమరేటర్ల నియామకం, బ్లాక్‌ల కేటాయింపు, శిక్షణ కార్యక్రమాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. ప్రజలు సహకరించి వివరాలను నిజాయితీగా అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ప్రధాన అదనపు గణనాధికారి భాస్కరరావు, జిల్లా సెన్సస్ అధికారి జయమ్మ, సీపీఓ కార్యాలయ సిబ్బంది రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

అడ్డగూడూరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:

రోడ్డుపై వెళ్లే ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ఎమ్మెల్యే మందుల సామేలు పిలుపునిచ్చారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో సందర్భంగా సోమవారం అడ్డగూడూరు మండలం చిర్రగూడూరులో ఎస్సై వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనదారులకు, గ్రామ ప్రజలకు, రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సామేలు పాల్గొని మాట్లాడారు. తమ కుటుంబ, పిల్లల బాధ్యతను గుర్తుపెట్టుకొని జాగ్రతగా వెళ్లాలన్నారు. రోడ్డు ప్రమాదంతో డ్రైవర్ తోపాటు ఎదుటివారి జీవితాలు ఇబ్బందుల్లో పడతాయని తెలిపారు. అనంతరం ఎస్సై గ్రామ ప్రజలు రైతులు, వాహనదారులతో రహదారి ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిత్తలూరి సోమనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు, తాసిల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో శంకరయ్య, ఏవో పాండురంగ చారి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరంజన్, మాజీ పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ చేడే చంద్రయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, చిత్తలూరి సోమయ్య, ఉప్పసర్పంచ్ శిల లింగమల్లు, నాయకులు పూజారి నరసింహ, మందుల సోమయ్య, కానిస్టేబుల్ బీక్కీ శ్రీనుతదితరులు పాల్గొన్నారు.




## తిరుమలగిరి ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన హెల్త్ డైరెక్టర్.



తిరుమలగిరి ఏప్రిల్ 13 ప్రభాతవార్త.

తిరుమలగిరి ప్రభుత్వ ఆసుపత్రిని డైరెక్టర్ ఆఫ్ హెల్త్ డాక్టర్ రవీందర్ నాయక్ అధికారికంగా సందర్శించారు. ఆయన ఓ పి సేవలను పరిశీలించారు అనంతరం ఆస్పత్రిలో ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షి ంచి, సంబంధిత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తేవాలని సూచించారు ఆస్పత్రి స్టాఫ్ సమయపాలన పాటించి పేషెంట్లకు అందుబాటులో ఉంటూ సర్వీస్ చేయాలని సూచించారు ఆయన వెం డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకటరమణ మరియు సంబంధిత ప్రోగ్రామ్ ఆఫీసర్లు ఆస్పత్రి డాక్టర్ డాక్టర్ వందన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల చట్టపర పరిష్కారానికి తక్షణ కృషి

సూర్యాపేట,ఏప్రిల్13,ప్రభాతవార్త:

పోలీసు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పి నరసింహ,జిల్లా పోలీస్ కార్యాలయం నందు పిర్యాదుదారులతో మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన పిర్యాదుదారుల నుండి పిర్యాదులు స్వీకరించారు. ప్రజల సమస్యల పరిష్కారానికై సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తక్షణ ఆదేశాలు, సూచనలు చేసి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ప్రజల సమస్యలపై త్వరితగతిన చట్టపరమైన చర్యలు తీసుకుని బాధితులకు బరోసా కల్పించాలి అన్నారు.ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజలు పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్ యమని తెలిపారు

## రోడ్డు భద్రత ప్రతిజ్ఞ గ్రామస్తులతో చేయించిన ఎస్సై లక్ష్మీనారాయణ

ఆత్మకూరు ఎం ఏప్రిల్ 13 ప్రభాతవార్త.



ఆత్మకూర్ ఎం మండలంలో ఆత్మకూర్ ఎం, లింగరాజు పల్లి పల్లెపాడు వివిధ గ్రామాలలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక క్రింద అరైవ్ క్యాంపెయిన్ 2026 లో భాగంగా ఆరు రోజుల కార్యక్రమాలలో మొదటి రోజు గ్రామాలలో కమిటీ వేసి గ్రామస్తులతో ఎస్సై లక్షీ ్మనారాయణ ప్రతిజ్ఞ చేయించారు .సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని అన్ని గ్రామాల గ్రామస్తులతో గ్రామసభ కార్యక్రమం నిర్వహించి రోడ్డు భద్రత నియమాలు నిబంధనలపై అవగాహన ఆయన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బీసు ధనలక్షి ్మ చందర్ గౌడ్, సుంకరి మంజుల పరుశరాములు, కార్యదర్శులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సర్పంచ్ రామలింగయ్య

ఆత్మకూరు ఎం ఏప్రిల్ 13 ప్రభాతవార్త

ఆత్మకూర్ ఎం మండలంలో పుల్లాయి గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ నరాల రామలింగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నష్టం వచ్చేలా కాకుండా లాభాలు వచ్చేలా దానికి అనుగుణంగా అధికారులు రైతులను సమన్వయం చేసుకోవాలని రైతులు దళారీల చేతిలో మోసపోవద్దని ఆయన తెలిపారు .ఎండాకాలంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని పరీక్షి ంచే ఉద్దేశంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ ప్రారంభించారు. ఎండల తీవ్రతను తగ్గించుకోవడానికి ప్రజలకు తాగునీరు సులభంగా అందుబాటులో ఉండేలా ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ క్రాంతి కుమార్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ సింగిల్ విండో సీఈవో కిరణ్ కుమార్ రెడ్డి, ఉపసర్పంచ్ తండా రమేష్, వార్డు సభ్యులు సత్తయ్య సుహాసిని ,పుష్పమ్మ, గ్రామస్తులు పుట్ట నర్సిరెడ్డి, శంకర్ రెడ్డి ,విష్ణు ,యాదగిరి, శంకర్ రెడ్డి ,సోమిరెడ్డి, నవీను, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు

# ప్రశ్నిస్తే అక్రమ కేసులా?:బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్ట

**రాజాపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయించడం తగదని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అతిధి గృహం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సాపురం మాజీ సర్పంచ్ నాగిర్తి గోపాల్ రెడ్డి తోపాటు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎమ్మ భాస్కర్ స్థానిక ఎమ్మెల్యే అక్రమాలను సోషల్ మీడియా ద్వారా ప్రశ్నిస్తే కేసులు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి ప్రశ్నించే హక్కు ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో పెట్టిన కేసులు కొత్తేమీ కావని ఎన్ని కేసులు పెట్టినా ప్రశ్నిస్తూనే ఉంటామని అదిరేది బెదిరేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు గడుస్తున్నప్పటికీ ఈ ప్రాంతానికి సాగు నీళ్లు ఇవ్వాలనే ఆలోచన లేని ఎమ్మెల్యే పోలీసులను ఒత్తిడి చేసి బీఆర్ఎస్



నాయకుల పై కేసులు నమోదు చేయమని పురమాయించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులను కేసులు పెట్టి భయపెట్టే పనులు మానుకొని అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు. గెలిచిన రెండు నెలల నుండి రాజపేట ప్రాంతానికి సాగునీళ్లు అందిస్తామని పలికి ఇప్పటికే తట్టెడు మట్టిని తీసిన దాఖలాలు లేవన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నెల రోజులుగా తుంగతుర్తికి నీళ్ల వదులుతూ తెగిపోయిన కాల్వపల్లి వాగు డైవర్షన్ రోడ్డు ను పట్టించుకోవడంలేదని ప్రయాణికులు అనేక అవస్థలు పడుతున్నప్పటికీ స్పందించడం లేదని తిరుమలేష్ చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఈ సమావేశంలో మదర్ డైరీ డైరెక్టర్ సందిల భాస్కర్ గౌడ్ గౌడ్, నాయకులు గుంటి మధుసూదన్ రెడ్డి, ఎర్ర గోగుల జస్వంత్, బొంగోని ఉప్పలయ్య గౌడ్, పల్లె సంతోష్ గౌడ్, గోపగాని యాదగిరి గౌడ్, దగ్గుల విష్ణు, జూకంటి జానకి రాములు, తుంగ అక్షయ్ కుమార్, తుంగ వేణు, పృధ్విరాజ్, సతీష్, రాజిరెడ్డి భరత్ ప్రశాంత్ దుర్గయ్య గణేష్ హరినాథ్ ఎల్లయ్య బాలయ్య అశోక్ రెడ్డి శ్రీను రాజు వెంకట్ నవీన్ యాదగిరి, రాజిరెడ్డి గణేష్ ఎల్లయ్య బాలయ్య, వేణు శ్రీను, రాజు వెంకట్ నవీన్, యాదగిరి సాయి నర్సిరెడ్డి, మహేందర్ గోపాల్ కనకయ్య, ఉప్పలయ్య తదితరులున్నారు

# మనువాదుల నుండి రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

**ఆలేరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :**

మనువాద శక్తుల నుండి భారత రాజ్యాంగాన్ని రక్షించేందుకు ప్రజలు ఐక్యంగా పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. సోమవారం ఆలేరు పట్టణం లోని వైఎస్ఎన్ గార్డెన్‌లో సిపిఎం పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో "భారత రాజ్యాంగ పరిరక్షణ సవాళ్లు" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ కార్యదర్శి ఎం.ఎ. ఇక్బాల్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎండి జహంగీర్ మాట్లాడుతూ, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పగించడం వల్ల దళిత, గిరిజన, బలహీన వర్గాలకు రాజ్యాంగబద్ధంగా లభించాల్సిన రిజర్వేషన్లు తగ్గిపోతున్నాయని ఆందోళన వ్యక్తం



చేశారు. బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం పీడిత వర్గాల పట్ల అన్యాయమని అన్నారు. స్వతంత్ర భారతదేశానికి 79 ఏళ్ల పూర్తవుతున్నా కుల వివక్ష, అంటరానితనం ఇంకా కొనసాగడం బాధాకరమని పేర్కొన్నారు. దళితులు, మహిళలు, మైనారిటీలపై దాడులు పెరగడం వెనుక మతోన్మాద శక్తుల ప్రేరణ ఉందని ఆరోపించారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. భారత రాజ్యాంగాన్ని బలహీనపరచి, మనుస్మృతి ఆధారంగా అగ్రకుల ఆధిపత్య వ్యవస్థను నెలకొల్పేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. రాజ్యాంగ పీఠికలోని సామ్యవాద, లౌకిక విలువలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కుల, మత భేదాలను పక్కన పెట్టి సామాజిక న్యాయం కోసం ప్రజలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ పరిరక్షణ ద్వారానే సమానత్వం సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్, సిపిఎం జిల్లా నాయకులు కల్లూరి మల్లేశం, ధూపటి వెంకటేష్, సిఐటియు నాయకులు మోరిగాడి రమేష్, కాంగ్రెస్ దళిత సంఘం నాయకులు శిఖరం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# శారాజీపేటలో యువతకు రహదారి భద్రతపై అవగాహ న

**ఆలేరు, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**

ఆలేరు మండలం శారాజీపేట గ్రామంలో యువతకు మరియు వాహనదారులకు రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. సోమవారం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన రోడ్డు భద్రత గ్రామసభలో గ్రామ సర్పంచ్ కంతి మధు ముఖ్య సూచనలు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రటరీ స్వప్న ఆధ్వర్యంలో గ్రామస్తులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలనే ప్రతిజ్ఞ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించకపోవడం వల్ల



ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు వాహనాలు నడపకూడదని సూచించారు. అలాగే రహదారి నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, జీబ్రా క్రాసింగ్‌లను గౌరవించడం, రహదారిపై ఎడమ వైపున ప్రయాణించడం వంటి నియమాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. యువత రహదారి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, శిక్షణ పొందిన వారు మాత్రమే వాహనాలు నడపాలని సూచించారు. యువతలో భద్రతా చైతన్యం పెంపొందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దూడల శ్రీధర్ గౌడ్, గ్రామ సెక్రటరీ స్వప్న, డాక్టర్ అనుజ, ఆశా వర్కర్ సరిత, పాల్గొన్నారు.

## మండలంలో ఎమ్మెల్యే బీర్ల పర్యటన

**రాజాపేట ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

రాజపేట మండలంలోని పలు గ్రామాలలో సోమవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీలయ్య ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేపట్టారు. చల్లురు.. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం, వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం, సీసీ రోడ్ల ప్రారంభోత్సవం, గోశాల సందర్శన, బేగంపేట.. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం, రాజపేటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం,కాల్వపల్లి గ్రామంలో సిసి రోడ్డు ప్రారంభోత్సవం ,మహిళా భవనం శంకుస్థాపన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. పి.ఏ.సి.ఎస్.సెంటర్ పాయింట్ ప్రారంభ్నిచి యస్.సి. కమ్యూనిటీహాల్ శంకుస్థాపన చేశారు, బసంతపురం.. గ్రామంలో సీసీ రోడ్డు ప్రారన్భభ, మహిళ భవనం శంకుస్థాపన, వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం, సోమరం గ్రామంలో.. సీసీ రోడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించగా,నేమిల గ్రామంలో.. సీసీ రోడ్డు, ధాన్యం కొనుగోలు కేంద్రంన్ని ప్రారంభించారు. పారుపల్లిగ్రామంలో.. మహిళా భవనం శంకుస్థాపన సీసీ రోడ్డు, ధాన్యం కొనుగోలు కెద్రంన్ని ప్రారంభించారు. నర్సాపురం గ్రామంలో.. సీసీ రోడ్డు ప్రారంభోత్సవ



కార్యక్రమం, ధాన్యం కొనుగోలు కేంద్రంన్ని ప్రారంభోత్సవం, ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు పలువురు ప్రజాప్రతినిధులు అధికారులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## దళారులకు దాన్యం విక్రయించవద్దు : ప్రభుత్వ విప్ బీర్ల



**రాజాపేట ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

ఆరుగాలం శ్రమించి కష్టపడిన పంటను దళారులకు విక్రయించొద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మాత్రమే అందజేసి గిట్టుబాటు ధర పొందాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య రైతులను కోరారు. సోమవారం రాజాపేట మండలంలో పిఎసిఎస్ రేణికుంట ఆధ్వర్యంలో వరీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి, సివిల్ సప్లై డిఎం హరికృష్ణ, ఏఎస్ఓ సురేష్ రెడ్డి, ఎమ్మార్వో వల్లపు ప్రదీప్, డిటి నరసింహారావు, పి ఐ సి చైర్మన్ అశోక్, ఆర్ ఐ నరసింహులు, రాజపేట సర్పంచి కోయ మధు, మాజీ ఎంపీటీసీ దాచేపల్లి రాజు, పిఎసిఎస్ సెక్రటరీ సిల్వర్ చంద్రశేఖర్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిల్వేరు బాలరాజు గౌడ్, విఠల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, డాక్టర్ చింతల రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిర్తి రాజిరెడ్డి, సర్పంచు చల్లూరు రూప బాల నరసయ్య గౌడ్, రాజపేట మాజీ ఉపసర్పంచి బెజుగం రాజేశ్వర్ గుప్తా, హమాలీ సంఘం నాయకులు శ్రీశైలం, మేడిశెట్టి సురేష్, వివిధ గ్రామాల సర్పంచులు మరియు రైతులు ఏఈఓ అంజయ్య గారు పిఎసిఎస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది ప్రారంభించిన సెంటర్లు పి పి సి చల్లూరు,రాజపేట,సోమరాం,కాల్వపల్లి,నర్సాపురం.

## రాజపేటలో రోడ్డు భద్రత గ్రామసభలు



**రాజాపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆరు రోజుల కార్యక్రమంలో భాగంగా సోమవారం రోడ్డు భద్రత గ్రామసభలు నిర్వహించారు. యాదగిరిగుట్ట రూరల్ సీఐ మాదాసు శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో రాజపేట పోలీసుల పర్యవేక్షణలో ఆయా గ్రామాల సర్పంచులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామస్థాయిలో రోడ్డు భద్రత కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు ఉపాధ్యాయులు డాక్టర్లు అంగన్వాడి ఆశా వర్కర్లు ప్రభుత్వ ఉద్యోగులు యువకులు సభ్యులుగా నియమించారు. రోడ్డు భద్రతా ప్రమాణాలు సామూహికంగా చేపట్టారు. గుంతలు పూడ్చడం తెరిచి ఉన్న బావులు మూయడం రోడ్ల పక్కన ఉన్న పొదలు తొలగించడం కార్యక్రమాలను చేపట్టారు రోడ్డు భద్రతపై అవగాహన కోసం ప్రత్యేక వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేశారు. రాజపేటలో సర్పంచ్ కోయ మధు, పంచాయతీ కార్యదర్శి సాయిలు తోపాటు వార్డు సభ్యులు, పోలీసులు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ బహూకరణ

**రాజాపేట ఏప్రిల్ 13 ప్రభాతవార్త**



లక్ష్మక్క పల్లి గ్రామ వాస్తవ్యులు అన్నా చెల్లెలు నారెడ్డి శ్రీకాంత్ రెడ్డి,నారెడ్డి అనుష రెడ్డి, వారి తల్లిదండ్రులు నారెడ్డి భాగ్యమ్మ రంగారెడ్డి ల జ్ఞాపకార్థంగా గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేసి బహుకరించారు. సర్పంచ్ ఉప సర్పంచ్ ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు యువకులు,అన్నా చెల్లెలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఇండ్ల రాజయ్య,ఉప సర్పంచ్ పుప్పాల సిద్ధులు సెక్రటరీ స్వర్ణ వార్డ్ మెంబర్ వార్డ్ నెంబర్ ఇంజ కరుణాకర్,ఇండ్ల రజనీకాంత్,భీమనపల్లి కృష్ణకుమార్,ఇండ్ల అలివేలు5, ఇంజ శ్యామల ఇండ్ల అలివేల ఇంజ శ్యామల గ్రామ పెద్దలు పురుషోత్తం,విష్ణుమూర్తి, బాల సిద్ధులు,యాదగిరి,సిద్ధులు,కృష్ణ, కృష్ణమూర్తి,వెంకట్ రెడ్డి,కుమార్, బాల సాయిలు, టామ్,రాము, లైన్మెన్, పాల్గొన్నారు

## సీపీఐ చేసే ఉద్యమాలకు,పోరాటాలకు చేయూత ఇవ్వండి.....



**చింతపల్లి,ఏప్రిల్13,ప్రభాతవార్త:**

సీపీఐ చేసే ఉద్యమాలకు,పోరాటాలకు ప్రజలు చేయూత ఇవ్వాలని మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు అన్నారు.ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఘడియ గౌరారంలో విరాళాల సేకరణ చేపట్టారు.తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో,3000 వేల గ్రామాలను విముక్తి,10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదని,ఆ పోరాట స్ఫూర్తితోనే నేటికీ తెలంగాణ అంటే పోరాటాల గడ్డగా బాసిల్లుతున్నదని,దేశంలో అనేక వీరోచిత పోరాటాలు చేసిన చరిత్ర సిపిఐ పార్టీది అని యాదగిరి రావు అన్నారు.సిపిఐ చింతపల్లి మండల సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్‌రావు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఇంటింటికి సిపిఐ కార్యక్రమంతో గడపగడపకు వెళ్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ పార్టీ బలోపేతానికి విరాళాలు సేకరిస్తూ భవిష్యత్ పోరాటాలకు సిద్ధమవుతామని,ప్రజల సమస్యల పైన నిత్యం పోరాడుతామని గ్రామ ప్రజలకు తెలియజేస్తూ,కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మతాల మధ్యన చిచ్చు పెడుతూ నిత్యం దేశంలో ఏదో ఒక అలజడి చేస్తూ ఓట్లు దండుకుంటుందని ప్రజలు ఏదో ఒక రోజు చైతన్యం అవుతారని భవిష్యత్తులో తగిన గుణపాఠం చెప్తారని అన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ వెంటనే అమలు చేయాలని,పెన్షన్లు పెంచుతామని ఇంతవరకు పెంచలేదని వెంటనే అమలు చెయ్యాలని,నక్కలగండి సొరంగమార్గంకు పూర్తి బడ్జెట్ కేటాయించి వెంటనే పూర్తిచేయాలని కాలయాపన చేయవద్దని,గత ప్రభుత్వం చేసిన పొరపాట్లు చేయవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామశాఖ కార్యదర్శి బాద మల్లేష్,సహాయ కార్యదర్శులు జక్కుల లింగం,ఈద ౕకిష్టపర్,జక్కుల సత్తయ్య,వరికుప్పల రామకృష్ణ,బాధ కొండల్,జక్కుల రమేష్,గండికోట లింగం, పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై అవగాహన



**కొండమల్లేపల్లి,ఏప్రిల్13,ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత చర్యలు పాటించాలని సిఐ నవీన్‌కుమార్,ఎస్ఐ అజ్మీర రమేష్ అన్నారు.కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంనందు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా సోమవారం అధికారులతో కలిసి రోడ్డు భద్రత గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించి పాలకవర్గానికి, ప్రజలకు,యువకులకు అవగాహన కల్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించి సురక్షి తంగా గమ్యస్థానాలకు చేరాలని సూచించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా బండి పేపర్లు కలిగి ఉండాలని,

హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని అన్నారు.18 సంవత్సరాల లోబడిన మైనర్లు వాహనాలు నడిపినడిపితే అట్టివారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.వాహన డ్రైవర్లు తప్పనిసరిగా సీట్ బెల్ట్‌ను ధరించి,అతివేగంగా వెళ్లకుండా రాంగ్ రూట్‌లో వాహనాలు నడపకుండా.ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రతి వాహనదారుడు పోలీసులు సూచించినటువంటి నియమ నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడపాలన్నారు.అతివేగం,అజాగ్రత్త డ్రైవింగ్ ప్రమాదానికి దారి తీస్తుందని ఎంతమంది మృత్యువాత పడుతున్నారని,వికలాంగులు అవుతున్నారని,వారిపై ఆధారపడ్డ కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయన్నారు గ్రామాలలోని ఆయా వార్డులలో ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరేందర్,మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు,నైట్ స్థానిక సర్పంచ్ యుగేందర్ రెడ్డి,వార్డు సభ్యులు,ఎలిమినేటి సాయి,ముచ్చర్ల మాధవి కరుణాకర్,కొణిదెల పద్మ, మమత విజయ్,ఊరె నరేష్,నజీరొద్దిన్‌మౌలానా,బొడిగశంకర్,బిజిలి లింగం,వస్కుల స్వప్న శ్రీను,గంట మల్లేష్,అందుగుల పూజ వెంకటయ్య,పర్వతం కొండల్,వస్కుల బక్కలయ్యఆర్ అండ్ బి అధికారులు,అంగన్వాడీ సిబ్బంది,ఆశ

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

**తుర్కపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన వాగు అశోక్ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొరెడ్డి మహిపాల్ రెడ్డి 50 కిలోలు, అరిగే మైపాల్ 50 కిలోల బియ్యాన్ని గ్రామ సర్పంచ్ సోముల వెంకటేశం ఆధ్వర్యంలో సోమవారం బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకుల బాలరాజు, వార్డు సభ్యుడు జాన్సన్, బండారి యాదగిరి, వడపర్తి సత్యనారాయణ ,కోట జహంగీర్, ఆకుల అమరేందర్,తదితరులు పాల్గొన్నారు

## వాహనదారులు హెల్మెట్ ను తప్పనిసరిగా ధరించాలి



**తుర్కపల్లి ,ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలని సర్పంచులు భూక్య రాజారాం నాయక్ బులి వీరన్న లు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం చోక్లా తండా, ములకలపల్లి గ్రామాల్లోని గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన రోడ్డు భద్రత గ్రామసభ లో పాల్గొని ప్రతిజ్ఞ నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ను ధరించకపోవడం వల్ల ప్రాణాపాయం సంభవించే ప్రమాదం ఉందని అన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని డ్రైవింగ్ లైసెన్స్ లేని వారు వాహనాలను నడపకూడదని అన్నారు .రోడ్డు భద్రత నియమాలను పాటించాలని కోరారు .ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కూరేళ్ల నాగరాజు, వార్డు సభ్యులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రతపై అవగాహన

**మర్రిగూడ,ఏప్రిల్13,ప్రభాతవార్త:**



సోమవారం మర్రిగూడ గ్రామ సర్పంచ్ వీరమళ్ళ శిరీషలోకేష్ గౌడ్



అధ్యక్షతన పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా మర్రిగూడ సబ్ ఇన్స్పెక్టర్ మునగాల క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు జరిగిందని,ఈ కమిటీలో కార్యదర్శి,అంగడివాడి టీచర్,వార్డ్ సభ్యులు,యూత్ సభ్యులు,రిటైర్డ్ ఉద్యోగి ఉంటారని తెలిపారు.కమిటీ సభ్యులు గ్రామంలోని ప్రమాద హాట్‌స్పాట్‌ల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారిస్తారని, ప్రజల భాగస్వామ్యంతో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. వాహనాలలో ప్రయాణించేటప్పుడు ప్రతిఒక్కరు సీటు బెల్టు తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్,డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకెళ్లాలని సూచించారు.అనంతరంగ్రామస్తులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీను నాయక్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ బషీరుద్దీన్,పంచాయతీ కార్యదర్శి యూసుఫ్,వార్డ్ సభ్యులు కొండాపురం నరేష్,నల్ల చంద్రశేఖర్ గౌడ్,ఏఎన్ఎం అరుణ, పాల్గొన్నారు.

## వాహనదారులు హెల్మెట్ సీట్ బెల్ట్ తప్పనిసరిగా వాడాలి



**మోటకొండూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:**

వాహనదారులు హెల్మెట్,సీటు బెల్టులు తప్పనిసరిగా వాడాలని లేనిచో ప్రమాదాలకు గురై మరణిస్తే వారి కుటుంబాలలో తమపై ఆధారపడిన వ్యక్తులు అనాధలుగా మారే అవకాశాలు ఉంటా యని ఎస్సై డి అశోక్ తెలిపారు. ఆయన మోటకొండూర్ మండలంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిం దని, విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేసి రోడ్ బద్రతకు సంబంధిం చిన ప్రతిజ్ఞ చేయించి, గ్రామసభలలో తీర్మాణాలు చేయించినట్లు తెలిపారు.చిన్నపిల్లలకి డ్రైవింగ్ నుంచి నిర్మూలన,ద్విచక్ర వాహన దారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, అలాగే కారులో ప్రయాణించే టప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని తీర్మానాలు చేసి ప్రతిజ్ఞ చేయడం జరిగిందని, అన్ని ప్రభుత్వ కార్యాల యాల ద్వారాలలో మరియు పెట్రోల్ బంక్ లలో హెల్మెట్ లేకపోతే ప్రవేశం లేదు బోర్డ్స్ ఏర్పాటు చేసినట్లు, గ్రామాల సరిహ ద్దులలో రోడ్డు ప్రక్కనే పెద్ద పెద్ద గుంతలు బావులు, రోడ్డు కనిపించ కుండా ఉన్న చెట్లు తొలగించడం కోసం వాటిని గుర్తించి హెచ్చరిక బోర్డులు పెట్టించాలని కోరినట్లు అశోక్ తెలిపారు. ఈ గ్రామ సభలలో వివిద గ్రామాల సెక్రటరీలు,సర్పంచులు,వార్డు మెంబర్స్ మిగతా ప్రభుత్వాధి కారులు,ఆశావర్కర్స్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు వాటర్ క్యాన్లు పంపిణీ



**తుర్కపల్లి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీల దాహం తీర్చడానికి రెండు పెద్ద వాటర్ క్యాన్లను గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో ఉపాధి హామీ కూలీలకు దాహార్తిని తీర్చడానికి వాటర్ క్యాన్లు, జెగ్గులను పంపిణీ చేసినట్లు తెలిపారు .వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జిట్టా కిషన్ యాదవ్, ఫీల్డ్ అసిస్టెంట్ స్వాతి, గ్రామ ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు

## హెల్మెట్ పైనటెక్నాలజీ పాట ఆవిష్కరణ

**యాదగిరిగుట్ట ఏప్రిల్ 13, (ప్రభాత వార్త ):**



యాదగిరిగుట్ట ట్రాఫిక్ సిఐ ఎలగొండ కృష్ణ కుమారుడు ఎలగొండ రూవిన్ సాయి (8 వ తరగతి )హెల్మెట్ పైన ఏఐ టెక్నాలజీ ఉపయోగించుకుని రూపొందించిన పాటను ఎస్పీ ప్రభాకర్ రెడ్డి ఆవిష్కరిం చారు. ఏఐతెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎర్రయిప్ అలైవ్ ప్రోగ్రాం ద్వారా ప్రజలకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న సందర్భాన్ని దృష్టిలో ఉంచుకుని స్థానిక యాదగిరిగుట్ట ట్రాఫిక్ సిఐ ఎలగొండ కృష్ణ కుమారుడు ఎలగొండ రూవిన్ సాయి (8 వ తరగతి )హెల్మెట్ పైన ఏఐ టెక్నాలజీ ఉపయోగించుకుని పాట రూపొందించడం జరిగింది. దీనిని భువనగిరి ట్రాఫిక్ డివిజన్ డిఎస్పి ప్రభాకర్ రెడ్డి ఈ పాటను ఆవిష్కరించినారు. హెల్మెట్ పైన రూపొందించిన పాట చాలా బాగుందని రువిన్ సాయిని, డిఎస్పి గారు అభినందించి, సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ట్రాఫిక్ సీఐ ఎలగొండ కృష్ణ,భువనగిరి ట్రాఫిక్ సిఐ మధుసూదన్ గారు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం

**తిరుమలగిరి ఏప్రిల్ 13 ప్రభాతవార్త.**



జనసేన పార్టీ ఆధ్వర్యంలో తిరుమలగిరి తెలంగాణ చౌరస్తాలో చలివేంద్రం ను ప్రారంభించారు ఎండాకాలం అధిక ఉష్ణోగ్రతలకు ప్రజల దాహార్తిని తీర్చడానికి జనసేన పార్టీ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా చలివేంద్రమును ప్రారంభించడమైనది జనసేన పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు దుబ్బాక అశోక్ గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ చౌరస్తాలో నాలుగు కూడలు కలిసిన ఎక్స్ రోడ్లో బాటసారిలకు దాహం తీర్చడానికి ఈ కార్యక్రమం నిర్వహించమని ఆయన అన్నారు ఈ అవకాశాన్ని పాఠశాలలు చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో గిలకత్తుల వెంకన్న గౌడ్ గంట లక్ష్మణ్ సింగర్ శ్రీను పల్లె ప్రశాంత్ మద్దెలదీప్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

**సూర్యాపేట, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త)**



:విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు మరియు హాస్టల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్, జిల్లా అధ్యక్షుడు పోలోజు మహేష్ చారి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పేద, మధ్యతరగతి విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఆలస్యమవ్వడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. హాస్టల్‌లలో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు అనేక కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను తక్షణమే విడుదల చేయాలని, హాస్టల్‌లలో ఆహారం, తాగునీరు, వసతి వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని వారు డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు

## ఇంటర్ ఫలితాల్లో ఇమాంపేట ఆదర్శ కళాశాల విద్యార్థుల ప్రతిభ.

**సూర్యాపేట, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):**

మండల కేంద్రంలోని ఇమాంపేట తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపల్ సైదులు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో సోమా మేఘన 985/1000 మార్కులు సాధించగా, బైపీసీ విభాగంలో మెంతబోయిన సిరి 953/1000, సీఈసీ విభాగంలో బొడ్డుపల్లి సాయి శరణ్య 881/1000 మార్కులు సాధించారు. అలాగే ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో కాపుదాసి సంకేత్ జేవియర్ 461/470, బైపీసీ విభాగంలో నునావత్ మల్లీశ్వరి 432/440, సీఈసీ విభాగంలో పగిడోజు యశస్విని 468/500 మార్కులు సాధించి కళాశాలలో అత్యధిక మార్కులు పొందినట్లు తెలిపారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఫలితాలు సాధించడం గర్వకారణమని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన అధ్యాపక బృందాన్ని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు

## కేజీబీవీ ఇంటర్‌లో వంద శాతం ఉత్తీర్ణత

**మోతె, ఏప్రిల్ 13 ప్రభాతవార్త.**

.మోతె మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు ప్రిన్సిపాల్ క్రాంతి కుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ సంవత్సరంలో మొత్తం 14 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా, అందరూ ఉత్తీర్ణులైనట్లు పేర్కొన్నారు. ఎం.పి.హెచ్.డబ్ల్యూ విభాగంలో డి. అనుష 453 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, ఎం.ఎల్.టి విభాగంలో బి. పూజ 420 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించడం పట్ల ప్రిన్సిపాల్ తో పాటు బోధనా సిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు

## మార్కెట్లో అన్నదాతకు మద్దతు వీడు రాక విలవిల

**..తిరుమలగిరి ఏప్రిల్ 13 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మార్కెట్ యార్డ్ లో రైతులకు పద్ధతి ధర రావడంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని తీసుకువచ్చి మార్కెట్ యార్డులో ధాన్యాన్ని అమ్ముకుంటుంటే 1600 నుండి 1750 రూపాయలకు మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తున్నారని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇక్కడ ఖరీదార్లు కమిషన్ దారులు సిండికేట్ గా తయారై ఈ రేటు ఖరారు చేస్తున్నట్లు పలువురు రైతులు చెప్తున్నారు ఐకెపి పిఎసిఎస్ కొనుగోలు కొనుగోలు కేంద్రాలలో దాన్యం అమ్ముకోవడానికి వెళ్తే మ్యాచ్ పేరుతో నెలలు గడుస్తున్నాయని రోజుకు 100 నుండి 150 రూపాయల పట్టాలకు రోజువారి కూలీలకు 500 రూపాయలు ఖర్చవుతుందని మార్కెట్లో అయితే త్వరగా అమ్మితే డబ్బులు వస్తాయని వస్తే ఇక్కడ మద్దతు ధర రాకపోవడంతో 1600 నుండి 1750 రావడంతో దిగులుగా ఉందన్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇవ్వాలని పలువురు రైతులు వేడుకుంటున్నారు. శాఖ పురం మల్లయ్య రైతు గ్రామం చిన్న పడిశాల. 30 బస్తాలు తీసుకొచ్చాను ఇక్కడ మద్దతు ధర రాలేదు ఐకెపి సెంటర్లో ధాన్యం పోస్తే నెలలు కొద్ది గడవవలసి వస్తుందని ఇక్కడికి తీస్తే మద్దతు ధర రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొగిలి వెంకటయ్య గ్రామం ఏడునుతుల ఈ రైతు150 బస్తాలు మార్కెట్కు తీసుకొచ్చాడు మద్దతు రాకపోవడంతో దిగాలితో ఆవేదనతో ఎలాబుచ్చారు ఆరుగాలం కష్టపడి మార్కెట్ కు ధాన్యాన్ని తీసుకొస్తే మద్దతు ధర లేకపోగా తప్పదనకు విక్రయిస్తున్నారు దిక్కు తోచని స్థితిలో ఉన్నామన్నారు

## మున్సిపాలిటీ కోఆప్షన్ ఎన్నికకు దరఖాస్తులు పూర్తి

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 13:**



హాలియా మున్సిపాలిటీ కోఆప్షన్ ఎన్నికకు సోమవారంతో దరఖాస్తుల గడువు పూర్తి అయినట్లు మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కో ఆప్షన్ ఎన్నికకు మొత్తం 27 దరఖాస్తులు లాగా మైనార్టీ వర్గం నుంచి 18 దరఖాస్తులు రాగా అందులో మహిళలు 6, పురుషులు 12 మంది, ప్రత్యేక పరిజ్ఞానం నుంచి 9 దరఖాస్తులు రాగా అందులో మహిళలు 3, పురుషులు 6 మంది తమ దరఖాస్తులను అందజేసినట్లు పేర్కొన్నారు.

## చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం



**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 13:**

బాటసారుల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని వజ్ర తేజ ఇండస్ట్రీ చైర్మన్ చిట్టిపోలు యాదగిరి అన్నారు. అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎండ తీవ్రతలు దృష్టిలో ఉంచుకొని ప్రయాణికులు, బాటసారిల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఉపయోగపడుతుందన్నారు. అమ్మ నాన్న ఫౌండేషన్ చైర్మన్ పే లపూడి బాలకృష్ణ మాట్లాడుతూ యువత సేవా రంగంలో రాణించాలని కోరారు. భవిష్యత్తులో ఇంకా మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అమీర్ అలీ తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పక్క భవనాల నిర్మాణమే దీర్ఘకాలిక ప్రయోజనాలు

**నాగారం ఏప్రిల్ 13 ప్రభాతవార్త.**

పక్క భవనాల నిర్మాణమే దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరుస్తాయని నియోజకవర్గ శాసనసభ్యులు మందుల సామెల్ లు అన్నారు సోమవారం మండల కేంద్రంలో తాసిల్దార్ ,మండల ప్రజా పరిషత్ కార్యాలయం ల భూమి పూజ కార్యక్రమానికి ఆయన హాజరై శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్కా భవనాల తో కార్యకలాపాలను కొనసాగించడం ద్వారా పరిపాలన సులభతరం అవుతుందని సూచించారు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ముందున్న లక్ష్యమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చెవిటి వెంకన్న యాదవ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ బంగ్లా సర్పంచ్ బయ్యం సుజాత వెంకన్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వెలమకంటి సోమన్న నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## క్షేమంగా ఇంటికి చేరడమే అర్రైవ్ అలైవ్‌లక్ష్యం

**మద్దిరాల ఏప్రిల్ 13 ప్రభాత వార్త**



:ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పోలుమల్ల గ్రామంలో రోడ్డు భద్రతపై గ్రామ సభ ఏర్పాటు చేసిన ఖిఅర్రైవ్ అలైవ్ఖి డ్రగ్స్ నివారణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు హాజరై రోడ్డు భద్రత గురించి. జిల్లా ఎస్పీ ఆదేశమేరకు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో రోడ్డు భద్రత గ్రామసభలు నిర్వహించామని గ్రామాలలో గ్రామ పరిపాలన అధికారులు గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు మహిళలు ప్రభుత్వ ఉద్యోగులతో కలిపి రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి ప్రాయానికుడు సురక్షి తంగా గమ్యం చేరడమే లక్ష ్యంగా పోలీస్ శాఖ రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కల్పిస్తుందని రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. జాగ్రత్తలు పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాల నివారించగలమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రోడ్డు భద్రత కమిటీలు కృషి చేస్తాయని కాలనీలు గ్రామాలలో ఉన్న రోడ్డు ప్రమాద స్థలాలను గుర్తించి అక్కడ ప్రమాదాల నిర్మూలనకు సవరణ చర్యలు చేపడతాయని చెట్లపొదులు తొలగించడం రోడ్డును మరమ్మత్తు చేయడం కరెంటు తీగలు తొలగించడం లాంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. నేటి యువత దేశానికి వెన్నెముక అని, అటువంటి యువశక్తిని నిర్వీర్యం చేసేందుకు డ్రగ్స్ మాఫియా పన్నుతున్న కుట్రల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. డ్రగ్స్ అనే మత్తు ఊబిలో చిక్కుకుని బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయి ఇతర మత్తు పదార్థాల సరఫరా గురించి ఎలాంటి సమాచారం ఉన్నా భయం లేకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి, ఎస్ ఐ వీరన్న,గ్రామ సర్పంచ్ లు రేసు జగన్, నాగరాజు ,మార్కెట్ డైరెక్టర్, పంచాయితీ సెక్రటరీ అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు,గ్రామపెద్దలు, యూత్ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు

## శిరీషను సన్మానించిన కౌన్సిలర్

**హాలియా, ప్రభాతవార్త, ఏప్రిల్ 13:**

హాలియా సాయి ప్రతాప్ నగర్ బేడ బుడగ జంగాల ఆణిముత్యం వాన రాశి శిరీష నలగొండ డిస్టిక్ రెండవ ర్యాంకు వచ్చినందుకు నాలుగో వార్డ్ కౌన్సిలర్ కడమంచి ప్రమీల శ్రీను శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ అందరూ బడుగు బలహీన వర్గాల పిల్లలు కూడా మంచి ర్యాంకులతో తల్లిదండ్రులకే కాకుండా మన రాష్ట్రానికి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కొండపల్లి సైదులు, కడమంచి నాగేషు, విభూది శ్రీను, డొక్కా కోటేష్, డొక్కా చంటి, కొండపల్లి శివ, వానరాశి క్రాంతి ,కొండపల్లి గిరి, వేముల కోటేశు, తదితరులు పాల్గొన్నారు.



## తుంగపాడు లో ఘనంగా గంగమ్మ తల్లి జాతర



**మిర్యాలగూడ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

మండల పరిధిలోని తుంగపాడు గ్రామంలో సోమవారం యాదవుల ఆరాధ్య దైవం గంగమ్మ తల్లి జాతర అంగరంగ వైభవంగా జరిగింది. తెల్ల వారుజామునే మహిళలు బోనం గంపలతో అమ్మవారికి మొక్కులు సమర్పించారు. భేరి చప్పుల్లు గజ్జెల లాగులు ధరించిన యాదవ పెద్దలు అమ్మవారి కటారులు తిప్పుతూ గ్రామోత్సవం జరిపారు. అనంతరం గంగ దేవర అమ్మవారికి భక్తి శ్రద్దల నడుమ యాట మొక్కులు చెల్లించుకున్నారు. జాతర లో గ్రామ సర్పంచ్ బెడుదూరి వెంకటరెడ్డి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా యాదవుల ఆరాధ్యదైవం గంగ జాతరను ఘనంగా నిర్వహించు కోవాలని అన్నారు.

## కొండమడుగు పంచాయతీ కార్యదర్శి గా సుభాషిణి

**బీబీనగర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**



మండలంలోని కొండమడుగు మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శిగా పి. సుభాషిణి సోమవారం బాధ్యతలు తీసుకున్నారు. నిజాంబాద్ జిల్లా దార్ పల్లి నుండి కొండమడుగు గ్రామపంచాయతీ కి డిప్యూటేషన్ బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న యావ వెంకటేష్ వలిగొండ మండలం గోపరాజు పల్లి కి బదిలీపై వెళ్లారు. నూతన పంచాయతీ కార్యదర్శి గా బాధ్యతలు తీసుకున్న సుభాషిణి ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో తన వంతు కృషి ఉంటుందని, అందరి సహకారంతో ముందుకు సాగుతానని తెలిపారు

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**బీబీనగర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**

మండలంలోని చిన్న రావులపల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు గోరుకంటి కుమార్ మాతృమూర్తి గోరు కంటి వెంకమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలి కుటుంబానికి అండగా నిలవాలని భావించి గ్రామ సర్పంచ్ కొమిరే శ్రీకాంత్, గ్రామ శాఖ అధ్యక్షుడు వనకాల శివకుమార్ గౌడ్ లు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు మేడ బోయిన ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి మొగిలి పాక బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు బండారి అంజనేయులు, సీనియర్ నాయకులు సారాజి యాదగిరి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మద్దూరి నర్సింగరావు, కాసుల వెంకటేష్, కొమిరే శ్రీనివాస్, ఎరుసాని వైకుంఠం, మేడబోయిన ఆంజనేయులు తదితరులు ఉన్నారు

## మాంటిస్సోరి పాఠశాల లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**బీబీనగర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని మాంటిస్సోరి పాఠశాల నూతన భవనం ప్రారంభోత్సవం తోపాటు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల నూతన భవనం ప్రారంభోత్సవం సందర్భంగా పాఠశాల చైర్మన్ జోష్ నెడంతుండం, అధ్యక్షులు గోలి పింగల్ రెడ్డి దంపతులు, డైరెక్టర్లు పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థుల చేత సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ చైర్మన్ సీన్ జోషఫ్, డైరెక్టర్లు టంటం లక్ష్మయ్య, ప్రధానోపాధ్యాయులు లాహరి చంద్ర, సిబిఎస్ ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి & ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రతా నియమాలు పాటించండి ప్రమాదాలను అరికట్టండి.

**నిడమనూరు ప్రభాతవార్తఏప్రిల్ 1**



మండలంలోని ముకుందాపురం గ్రామంలో త్రిబ్బుల్ !!త్రీ అవేర్నెస్ ప్రోగ్రాం రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా సోమవారం అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా హాలియా సి ఐ సతీష్ రెడ్డి మాట్లాడుతూ బైక్ రైడ్ రైడర్స్ తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, లైసెన్స్ లేకుండా వెహికల్స్ నడపవద్దని, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వారితో రోడ్ సేఫ్టీ గురించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలు అరికట్టవచ్చని తెలిపారు. ఇది అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ జంగాల కృష్ణయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, నిడమనూరు సబ్ ఇన్స్పెక్టర్ ఉప్పు సురేష్, వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ సలి కంటి పద్మసత్యం ముంగి శివ మారయ్య, ఐ త గోని మధు మెరుగు శ్రీనివాస్, అల్లం పల్లి కృష్ణ, ఎండి, యాకూబ్ పాషా, గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో శ్రీ సాయి జూనియర్ కళాశాల ప్రభంజనం

**హసన్ పర్తి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త.**

ఆదివారం ప్రకటించిన ఇంటర్ మీడియట్ ప్రథమ, ద్వితీయ పరీక్షా ఫలితాలలో భీమారంలోని శ్రీ సాయి జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారని కళాశాల ప్రిన్సిపాల్ జె శివకుమార్ తెలిపాడు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో తెప్ప సహస్ర 992 మార్కులు, గుగులోతు శ్రీజ 9 8 9, నరాల మనస్విని 988, గండె విశ్వతేజ 987, భూక్య మహేష్ 987 మార్కులు సాధించగా, బైపిసి విభాగంలో పిడుగు అనిత 974, దుర్గం మధుమిత 973 లు మార్కులు సాధించినట్లు ఆయన తెలిపాడు. అదేవిధంగా ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో ఎలిమి సంజయ్ 467, మొహమ్మద్ తస్లీమా బేగం 464, బుక్య నరేష్ 463, జిట్టబోయిన సంతోష్ 462, దాట్లపల్లి వైష్ణవి 461 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. బైపిసి ప్రథమ సంవత్సర విభాగంలో మొల్ల వర్షిని 436, భీమనదుల సహన శ్రీ 436, బోలగాల పూజిత 432, సైతం మారపాక ప్రణతి 442 మార్కులు సాధించినట్లు శివకుమార్ తెలిపాడు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ర్యాంకుల సాధించిన విద్యార్థిని విద్యార్థులతో పాటు, అత్యుత్తమ విద్యను బోధించిన ఉపాధ్యాయులను సైతం అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కేదాసే వెంకటేశ్వర కుమార్, కరస్పాండెంట్ ఉప్పుల కుమారస్వామి, డైరెక్టర్స్ పాకాల తిరుమలేశ్వర్ రెడ్డి, వలస జ్ఞానేశ్వర్ , ఆకుతోట శాంతారామ్ కర్ణ, పి ప్రభాకర్, మారం నరేందర్, ఏ విద్యాసాగర్, ఆకుతోట రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

**ప్రమాదాల నివారణ కోసం రోడ్డు సేఫ్టీ కమిటీల ఏర్పాటు**

**చౌటుప్పల్, ఏప్రిల్ 13ప్రభాతవార్త**



ప్రతి ఒక్కరు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని చౌటుప్పల్ డి.ఎస్.పి పటోళ్ల మధుసూదన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా, ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎరైవ్, ఎలైవ్ క్యాంపెయిన్ 2026 ప్రోగ్రామ్ లో భాగంగా సోమవారం చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 26 గ్రామపంచాయతీలలో, చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 20 వార్డులలో 8 మందితో కూడిన రోడ్ సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేశారు. ప్రతి కమిటీలో చైర్మన్, ముగ్గురు మహిళలు, కొంతమంది యూత్ సభ్యులు, గవర్నమెంట్ ఎంప్లాయ్, రిటైర్డ్ ఎంప్లాయ్ వంటి వారు సభ్యులుగా ఉన్నారు, మొదటి రోజు రోడ్ సేఫ్టీ కమిటీలు వేసి రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డిఎస్పి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, సెల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు, మద్యం సేవించి వాహనం నడపరాదు, ట్రాఫిక్ సిగ్నల్స్, రూల్స్ పాటించాలి, మైనర్లు వాహనం నడపవద్దు, అతివేగంగా వాహనాలను నడపవద్దు తదితర విషయాలపై వాహనదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాలలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్, ఆరెగూడెం గ్రామ సర్పంచ్ ఎన్నెపల్లి ధనలక్ష్మి & వెంకట్ రెడ్డి, ఇన్స్పెక్టర్ జి మన్మథ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విజయ్ మోహన్, ఎస్సైలు నర్సిరెడ్డి, కృష్ణమాల్, అజయ్ భార్గవ్, ఆంజనేయులు తో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## కాజీపేట లో"అరైవ్అలైవ్"అవగాహన బైక్ ర్యాలీ కార్యక్రమం

**ఏప్రిల్13(ప్రభాతవార్త)కాజీపేటమండల్**

కాజీపేట చౌరస్తా నుండి సుమారు 100 బైక్ల తో హెల్మెట్ యొక్క ప్రాధాన్యత గురించి అవగాహన కల్పించడానికి కాజీపేట్ జంక్షన్ నుండి ఫాతిమా జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాజీపేట సీఐ.సుధాకర్ రెడ్డి,మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలు అందరూ తప్పకుండా పాటిస్తూ అందరూ కూడా సురక్షి తంగా,గమ్యస్థానాలకు చేరడానికై ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో ట్రాఫిక్ నియమ నిబంధన పాటించాలని మాట్లాడారు.తెలంగాణ పోలీసులఅరైవ్,అలైవ్అకార్యక్రమం, ద్విచక్ర,వాహ నదారులలో హెల్మెట్ వాడకంపై అవగాహన పెంచడం ద్వారా రోడ్డు ప్రమాద మరణాలను తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుందిఇది ప్రమాదంలో తలకు అయ్యే తీవ్ర గాయాల నుండి రక్షి స్తుంది.హెల్మెట్ ధరించడం మీ కుటుంబానికి,మీ భవిష్యత్తుకు మీరిచ్చే భరోసా.ఐఎస్ఐ,మార్క్ ఉన్న హెల్మెట్‌ను మాత్రమే వాడాలి,ప్రత్యేక అవగాహన ర్యాలీలు, కౌన్సెలింగ్ ద్వారా హెల్మెట్ ప్రాముఖ్యతను వివరిస్తున్నారు.ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ మీ రక్షణ కవచం ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి. కొద్దిపాటి దూరమైనా నిర్లక్ష్యం చేయొద్దు.చిన్న తప్పిదం పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కాజీపేట పోలీసులు, ట్రాఫిక్ పోలీసులు,వాహనదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రమాదాలకు నిలయంగా మారిన జాతీయ రహదారిరోడ్డు పక్కనే గుంతలు

**ఆత్మకూరు, ప్రభాతవార్త ఏప్రిల్ 13**

ఆత్మకూరు మండలం గుండా వెళ్లే జాతీయ రహదారి (163) ప్రస్తుతం అధ్వానంగా మారి మృత్యుపాశంలా పరిణమించింది. రోడ్డుపై వెలిసిన భారీ గుంతల కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత కొన్ని నెలలుగా ఈ రహదారిపై గుంతలు పడి ఉన్నప్పటికీ, అధికారులు కనీస మరమ్మతులు చేపట్టకపోవడంపై స్థానికులు, ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రోడ్డు పక్క ఉన్న లోతైన గుంతల వల్ల నిత్యం ప్రమాదాల వలన ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి పడిపోతున్నారు. రాత్రి వేళల్లో ఈ గుంతలు కనిపించక ప్రమాదాల తీవ్రత మరింత పెరుగుతోంది. సమస్య తీవ్రంగా ఉన్నా, సంబంధిత శాఖ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు నెలల తరబడి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వాహనదారులు వాపోతున్నారు. గుంతల వల్ల వాహనాలు దెబ్బతినడమే కాకుండా, గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రాణ సంకటంగా ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రోడ్డుపై గుంతలు ఉండటంతో ప్రాణాలు చేతబట్టుకుని ప్రయాణించాల్సి వస్తోందిపరిష్కారం